
వాకిలి
గత వారం రోజుల్లో వివిధ అంశాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
7-1-2025 మంగళవారం సంపుటి: 30 సంచిక: 340 పేజీలు: 12 వెల: 6.50

## తమిళ అసెంబ్లీ నుంచి గవర్నర్ వాకౌట్
5లో

## ప్రశాంత్ కిశోర్ దీక్ష భగ్నం, రిమాండ్‌కు తరలింపు



క్రాప్స్‌పేలోడ్‌లో మొలకెత్తిన అలసంద విత్తనాలు

## అంతరిక్షంలో మొలకెత్తిన అలసంద విత్తనాలు

### ఇస్రో పరిశోధనకు రెక్కలొచ్చే రోజు సమీపంలోనే..

**శ్రీహరికోట (తడ), జనవరి 6 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఎప్పటి కప్పుడు సరికొత్త ప్రయోగాలు చేస్తూనే ఉంది. ప్రస్తుతం అంతరిక్ష కక్ష్యలోనే అలసంద విత్తనాలు ప్రవేశపెట్టి అవి మొలకలెత్తడంతో శాస్త్రవేత్తలు సంబరపడుతున్నారు. గత నెల 30న శ్రీహరికోట నుంచి ప్రయోగించిన పిఎస్‌ఎల్‌వి-సి60 రాకెట్లో రెండు స్పేడెక్స్ ఉపగ్రహాలతో పాటు మరో 24 పేలోడ్లను కక్ష్యలోకి చేర్చిన విషయం తెలిసిందే. ఈ 24 పేలోడ్లలో నాలుగవ నంబర్‌లో క్రాప్స్ (కాంపాక్ట్ రీసెర్చ్) అనే పేలోడ్ కూడా ఉంది. ఈ పేలోడ్‌లో తమకు తాము పరిభ్రమించకుండా రాకెట్ 4వదశలో ఏర్పాటు చేసిన పోయంలో అమర్చబడి ఉంటాయి. ఇందు >>2



## నేటి నుంచి సంక్రాంతి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,జనవరి 6,ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల ప్రజలు నూతన సంవత్సరంలో ఆనందోత్సహాలతో జరుపుకునే సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే నేటి నుంచి సంక్రాంతి ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. తిరుపతి నుంచి చర్లపల్లి వెళ్లే నెంబర్ 07078 ఎక్స్‌ప్రెస్ ఈ నెల 7న మంగళవారం రాత్రి 8గంటలకు తిరుపతి నుంచి బయలుదేరి బుధవారం ఉదయం 8గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది. 13న నాందేడ్ నుంచి కాకినాడటౌన్‌కు వెళ్లే నెంబర్ 07487ఎక్స్‌ప్రెస్ మధ్యాహ్నం 2.25గంటలకు నాందేడ్ నుంచి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 8.10గంటలకు కాకినాడ టౌన్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కాకినా టౌన్ నుంచి నాందేడ్ వెళ్లే నెంబర్ 07488ఎక్స్‌ప్రెస్ ఈ నెల 7,14వ >>2

## పిల్లల్ని హత్యచేసి దంపతుల ఆత్మహత్య..
5లో

బెంగళూరులో ఐటి భార్యాభర్తల విషాద ఉదంతం

### పొగమంచు ప్రమాదం
## శ్రీవారి భక్తులపైకి దూసుకెళ్లిన 108 అంబులెన్స్


### ఇద్దరు మహిళలు మృతి
### ముగ్గురికి గాయాలు

**చంద్రగిరి, జనవరి 6 ప్రభాతవార్త:** దట్టమైన పొగుమంచు కమ్ముకోవడంతో కానరాని శ్రీవారి భక్తులపైకి 108 అంబులెన్స్ దూసుకెళ్ళిన దుర్ఘటన సోమవారం వేకువజామున నరశింగాపుం-ఏ.రంగంపేట మధ్యన చోటు చేసుకున్నది. వివరాల్లోకెళితే మదనపల్లికి చెందిన వ్యక్తి గుండెపోటుకు గురవడంతో 108 అంబులెన్స్‌లో తిరుపతి రుయా ఆసుపత్రికి తరలిస్తున్నారు. అదేవిధంగా అన్నమయ్యజిల్లా, రామసముద్రం మండలం, చం పాలపల్లికి చెందిన రెడ్డెమ్మ(40), లక్ష్మమ్మ (45), యశోద, తులశమ్మ, రమేష్ కాలి నడకన తిరుమల శ్రీవారి దర్శనార్థం వస్తున్నారు. తిరుపతి-మదనపల్లి జాతీయ రహదారి నరశింగారం-ఏ.రంగంపేట మధ్యన నడచి వస్తుండగా వెనుక నుండి వేగంగా వచ్చిన 108 అంబులెన్స్ పొగమంచులో ముందు వెళ్తున యాత్రికులను గుర్తించే లోపునే దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో రెడ్డెమ్మ, లక్ష్మమ్మ అక్కడికక్కడే మృతి చెందారు. మిగిలిన ముగ్గురు గాయాలపాలయ్యారు. సమాచారం >>2


# కొత్త వైరస్‌పై హైఅలర్ట్

### అన్ని ప్రభుత్వ ఆస్పత్రులలో ఐసోలేషన్ వార్డులను సిద్ధంగా ఉంచాలన్న సిఎం చంద్రబాబు

### ఇప్పటి దాకా ఎటువంటి అనుమానిత కేసులు రాలేదన్న అధికారులు



**విజయవాడ, జనవరి 6,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో హెచ్ఎంపీవీ (వైరస్) కేసులు వెలుగు చూడటంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈవైరస్ లక్షణాలకు సంబంధించి పూర్తి శాస్త్రీయ సమాచారంతో పాటు,వైద్యచికిత్స, నివారణ విధానాలపై అవగాహన కలిగి ఉండేలా వైద్యులకు ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ పూర్తి అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో హెచ్ఎంపీవీ కేసులు ఇప్పటివరకు ఒక్కటి కూడా నమోదు కాలేదని అధికారులు ముఖ్యమంత్రికి తెలియచేశారు. రాష్ట్రంలోకి కొత్తగా వచ్చి వెళ్లే వాళ్ళపై దృష్టి పెట్టాలని, ఎక్కడ అనుమానం ఉన్నా పూర్తిస్థాయి పరీక్షలు జరపాలని ముఖ్యమంత్రి అధికారులకు నిర్ధేశించారు. గత రెండు రోజులుగా కర్నాటక మరియు గుజరాత్‌లో నమోదైన కొన్ని కేసులు మరియు సోషల్ మీడియాలో వ్యాపిస్తున్న వార్తల నేపథ్యంలో హెచ్.ఎం.పి.విపై టెలికాన్ఫరెన్స్‌లో అత్యంత జాగురకతతో వ్యవహరించాలని సీఎం చంద్రబాబు సూచించారు. రాష్ట్రంలో హెచ్.ఎం.పి.వి ప్రస్తుత పరిస్థితిపై భవిష్యత్తులో తీసుకోవాల్సిన చర్యలపై ఆరోగ్య మంత్రి, ప్రత్యేక ముఖ్య కార్యదర్శి, సీ.హెచ్.ఎఫ్.డబ్ల్యూ ఆరోగ్య శాఖ అన్ని విభాగాధిపతులు. శాఖ సీనియర్ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు ఇంటార్టక్ అయ్యారు. 2001 నుండి ఈ వైరస్ ఉనికిలో ఉందని, మరణాల రేటు చాలా తక్కువగా ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. రాష్ట్రంలో సివియర్ అక్యూట్ రెస్పిరేటరీ ఇన్‌ఫెక్షన్ (SARI) మరియు ఇన్‌ఫ్లుయెంజా లైక్ ఇన్‌ఫెక్షన్ కేసుల్లో పెరుగుదల లేదని.ఎటువంటి కేసులు నమోదు కాలేదని తెలిపారు. ఈ వైరస్ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు ముఖ్యమంత్రికి, ఆరోగ్యమంత్రి సత్యకుమార్ యాదవ్‌లకు తెలిపారు. అక్యూట్ రెస్పిరేటరీ ఇన్‌ఫెక్షన్. ఇన్‌ఫ్లుయెంజా లైక్ ఇన్‌ఫెక్షన్ కేసులపై అప్రమత్తంగా ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రభుత్వా >>2




## వ్యాపిస్తున్న హెచ్‌ఎంపివి

### మూడు కేసులు నమోదు

### అన్ని రాష్ట్రాలను అప్రమత్తం చేసిన కేంద్రం

**న్యూఢిల్లీ, జనవరి 6:** ఆసియా అగ్రదేశం చైనాలో వెలుగులోకి వచ్చిన హెచ్‌ఎంపివి వైరస్ ఇపుడు భారత్‌లోకి ప్రవేశించింది. చైనాకు పొరుగుననే ఉన్న మరికొన్ని దేశాలకు ఈ వైరస్ విస్తరించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా శీతలప్రాంతం ఉన్న దేశాల్లో ఈవైరస్ వ్యాపిస్తోంది. చైనాలో కట్టుదిట్టమైన చర్యలుచేపట్టినప్పటికీ వైరస్ విస్తరిస్తోంది. అదే వైరస్ ఇపుడు భారతలో కూడా వెలుగులోకి వచ్చింది. మొత్తం మూడుకేసు >>2

# సంపద సృష్టించి సంక్షేమం

**కుప్పం, జనవరి 6 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రతి కుటుంబాన్ని పైకి తేవాలన్నదే తన లక్ష్యమని రాష్ట్రంలో స ంపద సృష్టించి ప్రజలకు స ంక్షేమ పథకాలు అందిస్తామని సిఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. రెండు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా సోమవారం కుప్పం ద్రవిడ వర్సిటీలో స్వర్ణకుప్పం విజన్ డాక్యుమెంట్ 2029ను సిఎం చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రజలు, మేధావులు, యువత, విద్యార్థుల నుద్దేశించి ఆయన ప్రసంగించారు. తాను లక్ష్యాల సాధనకు వెనుకాడనని పేర్కొన్నారు. రాష్ట్రంలో రూపాయి అవినీతి జరిగినా వదిలిపెట్టేది లేదన్నారు. ఐదేళ్ల వైఎస్సార్సీ విధ్వంసకపాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నా భిన్నం చేశారని విమర్శించారు. అభివృద్ధి ఆపేసి ప్రజల్ని అణిచే ప్రయత్నాలు చేశారన్నారు. భూకబ్జాలు, బలవంతంగా భూములు లాక్కోవడం, 22ఎలో భూములు నమోదు చేయడం వంటి చర్య లకు పాల్ప డ్డారన్నారు. తమకు వస్తున్న సమస్యల్లో 50-60శాతం భూసమ స్యల పైనేనన్నారు. త్వరలోనే రైతుల భూ సమస్యలు పరిష్కరిస్తామని పేర్కొన్నారు. తాను, ప్రధాని మోడీ, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ముగ్గురూ కలసి ఎన్నికలకు వస్తే ప్రజలు తమపై నమ్మకంతో 93శాతం ఓట్లతో గెలిపించారన్నారు. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటైన ఏడు నెలల్లోనే రాష్ట్రానికి 4-5లక్షల కోట్ల పెట్టుబడులు,5లక్షల ఉద్యోగాలు వచ్చాయన్నారు.ఇది ప్రభుత్వంపై ఉన్న విశ్వాసంతో సాధ్యమైందన్నారు. రాజధాని అమరావతిని లైన్ లో పెట్టామని, పోలవరం ప్రాజెక్టు పనులు సైతం చేస్తున్నా మన్నారు. తనకు అధికారులనుంచి హార్డ్‌వర్క్‌అవసరంలేదని స్మార్ట్‌వర్క్‌ఉంటేచాలని సిఎం పేర్కొన్నారు.

**ప్రధాని మోడీ నేతృత్వంలో భారత్ నెంబర్‌వన్ :** ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో వికసిత భారత్ లక్ష్యాలతో 2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే నెంబర్‌వన్ అవుతుందని సిఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. దేశ విదేశాల్లో సైతం భారతీయులు నెంబర్‌వన్‌గా ఉంటారన్నారు. యుఎస్‌ఎలో ఆ దేశస్తుల తలసరి ఆదాయం 60 వేలు ఉంటే, భారతీయులది 1.20లక్షలుగా ఉందన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు తాను విజన్ 2047కు శ్రీకారం చుట్టానన్నారు. హైదరాబాద్‌ను హైటెక్ సిటీ, ఐటి పరిశ్రమలతో తాను అభివృద్ధి చేశాక ఇప్పుడు మహానగరం అయిందని తెలంగాణకు వచ్చే ఆదాయం హైదరాబాద్‌నుంచే వస్తోందన్నారు. 2014-19మధ్య సిఎజిఆర్ 13.5శాతం ఉంటే వైఎస్సార్సీ పాలనలో నాలుగుశాతానికి తగ్గిందన్నారు. తద్వారా రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందన్నారు.

**ప్రతి నియోజకవర్గానికి ఓ విజన్ రూపకల్పన :** రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి ఓవిజన్‌రూపకల్పన చేస్తామని సిఎం చంద్రబాబు ప్రకటించారు. అలాగే ప్రతిఇంటికో పారిశ్రామికవేత్త తయారు కావడమే తనవిజన్ అని పేర్కొన్నారు. శాసనసభ్యులు తమ నియోజకవర్గాల్లో అందుబాటులో ఉండాలని వారి సమస్యలు పరిష్కరిస్తే ప్రజల అభిమానంతోశాశ్వతంగా ఎమ్మెల్యేలుగా ఉండ వచ్చన్నారు. అందుకు కుప్పం నియోజకవర్గంఉదాహరణ అన్నారు.ఇక్కడ తెదేపా జెండా తప్ప మరొకటి ఇంతవరకు ఎగరలేదనే విషయం గుర్తుచేశారు. నిర్దిష్ట ఆశయాలతో డా॥ >>2




సోమవారం కుప్పం ద్రవిడ వర్సిటీ ఆడిటోరియంలో స్వర్ణకుప్పం విజన్ డాక్యుమెంట్-2029ను ఆవిష్కరిస్తున్న సిఎం చంద్రబాబునాయుడు, తదితరులు

### లక్ష్యాల సాధనకు వెనుకాడను
### రూపాయి అవినీతి జరిగినా వదలను..
### 7నెలల్లోనే 5లక్షల కోట్ల పెట్టుబడులు: సిఎం చంద్రబాబు
### స్వర్ణకుప్పం విజన్ డాక్యుమెంట్-2029 లాంఛనంగా ప్రారంభం

## రాష్ట్రంలో మొత్తం ఓటర్లు 4,14,40,447

### పురుషులు 2,02,88,543
### మహిళలు 2,10,81,814
### జాబితా విడుదల చేసిన ఇసి

**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో 2025 జనవరి 1వ తేదీ నాటికి తుది ఓటర్ల జాబితాను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్ విడుదల చేశారు. రాష్ట్రంలో మొత్తం 4,14,40,447 మంది ఓటర్లు ఉన్నారు. అందులో మహిళా ఓటర్ల సంఖ్య 2,10,81,814 మందిగా నమోదు కాగా పురుష ఓటర్ల సంఖ్య 2,02,88,543గా నమోదు అయ్యింది. సర్వీసు ఓటర్ల సంఖ్య 66,690గా ఉంది. థర్డ్ జండర్ ఓటర్ల సంఖ్య 3400గా ఉన్నారు. రాష్ట్రంలోని పోలింగ్ కేంద్రాల సంఖ్య 46,397కు పెరిగింది.

గత ఏడాదితో పోలిస్తే 232 పోలింగ్ కేంద్రాల పెరుగుదల నమోదు అయ్యింది. గత జాబితాతో పోలిస్తే 1819 ఏళ్ల మధ్య ఉన్న ఓటర్ల సంఖ్య 5,14,646 గా నమోదు అయ్యారు. ఈ మేరకు ఓటర్ల తుది జాబితాను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి విడుదల చేసారు.

# ఇంటి నిర్మాణానికి కొత్త పాలసీ

### అన్ని అనుమతులు ఒకే పోర్టల్ నుంచి

**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** ఇల్లు కట్టుకోవాలన్నా, లే అవుట్లకు అనుమతులు కావాలన్నా ఇకపై రోజుల తరబడి వేచి చూడాల్సిన పని లేదు. కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం అంతకన్నా లేదు. కూటమి ప్రభుత్వం సింగిల్ విండో విధానం ద్వారా భవన నిర్మాణాలకు అన్నిరకాల అనుమతులు ఒకే పోర్టల్ నుంచి పొందే వెసులుబాటు కల్పిస్తోంది. స్థిరాస్తి వ్యాపారానికి ఊరట కల్పించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వైఎస్సార్సీపీ పాలనలో కుదేలైన భవనాలు, లేఅవుట్ల అనుమతులు సులభతరం చేసింది. భవన నిర్మాణాలకు అన్ని రకాల అనుమతులు సింగిల్ విండో విధానం ద్వారా ఒకే పోర్టల్ నుంచి పొందే వెసులుబాటు కల్పిస్తోంది. గత వైఎస్సార్సీపీ ఐదేళ్ల హయాంలో పట్టణాభివృద్ధి సంస్థ అను >>2

# భద్రతా దళాల వాహనం పేల్చివేత

**చర్ల : జనవరి 6, ప్రభాతవార్త:** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా కుత్రు పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబేలి గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టి వాహనంలో తిరుగు ప్రమాణం అయిన భద్రతా బలగాలను లక్ష్యంగా చేసుకొని మావోయిస్టులు శక్తివంతమైన ఐఈడి బాంబ్ ను పేల్చడంతో వాహనంలో ఉన్న ఎనిమిది మంది డిఆర్జీ జవాన్లతోపాటు వాహన డ్రైవర్ మృతిచెందారు. మరో ఆరుగురికి గాయాలయ్యాయి. ఈ ఘటన సమయంలో వాహనంలో పదిహేను ప్రమాణిస్తున్నట్లు తెలిసింది. మావోయిస్టులు అమర్చిన ఐఈడితో బలగాలు ప్రమాణిస్తున్న వాహనం నుజ్జునుజ్జు అయ్యింది. ఆప్రాంతంలో భారీ గొయ్యి పడింది.గాయపడిన బలగాలను హుటాహుటిని బీజాపూర్ జిల్లా వైద్యశాలకు తరలించి చికిత్సలు అందిస్తున్నారు.ఈ ఘటనపై బస్తర్ రేంజి డిఐజి సుందర్ రాజ్ మాట్లాడుతూ మావోయిస్టు దాడిలో తొమ్మిది మంది మృతిచెందారని ఘటనా ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ జరుగుతుందని ఆయన అన్నారు. ఘటనకు గల కారణాలపై అన్వేషిస్తున్నట్లు ఆయన మీడియాకు తెలిపారు. కాగా యేడాది కాలంగా చత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మావోయిస్టులపై >>2



### చత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల పంజా
### 9 మంది జవాన్లు మృతి
### ఆరుగురికి తీవ్రగాయాలు, ఒకరి పరిస్థితి విషమం

# రాజకీయాలకు అతీతంగా విద్య

### చాగంటి సలహాలతో నైతిక విలువలపై పాఠ్యాంశాలు, ఉండి అభివృద్ధికి రఘురామ చేస్తున్న కృషి భేష్:మంత్రి లోకేష్




సోమవారం ఉండి నియోజకవర్గంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి లోకేష్. చిత్రంలో డిప్యూటీ స్పీకర్ రఘురామ

**భీమవరం: జనవరి 6,ప్రభాతవార్త:** విద్యార్థులు భవిష్యత్ మార్గ నిర్దేశకులు అని, పాఠశాల విద్య నుండే ఉన్నతంగా చదివి మంచి భవిష్యత్తుకు ఏర్పరచుకోవాలని రాష్ట్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, మానవ వనరుల అభివృద్ధి శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు.సోమవారం ఉండి నియో జకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి, శంకు స్థాపన చేశారు. ఈ సంధర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ విద్యను రాజకీయాలకు అతీతంగా ఉంచేందుకే విద్యార్థులకు స్ఫూర్తి కలిగించేలా మన చరిత్రను, సంస్కృతిని గుర్తుచేసేలా విద్యారంగంలో విశేష సేవలందించిన వ్యక్తుల పేర్లను ప్రభుత్వ పథకాలకు పెట్టి,వాటిని సమర్థవంతంగా ముందుకు తీసుకెళుతున్నామని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా విద్యారంగాన్ని తీర్చిదిద్దాలన్నదే తమ అభిమతం అన్నారు. విద్యా వ్యవస్థను రాజకీయాలకు దూరంగా ఉంచాలని నేను మొదటి నిర్ణయం తీసుకున్నాను అన్నారు. నేను మంత్రి అయిన వెంటనే రాజకీయ నాయకుల ఫోటోలు, రంగులు తీసేయమని ఆదేశాలు జారీ చేసానన్నారు. స్కూల్స్‌లో ఒక్క జాబ్ మేళాలు తప్ప ఇతర ఏ కార్యక్రమాలు నిర్వహించకూడదు అని నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. 108 ఏళ్ల చరిత్ర కలిగి ఇటీవల ఆధునీకరించిన ఉండి జెడ్పిహై స్కూల్ భవనంతోపాటు బ్యాడ్మింటన్, టెన్నిస్ కోర్టులను మంత్రి లోకేష్ ప్రారంభించారు. హైస్కూలునుంచి గ్రామంలోకి రూ.18లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. అనంతరం ఉండి హైస్కూలు నుంచి పెదఅమిరంలో దివంగత రతన్ టాటా విగ్రహాన్ని ఆవిష్కరించారు. తర్వాత రతన్ టాటా మార్గ్‌గా నామకరణం చేసిన భీమవరం - ఉండి రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. సాగి ప్రసాదరాజు సౌజన్యంతో 35లక్షలతో వాటర్ ప్లాంట్‌ను మంత్రి లోకేష్ వేదికపై నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన అమిరంలోని ఎస్ఆర్ కెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన సభలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ 108ఏళ్ల చరిత్ర కలిగిన ఈ స్కూలు ప్రారంభోత్సవానికి రావడం నా అదృష్టంగా భావిస్తున్నా. మనసున్న మహారాజు పీవీజీ రాజు విద్యాభివృద్ధి కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేసారన్నారు. ఆయన >>2

## ఆరులేన్ల హైవేకి రూ.963.93 కోట్లు

**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం రోడ్ల అనుసంధానం చేసే దిశలో కార్యచరణ చేపట్టింది.అన్ని ప్రధాన జాతీయ రహదారులను రాష్ట్ర రాజధాని అమరావతికి అనుసంధానం చేసే దిశలో అడుగులు వేస్తోంది.ఇందులో భాగంగా అన్ని జాతీయ రహదారులను అనుసంధానం చేసి.రాజధానికి రాష్ట్రం పరిధిలోని అన్ని కీలక ప్రాంతాల నడుమ దూరాభారం తగ్గించాలను కుంటుంది.ఈ క్రమంలో కేంద్రం లోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరో పథకానికి అవకాశం కల్పించింది. ఏపీ ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న పలు జాతీయ రహదారుల విస్తరణకు ఇటీవల కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇదే క్రమంలో తాజాగా అనకాపల్లి -అనంతపురం ఎన్ హెచ్ 16 కారిడార్‌ను ఎన్ హెచ్ 516డి లో షీలా నగర్ జంక్షన్ ను >>2



సోమవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్ల

# కొత్త వైరస్‌పై హైఅలర్ట్

>> నికి సాంకేతిక సలహాలు అందించడానికి,తదుపరి నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలకు మైక్రో బయాలజిస్ట్, పీడియాట్రీషియన్స్, పల్మోనాల జిస్ట్,నివారణా వైద్య ప్రొఫెసర్లతో టాస్క్ ఫోర్స్ నిపుణుల కమిటీ ఏర్పాటు చేయబడిందని సీఎం చంద్రబాబు వివ రించారు.సమీక్షలో, 'హెచ్‌ఎంపీవీ ఒక సాధారణ కాలానుగుణ వ్యాధి.స్వల్పమైనదని,ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రికి అధికారులు స్పష్టంగా వివరించారు. ఇది ఒక నిర్దిష్ట వైరస్ కాబట్టి, పరీక్షల కోసం, ముఖ్యమంత్రి, ఆరోగ్యశాఖ మంత్రి వైరస్‌ను పరీక్షించడానికి యూనిప్లెక్స్ కిట్లను కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు. అన్ని ప్రభుత్వ బోధనా జిల్లా ఆసుపత్రులలో 20 పడకల ఐసోలేషన్ వార్డులను సిద్ధం గా ఉంచాలని.అవసరమైతే వాటిని పెంచుతామని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల అన్ని ప్రాంతాలలో ఆటో శానిటైజర్ డిస్పెన్సర్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. హెచ్‌ఎంపీవీ వైరస్‌పై అనుసరించవలసిన కార్యాచరణ ప్రణాళికలపై భారత ప్రభుత్వం విస్తృత సలహాను జారీ చేస్తుందని ఆ సలహా అందిన వెంటనే, దానిని రాష్ట్రంలో అనుసరిస్తామని ముఖ్య మంత్రికి అధికారులు చెప్పారు.అన్ని ఆసుపత్రులలో నిరంతరాయమైన ఆక్సిజన్ సరఫరా, ఆక్సిజన్ పైప్‌లైన్లు, లిక్విడ్ ఆక్సిజన్ సరఫరా ప్లాంట్లు లభ్యతను నిర్ధారించు కోవడానికి మాక్ డ్రిల్ నిర్వహించాలని ముఖ్యమంత్రి సూచించారు.



సోమవారం పలు వాణిజ్యసంఘాల ప్రతినిధులతో బడ్జెట్ సన్నాహక సమావేశంలో పాల్గొన్న కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

# భద్రతా దళాల వాహనం పేల్చివేత

>> అక్కడి బిజెపి ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుంది.ఈ క్రమంలో అనేక ఎన్ కౌంటర్లు జరిగాయి.ఇప్పటివరకు జరిగిన ఎదురుకాల్పుల్లో 200 మంది వరకు మావోయిస్టులు చనిపోగా మరో 180 మందిని అదుపులోకి తీసుకున్నారు.బస్తర్ అటవీ ప్రాంతంలో మావోలపై భద్రతా బల గాలు క్రమక్రమంగా పట్టు సాధిస్తున్నాయి.వరుస సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోతున్నారు. మరోవైపు మావోయిస్టులకు పట్టున్న ప్రాంతాలలో యుద్ధప్రాతిపదికన బేస్ క్యాంపుల నిర్మాణాలు చేపట్టి మావోయిస్టుల అణిచివేతకు నిత్యం కూంబింగ్ ను ముమ్మరం చేసారు.ఐదేళ్ల మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లోని కొండపల్లి జీడిపల్లి కవురుగట్ట గ్రామాలలో నూతన క్యాంపుల నిర్మాణం చేపట్టి అడవిని జల్లెడ పడుతున్నారు.అబూజ్ మడ్ అటవి ప్రాంతంలో ఆదివారం జరిగిన ఎదురుకాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతిచెందగా మరో జవాన్ చనిపోయాడు.ఈ ఘటన జరిగి ఇరవై నాలుగు గంటలు గడవకముందే కుట్రు అటవి ప్రాంతంలో మందుపాతర పేల్చి సంచలనం కలిగించారు.ఏడాది కాలంలో మావోయిస్టులు అనేక దఫాలు భద్రతా బలగాలను లక్ష్యంగా చేసుకొని కాల్పులు జరిపిన పెద్దగా నష్టపోయిన సందర్భాలు లేవు.బేస్ క్యాంపులపై రాకెట్ లాంచర్లతో దాడులు చేసిన వాటిని భద్రతా బలగాలు చాకచక్యంగా తిప్పికొట్టాయి.కుట్రు ఘటనలో భద్రతా బలగాలపై మావోయిస్టులు మెరుపు దాడికి తెగ పైచేయి సాధించాయని చెప్పవచ్చు.

## శ్రీవారి భక్తులపైకి దూసుకెళ్లిన 108 అంబులెన్స్

>> అందుకున్న చంద్రగిరి సిఐ సుబ్బరామిరెడ్డి సంఘటనా స్థలికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి, బాధితుల కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. పవిత్రమైన వైకుంఠ ఏకాదశి రోజున శ్రీవారిని దర్శించుకుందుకు వస్తున్న భక్తులు ప్రమాదానికి గురై మరణించడం పట్ల చూపరులు కంటతడిపెట్టించింది. పోలీసులు కేసునమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

# నేటి నుంచి సంక్రాంతి ప్రత్యేక రైళ్లు

>> తేదీల్లో సాయంత్రం 6.30గంటలకు కాకినాడ టౌన్ నుంచి బయలుదేరి మరుసటిరోజు మధ్యాహ్నం 3.10గంటలకు నాందేడ్ చేరుకుంటుంది. చర్లపల్లి నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 07033ఎక్స్‌ప్రెస్ ఈ నెల 7,9,13,15,17వ తేదీల్లో సాయంత్రం 7.30గంటలకు చర్లపల్లి నుంచి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 5.50గంటలకు నర్సాపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో నర్సాపూర్ నుంచి చర్లపల్లి వెళ్లే నెంబర్ 07034 ఎక్స్‌ప్రెస్ ఈ నెల 8,10,14,16,18తేదీల్లో రాత్రి 8గంటలకు నర్సాపూర్ నుంచి బయలుదేరి మరసటిరోజు ఉదయం 8గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది. ఈ నెల 8,11,15వ తేదీల్లో చర్లపల్లి నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 02764ఎక్స్‌ప్రెస్ చర్లపల్లి నుంచి సాయంత్రం 6.55గంటలకు బయలుదేరి మరుసటిరోజు ఉదయం 7.15గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగుప్రయాణంలో తిరుపతి నుంచి చర్లపల్లి వెళ్లే నెంబర్ 02763ఎక్స్‌ప్రెస్ ఈ నెల 9,12,16వ తేదీల్లో సాయంత్రం 4.55గంటలకు తిరుపతి నుంచి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 6గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది.

కాచిగూడ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07655ఎక్స్‌ప్రెస్ ఈ నెల 9,16వ తేదీల్లో సాయంత్రం 5.30గంటలకు కాచిగూడ నుంచి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 7.30గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుపతి నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07656 ఎక్స్‌ప్రెస్ ఈ నెల 10,17వ తేదీల్లో రాత్రి 8.5గంటలకు తిరుపతి నుంచి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 9.30గంటలకు కాచిగూడ చేరుకుంటుంది.

# వ్యాపిస్తున్న హెచ్‌ఎంపివి

>> లు నమోదయినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటించింది. కర్ణాటక రాజధాని బెంగళూరు బాప్టిస్ట్ ఆసుపత్రిలో 3,8 నెలల వయస్సున్న ఇద్దరు చిన్నారులకు ఈ వైరస్ సోకింది. అలాగే గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో కూడా ఒకరికి ఈ వైరస్ సోకినట్లు ఐసిఎంఆర్ నిర్ధారించింది. అయితే ఈకేసులేవీ విదేశాలనుంచి భారత్‌కు వచ్చినవాళ్లలో వెలుగుచూసినవి కావని, ఇక్కడే ఉద్భవించినవని చైనా, మలేసియా మరే ఇతర దేశంతో సంబంధంలేదని భారత్‌ప్రకటించింది. దేశవ్యాప్తంగా శ్వాసకోశ వ్యాధుల పరంగా ఐసిఎంఆర్ పర్యవేక్షణలోభాగంగా ఈరెండుకేసులు వెలుగులోకి వచ్చాయని కేంద్రం వెల్లడించింది. భారత్‌లోసహా ప్రపంచంలోని పలుదేశాల్లో ఈవైరస్ వ్యాప్తిలో ఉందని అనేక కేసులు కూడా నమోదయ్యాయని అయితే ఆందోళన చెందేస్థాయిలో లేదని వెల్లడించింది బెంగళూరులో మూడునెలల చిన్నారి వైరస్‌నుంచి రికవరీ అయి డిశ్చార్జికాగా మరో చిన్నారి చికిత్స పొందుతోంది. రాజస్థాన్‌కు చెందిన రెండునెలల బాలుడు శ్వాసకోశ సమస్యతో అహ్మదాబాద్‌లోని ఆసుపత్రిలోచేరితే వైద్యులు హెచ్‌ఎంపివి పాజిటివ్‌గా గుర్తించారు. గతేడాది డిసెంబరు 26నే గుర్తించినా ప్రైవేటు ఆసుపత్రి ఆలశ్యంగా ప్రకటించిందని అహ్మదాబాద్‌మున్సిపల్ వైద్యాధికారి బావిన్ సోలంకి తెలిపారు. ప్రస్తుతం ఐసోలేషన్‌లో ఉంచినట్లు తెలిపారు. అయితే ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదని అటు కర్ణాటక వైద్యఆరోగ్యమంత్రి దినేశ్‌గుండూరావు, గుజరాత్ ఆరోగ్యమంత్రి రిషికేష్ పాటిల్‌లు ప్రజలకు విజ్ఞప్తి చేసారు. వైరస్ వెలుగులోకి వచ్చిన దేశాల్లో ఈ కుటుంబాలు ప్రయాణాలుచేయలేదని తెలిపారు. ఫ్లూ, ఇతరశ్వాసకోశ ఇన్ఫెక్షన్ల తరహాలోనే ఉంటాయని చెపుతున్నారు. దగ్గు, జ్వరం, ముక్కుదిబ్బడగా అనిపించడం శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటివికనిపిస్తాయి. వైరస్ తీవ్రత ఎక్కువ ఉంటే బ్రాంకైటిస్, నిమోనియాకు దారితీస్తుంది. వ్యాధిలక్షణాలు కనిపించేందుకు మూడునుంచి ఆరురోజులు పడుతుందని వైద్యఆరోగ్యశాఖ వెల్లడించింది. చిన్నారులు,వృద్ధులు, బలహీనమైన రోగనిరోధక శక్తి కలిగిన వ్యక్తులు ఈవైరస్ బారినపడే అవకాశాలు ఎక్కువ. చైనాలో హ్యూమన్ మెటానిమోవైరస్(హెచ్‌ఎంపివి)తోపాటు పలు శ్వాసకోశ వ్యాధులు విజృంభిస్తున్నాయన్న ప్రచారంతో భారత్ అప్రమత్తం అయింది. డైరెక్టరేట్ ఆఫ్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ అధ్యక్షతన జాయింట్ మానిటరింగ్‌గ్రూప్ సమావేశం నిర్వహించింది. శీతాకాలంలో చోటుచేసుకున్న మార్పులకారణం గానే చైనాలో ఇన్‌ఫ్లుయేంజా ఆర్ఎస్‌వీ, హెచ్‌ఎంపివితరహా వైరస్‌లు వస్తున్నట్లు జెఎంజీ స్పష్టంచేసింది. భారత్ ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ముందస్తుచర్యల్లోభాగంగా ఇప్పటికే పరీక్షలు చేస్తున్న ట్లు కేంద్రం ప్రకటించింది. కేంద్ర ఆరోగ్యసేవల డైరెక్టర్‌జనరల్ డాక్టర్ అతుల్‌గోయల మాట్లాడుతూ ఆందోళన అవసరంలేదని, సీజనల్ శ్వాసకోశ సంబంధితకేసులు ఎదుర్కొనేందుకు అవసరమైన వైద్య సామగ్రి పడకలు ఇతర వసతులతో భారత్‌లోని ఆసుపత్రులు సంసిద్ధంగా ఉన్నాయన్నారు.

# ఇంటి నిర్మాణానికి కొత్త పాలసీ

>> మతులు లేకుండా విచ్చలవిడిగా లేఅవుట్లు వెలిశాయి. స్థిరాస్తి వ్యాపారులు, భవన నిర్మాణ యజమానులు, బిల్డర్లు అనుమతులు పొందాలంటే ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులకు తోడు లక్షలు సమర్పించుకోవాల్సి వచ్చేది. ఈ నేపథ్యంలో వీటన్నింటినీ రూపు మాపడం ద్వారా పారదర్శక సేవలు అందించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. వైఎస్సార్సీపీ పాలనలో కుదేలైన భవనాలు, లేఅవుట్ల అనుమతులు సులభతరం చేసింది. భవన నిర్మాణాలకు అన్నిరకాల అనుమతులు సింగిల్ విండో విధానం ద్వారా ఒకే పోర్టల్ నుంచి పొందే వెసులుబాటు కల్పిస్తోంది. గత వైఎస్సార్సీపీ ఐదేళ్ల హయాంలో పట్టణాభివృద్ధి సంస్థ అనుమతులు లేకుండా విచ్చలవిడిగా లేఅవుట్లు వెలిశాయి. స్థిరాస్తి వ్యాపారులు, భవన నిర్మాణ యజమానులు, బిల్డర్లు అనుమతులు పొందాలంటే ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులకు తోడు లక్షలు సమర్పించుకోవాల్సి వచ్చేది. అదనంగా కొన్నిచోట్ల స్థానిక ప్రజాప్రతినిధులకు ప్లాట్లు సైతం కానుకలు అందజేయాల్సిన దుస్థితి. ఈ నేపథ్యంలో వీటన్నింటినీ రూపు మాపడం ద్వారా పారదర్శక సేవలు అందించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. లే అవుట్లు, భవన నిర్మాణ అనుమతులు సులభతరం చేస్తూ కీలక ఆదేశాలు జారీ చేయడంతో నిర్మాణదారులు, లేఅవుట్ యజమానులకు కొండంత ఊరటగా చెప్పుకోవచ్చు. అనుమతుల కోసం పట్టణాల్లో కార్యాలయాలు చుట్టూ తిరిగే పనిలేకుండా పోయింది. ఆన్‌లైన్ ద్వారా సింగిల్ విండో విధానంలో అనుమతులు తీసుకునే వెసులుబాటు కల్పించడంతో వ్యాపారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఐదు అంతస్తుల భవనాలకు అనుమతులన్నీ ప్రభుత్వ గుర్తింపు కలిగిన సర్వేయర్లే ఇవ్వనున్నారు. భవన నిర్మాణ ప్లాను దరఖాస్తును సర్వేయర్లు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసి నిర్ణీత ఫీజు చెల్లిస్తే వెంటనే అనుమతులు వచ్చేస్తాయి. పునాది దశ నుంచి సర్వేయర్లే పూర్తి బాధ్యత వహించాలి. బిల్డర్లు ముందుగా పొందిన అనుమతులకు విరుద్ధంగా పనులు చేపడితే పట్టణ ప్రణాళిక అధికారులు సర్వేయర్ లైసెన్సును రద్దు చేస్తారు. అదనంగా క్రిమినల్ కేసులు పెట్టేందుకు అవకాశం ఉంది.

తిరుపతి, నాయుడుపేట, శ్రీకాళహస్తి, గూడూరు, వెంకటగిరి, సూళ్లూరుపేట జాతీయ రహదారులకు దగ్గరగా ఉండడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం పుంజుకుంది. దీంతో ఆయా పట్టణాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయి.

# అంతరిక్షంలో మొలకెత్తిన అలసంద విత్తనాలు

>> లో ఇస్రో శాస్త్రవేత్తలు రూపొందించిన క్రాప్స్ పేలోడ్‌లో 8 అలసంద విత్తనాలను పంపించి ఉన్నారు. త్రివేంద్రంలోని విక్రమ్ సారాబాయ్ స్పేస్ సెంటర్ ఈ పరిశోధన అభివృద్ధి చేసింది. సూక్ష్మ గురుత్వాకర్షణ వాతావరణంలో మొక్కల ఎదుగుదలపై అధ్యయనం చేయడం దీని ప్రధాన ఉద్దేశం. ఈ ప్రయోగం జరిగిన కొన్నిరోజులకు క్రాప్స్‌లో ఉన్న 8 విత్తనాలు మొలకలెత్తినట్లు ఇస్రో గుర్తించింది. వాటికి త్వరలోనే ఆకులు కూడా వస్తాయని శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు. అంకురోత్పత్తిని ఎప్పటికప్పుడు కెమెరాతో చిత్రీకరిస్తున్నారు. ఆక్సిజన్, కార్బన్‌డయాక్సైడ్ గాఢతను కొలవడం, నేల తేమ పర్యవేక్షణకు కూడా ఇందులో కొన్ని ఏర్పాట్లు ఉన్నాయి. సుదీర్ఘ అంతరిక్ష యాత్రలకు ఇటువంటి పరిశోధన మేలవుతుందని శాస్త్రవేత్తలు తెలిపారు. ముఖ్యంగా వ్యోమగాములు తమ ఆహారాన్ని రోదశిలోనే ఉత్పత్తి చేసుకోవాల్సి ఉంటుంది.అలసంద విత్తనాలు తమిళనాడులో కరకామనిఅని కూడా పిలు స్తారు. ఇవి ప్రస్తుతం మొలకలెత్తాయని, రెండు ఆకుల దశకు చేరుకునే వరకు ఈ ప్రయోగం కొనసాగు తుందని శాస్త్రవేత్తలు చెప్పారు.ఇవి ప్రస్తుతం ఒకపెట్టెలోఉండి తమ సామర్థ్యాన్ని ప్రదర్శిస్తున్నాయి.

**9 నుంచి స్పేడెక్స్ పరిశోధన:** అంతరిక్షంలోని ఉపగ్రహాల అనుసంధానం కార్యక్రమం ఈ నెల 9 నుంచి మొదలవుతుందని ఇస్రో సోమవారం ప్రకటించింది. గత నెల 30న ప్రయోగించిన రెండు స్పేడెక్స్ ఉపగ్రహాల డాకింగ్ కార్యక్రమాన్ని ఈ నెల 7 నుంచి జరుగుతుందని మొదట ప్రకటించారు. అయితే మరికొన్ని కీలక సునిశితమైన పరిశోధనల అనంతరం రెండురోజుల తర్వాతే ఇస్ట్రాక్ భూకేంద్రం నుంచి శాస్త్రవేత్తలు పరిశోధనలు చేయనున్నారు.

# సంపద సృష్టించి సంక్షేమం

>> అంబేద్కర్, మహాత్మాగాంధీ, పివి నరసింహారావు, మన్మోహన్ సింగ్, వాజ్‌పేయి తదితరులు అనుకున్న లక్ష్యాలు సాధించారన్నారు.1995లో తాను సిఎం అయ్యాక మాజీ ప్రధానులు దేవేగౌడ, గుజ్రాల్, వాజ్‌పేయిలతో కలసి కమ్యూనికేషన్ విప్లవం తెచ్చానని పేర్కొన్నారు.

**పేదరికం లేని సమాజంకు కుప్పం నుంచే పునాది :** రాష్ట్రంలో పేదరికం లేని సమాజం కోసం కుప్పం నుంచే పునాదులు వేస్తున్నట్లు సిఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. పి4భాగస్వామ్యంతో దీన్ని సాధించేలా చర్యలు చేపడ్తామన్నారు. గుర్తింపు కలిగిన వ్యక్తులు, ఆర్థికంగా ఎదిగిన వారు జన్మభూమి కోసం పనిచేయాలని సిఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించడం తమ బాధ్యత అన్నారు. ఫిజికల్, వర్చువల్ విధానాల్లో యువతకు చేతినిండా పని కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో జనాభా పెరుగుదలకు ప్రజలు ఆలోచించాలని సూచించారు.

**నదుల అనుసంధానంతో నీటిభద్రత :** రాష్ట్రంలో నదుల అనుసంధానం చేపడితే నీటిభద్రత ఉంటుందని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. 2014-19లో గోదావరి-కృష్ణానదులు అనుసంధానం చేశామన్నారు. ప్రస్తుతం 80వేల కోట్లతో గోదావరి - పెన్నా నదుల అనుసంధానికి శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది 4వేల టిఎంసిల జలాలు గోదావరి నుంచి సము ద్రానికి తరలిపోయాయన్నారు. రైతులకు సమస్యలు ఉన్నాయని రైతుల ఆదాయం పెంచే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కుప్పానికి గండికోట నుంచి నీళ్లు తెస్తామన్నారు. రాష్ట్ర ప్రజలకు న్యాయం చేయడంతో పాటు సుపరిపాలన అందిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రం ప్రకృతి వ్యవసాయానికి చిరునామాగా మారిందన్నారు. ఐదేళ్ల కాలంలో 50లక్షల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం సాగయ్యేలా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో అన్ని వాహనాలను ఎలక్ట్రిక్‌గా మార్చుతామన్నారు. అలాగే వాట్సప్ గవర్నెన్స్ ద్వారా 150 సేవలను ప్రజలకు అందించేలా త్వరలో శ్రీకారం చుడతామని పేర్కొన్నారు. కార్యక్రమాల్లో రాష్ట్ర మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, ప్రభుత్వ విప్‌లు డా॥ కంచర్ల శ్రీకాంత్, థామస్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, చిత్తూరు ఎంపి దగ్గుమళ్ల ప్రసాద్‌రావు, శాసనసభ్యులు పులివర్తినాని, అమరనాథరెడ్డి, గురజాల జగన్మోహన్, భానుప్రకాష్, మురళీమోహన్, జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, కడ పి.డి. వికాస్ మర్మత్ పాల్గొన్నారు.

# ఆరులేన్ల హైవేకి రూ.963.93 కోట్లు

>> కలుపుతూ ఆరు లైన్ల యాక్సెస్ కంట్రోల్డ్ హైవే నిర్మాణానికి దాదాపు 1000 కోట్ల రూపాయలను మంజూరు చేసినట్టు కేంద్రం ప్రకటించింది.

ఏపీలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఏపీని ప్రగతి పథంలో నడిపించేందుకు ప్రయత్నం చేస్తున్న కేంద్రం వరాల జల్లు కురిపిస్తుంది. ఇప్పటికే పలు రైల్వే మార్గాలను విస్తరిస్తున్న కేంద్రం జాతీయ రహదారుల విస్తరణ విషయంలో కూడా ఏపీకి సమాచారం అందించింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రోడ్డు కనెక్టివిటీని పెంచేందుకు కేంద్రం పలు కీలక నిర్ణయాలను తీసుకుంటుంది. రహదారి నిర్మాణాలకు సంబంధించి పలుచోట్ల విస్తరణ పనులకు కేంద్ర ఆమోదం తెలిపింది. ఏపీలో అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు పనులకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రంలో రోడ్డు కనెక్టివిటీ, రైల్వే కనెక్టివిటీని పెంచడం ద్వారా రాష్ట్ర పురోగతికి కేంద్రం దోహదం చేసేందుకు కేంద్రం వీలు కల్పించింది.

మొత్తం 963.93 కోట్ల రూపాయలను మంజూరు చేసినట్టు పేర్కొన్న కేంద్రం 12.66కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న ఈ లేన్ సబ్బవరం గ్రామానికి తూర్పున మొదలై షీలానగర్ జంక్షన్ లోని ప్రస్తుత పోర్టు రోడ్డులో గెయిల్ ఆఫీస్ దగ్గర ముగుస్తుందని పేర్కొంది. ఇక ఈ కారిడార్ తో అనకాపల్లి నుంచి ఆనందపురం వరకు ట్రాఫిక్ కు ఇబ్బందులు లేకుండా ఉంటాయని అంటున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 07-01-2025, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
అష్టమి సా.4.27
రేవతి సా.5.49
వర్జ్యం : మ.12.42-2.13
దు.ఉ.9.01-9.46,
2) రా.10.22-11.07
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** మీరు క్రొత్తగా మొదలు పెట్టిన వ్యాపారాలు వృద్ధిలోనికి తీసుకురావడానికి కృషి ముమ్మరం చేస్తారు.

**వృషభం :** దూరప్రాంతాలలో నున్న వ్యక్తుల నుండి విలువైన వస్తువులు, బహుమతులు అందుతాయి.

**మిథునం:** ఎదుటివారు తాము చేసిన చిన్నపాటి సహాయాలను భూతద్దంలో చూపి గోరంతగా చెబుతారు.

**కర్కాటకం:** మితిమీరిన మంచితనం పనికిరాదని అనుభవపూర్వకంగా తెలుసుకుంటారు.

**సింహం:** చేపట్టిన పనులలో ఆటంకాలు ఎదురుకాగలవు. సాంకేతిక విద్యలపై ఆసక్తి చూపుతారు.

**కన్య :** వాహనాలు, స్థలాల కొనుగోలు యత్నాలు ఫలించవు. ఆరోగ్య సమస్యలు చికాకు పరుస్తాయి.

**తుల :** దూరపు బంధువుల నుంచి అందిన సమాచారం కొంత ఊరట కలిగిస్తుంది.

**వృశ్చికం:** నిరాశ, నిస్పృహల మధ్యకాలం వెళ్ళదీస్తారు. చిన్ననాటి మిత్రుల నుండి సాయం పొందుతారు.

**ధనుస్సు:** సోదరుల, సన్నిహితులతో అకారణంగా విరోధాలు ఏర్పడవచ్చు. జాగ్రత్త అవసరం.

**మకరం:** ఊహాలోకాలలో విహరిస్తారు. అద్భుతాలు సాధించాలని ఉవ్విళ్లూరుతారు.

**కుంభం:** స్వయం కృతాపరాధములను సరిదిద్దుకునే ప్రయత్నాలు చేయమని సన్నిహితుల నుండి మందలింపులను ఎదుర్కొంటారు.

**మీనం :** నూతన వస్త్రాలను కొనుగోలు చేస్తారు. కొత్తవారితో పరిచయాలు ఏర్పడతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రాజకీయాలకు అతీతంగా విద్య

>> ఆస్తులు దానం చేసి ఎన్నో స్కూల్స్ ఏర్పాటు చేసారన్నారు. **దేశాభివృద్ధిలో రతన్ టాటా కీలకపాత్ర:** ఒక వ్యాపార వేత్తగా ఉండి కంట్రీ ఫస్ట్ అనే నినాదానికి కట్టుబడి చివరి వరకు పనిచేసిన వారు రతన్ టాటా. భారతీయ కంపెనీల సమర్థను ప్రపంచానికి చాటిన గొప్ప పారిశ్రామిక వేత్త, విజనరీ రతన్ టాటా. 2014 హుద్ హుద్ తుపాను సమయంలో టాటా ట్రస్ట్ సిఇఓకు నేను ఫోన్ చేస్తే 30సెకన్లలో 3కోట్లు సమకూర్చారు. డబ్బివ్వడం గొప్ప కాదు, మాకు ఎటువంటి ప్రచారం అవసరం లేదన్నారు. **అవిశ్రాంత పోరాట యోధుడు ట్రిపుల్ ఆర్:** ఉండి నియోజకవర్గం నా గుండెల్లో ఉంటుంది. ఇక్కడి ప్రజలు చూపించే ప్రేమ నేను అప్పటికీ మర్చిపోలేను. మన ఫైర్ బ్రాండ్ ట్రిపుల్.ఆర్ అంటే రియల్, రెస్పాన్సిబుల్, రెబల్. ఐదేళ్లు ఎలా పోరాడారో చూసారు కదా. రాజద్రోహం కేసు పెట్టి కొట్టినా వెనక్కి తగ్గలేదు. కొన్ని సందర్భాల్లో నేను రఘురామతో విభేదించాను. చంద్రబాబు అరెస్టు సమయంలో నాకు ట్రిపుల్ ఆర్ అండగా నిలబడ్డారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మ, శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు, పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గంట పద్మశ్రీ, జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, రాష్ట్ర ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, ఏపీ ఎస్ సిపిసి చైర్ పర్సన్ పీతల సుజాత, శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్, మద్దిపాటి వెంకట్రాజు, సొంగ రోషన్ కుమార్, బడేటి రాధాకృష్ణ (చంటి), ఎం.ధర్మరాజు, భీమవరం ఆర్డీవో ప్రవీణ్ కుమార్ రెడ్డి, మాజీ శాసనమండలి సభ్యులు అంగరరామ్మోహన్, మాజీ శాసన సభ్యులు గన్ని వీరాంజనేయులు, సర్పంచ్ కె.సౌజన్య, స్కూల్ ఎడ్యుకేషన్ రీజనల్ జాయిన్ డైరెక్టర్ నాగమణి, డీఈవోఇ.నారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై.రామలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



ఉండి నియోజకవర్గంలో టాటా విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి లోకేష్

THE GOVERNMENT OF BODOLAND
Results of 06/01/2025
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:28
1st Prize Rs.100000/- 369909
2nd Prize Rs.7000/- 16345
3rd Prize Rs.3500/-
20425 23757 26021 40117 71955
77214 77459 78188 79449 85015
4th Prize Rs.200/-
0818 2569 5478 5820 8118
8481 9087 9590 9807 9962
5th Prize Rs.100/-
0705 1195 2015 4135 4158
6218 7800 9628 9925 9984
6th Prize Rs.50/-
0232 1863 3779 5379 7052 8271
0261 1915 3954 5474 7194 8436
0423 2196 4081 5674 7221 8446
0574 2296 4202 5795 7264 8451
0837 2346 4275 6056 7300 8759
0864 2378 4359 6081 7546 8829
0893 2602 4437 6176 7617 8912
0909 2649 4489 6236 7655 8956
0948 3139 4500 6406 7682 9022
1091 3236 4595 6416 7699 9140
1106 3327 4678 6432 7812 9142
1120 3500 4679 6509 7881 9306
1213 3557 4908 6731 7957 9356
1465 3605 4948 6935 7966 9692
1739 3630 5106 6951 8023 9908
1758 3692 5120 6980 8051
1856 3759 5230 7048 8222

SINGAM SERIES Dr No:28
1st Prize Rs.100000/- 459974
2nd Prize Rs.7000/- 62676
3rd Prize Rs.3500/-
03040 10905 13550 15756 32043
49545 55757 57911 87270 93953
4th Prize Rs.200/-
0732 1970 2385 4579 4630
4860 6542 7502 7853 8751
5th Prize Rs.100/-
1406 2274 2880 3836 4623
4743 7054 7609 8002 8098
6th Prize Rs.50/-
0010 1324 3319 4537 5889 7493
0105 1393 3329 4562 6004 7642
0129 1409 3353 4563 6010 7841
0263 1542 3436 4626 6123 7956
0521 1652 3497 4634 6180 7985
0608 1763 3697 4651 6240 8195
0666 2003 3728 4706 6469 8404
0796 2010 3765 4739 6524 8698
0827 2349 3769 4898 6610 8721
0832 2497 3803 4919 6656 8931
0951 2705 3830 4974 6668 8991
0960 2802 3831 5186 6903 9163
1025 2852 3942 5190 6961 9809
1092 2981 3956 5233 7049 9823
1166 3062 3963 5285 7254 9924
1253 3215 4147 5420 7352
1294 3287 4520 5424 7414

ABBLE SERIES Dr No:28
1st Prize Rs.100000/- 652280
2nd Prize Rs.7000/- 39251
3rd Prize Rs.3500/-
06392 12115 24393 25648 32463
32961 67738 80218 83199 92072
4th Prize Rs.200/-
0089 0267 3070 3206 3359
6072 6257 6927 7821 9795
5th Prize Rs.100/-
1042 1080 2277 2657 3208
5121 5978 8803 9368 9708
6th Prize Rs.50/-
0046 1377 3281 4532 6748 7934
0048 1423 3285 4979 6832 8028
0083 1691 3498 5036 7131 8163
0084 1726 3525 5064 7285 8515
0130 1729 3582 5078 7360 8585
0152 1981 3587 5221 7413 8768
0173 2131 3631 5239 7485 8915
0295 2401 3650 5548 7501 8960
0301 2692 3780 5605 7503 9279
0309 2709 3829 5696 7520 9570
0441 2731 4085 5707 7545 9594
0827 2793 4211 5851 7562 9739
0965 2962 4272 5865 7611 9788
1023 3057 4394 5903 7638 9849
1093 3167 4419 6145 7670 9870
1200 3202 4477 6534 7754
1239 3237 4492 6617 7885

NALLANERAM SERIES Dr No:28
1st Prize Rs.100000/- 226267
2nd Prize Rs.7000/- 15872
3rd Prize Rs.3500/-
32677 36924 40591 41378 45248
73379 73970 85472 88344 89017
4th Prize Rs.200/-
0873 0900 2130 2209 3256
3858 8060 8252 9323 9495
5th Prize Rs.100/-
0583 1766 2805 4642 6111
6829 7245 9434 9735 9782
6th Prize Rs.50/-
0069 1218 3777 4798 6647 8440
0155 1397 3847 4861 6908 8508
0180 1561 3853 4877 6946 8608
0232 1865 3855 4937 7299 8986
0268 1881 3909 4976 7431 8999
0277 1884 3919 5080 7790 9101
0400 2067 3935 5239 7856 9179
0429 2640 3951 5359 8087 9214
0481 2672 3952 5552 8128 9221
0513 2827 3981 5627 8171 9299
0521 2927 4278 5758 8194 9425
0585 3025 4358 5812 8213 9446
0610 3218 4447 5943 8278 9662
0784 3222 4492 6184 8307 9753
0813 3273 4494 6258 8323 9765
0920 3390 4755 6503 8365
0981 3424 4756 6542 8398

KUIL SERIES Dr No:28
1st Prize Rs.100000/- 732703
2nd Prize Rs.7000/- 45441
3rd Prize Rs.3500/-
00548 18115 58804 64982 65740
71381 71895 78084 94159 95216
4th Prize Rs.200/-
1030 1640 2076 2673 3383
3498 3755 4256 6039 6356
5th Prize Rs.100/-
0178 1508 2208 3455 3952
4267 6365 7721 9316 9361
6th Prize Rs.50/-
0020 1311 3639 5587 6814 8898
0052 1380 4124 5659 6849 9258
0137 1455 4250 5735 6882 9441
0415 1572 4261 5780 6914 9442
0515 1669 4294 5908 6916 9458
0626 1953 4327 5980 7044 9494
0700 2039 4372 6032 7050 9553
0769 2056 4606 6207 7143 9562
0795 2143 4621 6277 7490 9581
0829 2211 4648 6319 7511 9734
0847 2345 4692 6323 7531 9789
0874 2688 4739 6375 7649 9859
0889 2718 4956 6384 7835 9922
1074 3305 5111 6505 8177 9939
1090 3312 5220 6507 8647 9972
1102 3449 5392 6654 8766
1224 3594 5426 6763 8787

ROSA SERIES Dr No:28
1st Prize Rs.100000/- 877717
2nd Prize Rs.7000/- 57550
3rd Prize Rs.3500/-
00710 06301 07221 13508 20178
20475 26891 30625 46935 72214
4th Prize Rs.200/-
0840 1970 1981 2336 2338
6901 6979 8305 8943 8993
5th Prize Rs.100/-
0119 1828 2392 2762 3400
4847 5670 8308 9179 9538
6th Prize Rs.50/-
0162 1121 3550 5036 6308 8444
0165 1157 3604 5091 6406 8467
0190 1179 3748 5308 6413 8478
0284 1429 3749 5377 6575 8962
0335 1534 3787 5381 6744 8973
0360 1547 3791 5406 6749 9214
0420 1643 3917 5495 6989 9246
0461 1673 4008 5505 7037 9381
0463 1801 4040 5578 7063 9446
0481 1898 4045 5669 7089 9499
0603 1982 4138 5776 7251 9512
0646 2188 4194 5788 7314 9583
0674 2580 4337 5793 7407 9588
0753 2818 4418 5995 7558 9635
0813 3130 4590 6182 7813 9728
0986 3267 4793 6266 8153
1045 3321 5028 6273 8419

KUMARAN SERIES Dr No:28
1st Prize Rs.100000/- 652421
2nd Prize Rs.7000/- 44345
3rd Prize Rs.3500/-
12569 57110 63594 74074 82882
88922 89853 90213 96359 99148
4th Prize Rs.200/-
0142 0656 4624 5006 5147
5779 6810 6845 7651 8071
5th Prize Rs.100/-
1598 1915 2058 3436 3908
4659 5138 8560 9614 9878
6th Prize Rs.50/-
0000 1636 3888 5402 7066 8597
0002 1683 4154 5619 7067 8661
0015 1756 4222 5654 7208 8695
0182 1825 4237 5710 7241 8829
0323 2261 4250 6049 7429 8881
0410 2349 4265 6075 7519 8900
0557 2449 4310 6102 7545 8942
0560 2594 4521 6126 7558 9052
0779 3263 4572 6133 7585 9251
0786 3482 4797 6194 7728 9366
0835 3546 4964 6353 7747 9490
1015 3648 5003 6358 8018 9654
1137 3672 5020 6534 8098 9670
1274 3723 5059 6539 8254 9836
1308 3750 5137 6633 8277 9991
1321 3808 5314 6964 8462
1354 3844 5343 7040 8506

VISHNU SERIES Dr No:28
1st Prize Rs.100000/- 434192
2nd Prize Rs.7000/- 54421
3rd Prize Rs.3500/-
03901 11096 24999 36192 46822
48729 50361 66388 74974 90382
4th Prize Rs.200/-
0593 1336 1721 4367 4453
4977 7161 8700 8886 9791
5th Prize Rs.100/-
0284 0297 1470 2065 2656
4674 5099 6928 7613 9498
6th Prize Rs.50/-
0018 2047 4201 5907 6894 8543
0207 2141 4401 6010 6926 8552
0221 2380 4486 6014 7120 8619
0271 2530 4742 6163 7148 8680
0386 2626 4888 6199 7228 8701
0707 2721 4923 6222 7245 8737
0987 2759 5105 6243 7408 8904
1315 2844 5158 6248 7698 9166
1458 3034 5205 6454 7818 9339
1486 3101 5298 6520 7861 9501
1490 3270 5386 6602 7931 9621
1756 3319 5419 6622 8095 9654
1846 3513 5649 6637 8110 9769
1879 3523 5702 6672 8276 9911
1907 3633 5815 6814 8288 9991
1921 3915 5821 6859 8416
2039 3939 5840 6885 8493

DEAR SERIES Dr No:28
1st Prize Rs.100000/- 739516
2nd Prize Rs.7000/- 18433
3rd Prize Rs.3500/-
00659 12449 13073 42982 43242
64602 73834 89925 92838 93671
4th Prize Rs.200/-
0355 0420 2834 5514 5917
6224 6827 6895 9583 9826
5th Prize Rs.100/-
1213 1656 2521 3571 4377
4791 6638 8506 8939 9010
6th Prize Rs.50/-
0243 2438 3855 5444 6533 8441
0318 2525 4115 5454 6670 8522
0336 2574 4116 5456 6688 8594
0467 2610 4143 5558 7010 8683
0491 2673 4276 5723 7045 8794
0624 2911 4283 5766 7116 8891
0641 3214 4380 5803 7226 8959
0692 3222 4401 5840 7243 9135
0791 3574 4515 5964 7251 9172
1012 3609 4695 6055 7311 9365
1160 3614 4811 6141 7352 9566
1269 3628 4891 6153 7469 9688
1323 3629 4896 6157 7577 9749
1925 3701 4996 6292 7854 9770
2102 3718 5224 6456 8150 9919
2166 3735 5232 6479 8289
2181 3773 5373 6509 8317

THANGAM SERIES Dr No:28
1st Prize Rs.100000/- 365321
2nd Prize Rs.7000/- 31663
3rd Prize Rs.3500/-
00178 04173 09828 13652 26854
61834 67226 68231 79399 86087
4th Prize Rs.200/-
1783 2471 3360 4241 5195
6769 8562 9087 9177 9792
5th Prize Rs.100/-
0029 0412 1404 2858 5426
5758 7501 7806 8015 9049
6th Prize Rs.50/-
0074 1842 3108 4347 6374 7953
0086 2093 3124 4431 6524 8004
0168 2098 3381 4613 6693 8027
0244 2203 3408 4615 6703 8115
0296 2207 3477 4700 6906 8262
0431 2243 3560 4765 7038 8981
0495 2259 3584 4785 7233 9224
0525 2298 3597 5000 7324 9258
0633 2391 3631 5163 7402 9293
0640 2393 3658 5314 7459 9318
0650 2492 3677 5350 7566 9553
0655 2552 3723 5466 7573 9556
0807 2568 3790 5555 7755 9730
0908 2759 3823 5616 7767 9771
1093 2786 3862 5658 7781 9873
1354 2841 4035 5666 7813
1700 2927 4315 6072 7889

SWARNALAXMI SERIES Dr No:28
1st Prize Rs.100000/- 761287
2nd Prize Rs.7000/- 83490
3rd Prize Rs.3500/-
15465 26226 26668 37319 37788
48138 59105 59488 61619 72493
4th Prize Rs.200/-
1152 2792 3275 4890 5697
7195 7586 8403 8571 9257
5th Prize Rs.100/-
2823 2867 2951 4042 4504
6698 7205 8528 8969 9209
6th Prize Rs.50/-
0001 1825 3183 5386 7127 8499
0116 1866 3918 5452 7149 8554
0153 1981 3987 5681 7225 8582
0317 2121 4057 5778 7320 8588
0609 2230 4247 5826 7366 8624
1059 2248 4251 6059 7601 9166
1080 2317 4490 6208 7687 9275
1148 2320 4495 6238 7766 9395
1162 2444 4596 6382 7888 9465
1170 2478 4605 6493 7969 9547
1278 2498 4640 6497 8063 9790
1374 2591 4741 6648 8094 9796
1498 2626 4757 6686 8307 9898
1553 2705 5036 6838 8358 9904
1609 2831 5143 6905 8372 9950
1744 2883 5211 7004 8383
1775 3032 5227 7117 8471

LION SERIES Dr No:28
1st Prize Rs.100000/- 469204
2nd Prize Rs.7000/- 82213
3rd Prize Rs.3500/-
14797 25153 25402 25693 36467
47407 47748 58636 69652 71598
4th Prize Rs.200/-
0496 0670 1824 3300 4054
5392 5599 6361 8198 9769
5th Prize Rs.100/-
0856 1494 2048 3729 4529
4571 6897 7867 8642 9845
6th Prize Rs.50/-
0186 1838 3450 4555 6042 7989
0371 1897 3560 4906 6086 8098
0392 2258 3652 4955 6132 8287
0454 2323 3680 4964 6264 8384
0540 2344 3768 5122 6327 8397
0654 2396 3818 5416 6431 8637
0756 2445 3842 5509 6437 8829
0879 2562 4057 5514 6486 8856
1134 2597 4064 5545 6679 8929
1165 2797 4066 5582 6786 9102
1362 2885 4083 5793 6845 9126
1487 3032 4142 5803 6990 9209
1524 3067 4185 5807 6994 9247
1630 3153 4202 5928 7473 9527
1701 3190 4266 5935 7522 9821
1710 3332 4274 6015 7638
1835 3355 4298 6023 7675

### ఆ పదిరోజులు టిక్కెట్, టోకెన్లు ఉంటేనే

# వైకుంఠద్వారదర్శనం!

**- సిఫార్సులు స్వీకరించరు**

**-10న 'మాజీ'లకు దర్శనాలు 'నో' !**



**తిరుమల,జనవరి 6ప్రభాతవార్తప్రతినిధి:** వైఖానస ఆగమోక్తంగా నిత్యకైంకర్యాలు జరిపించుకునే తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన వైకుంఠద్వార దర్శనానికి టిక్కెట్లు, టోకెన్లు ఉన్న భక్తులనే అనుమతించేలా టిటిడి చర్యలు తీసుకుంది. ఆ రోజుల్లో ఎలాంటి సిఫార్సు లేఖలు కూడా స్వీకరించరు. వైకుంఠ ఏకాదశిపర్వదినం(జనవరి 10న) ఒక్కరోజు మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ టిటిడి ఛైర్మన్లు, మాజీ బ్యూరోక్రాట్లుకు దర్శనాలు లేవని టిటిడి ప్రకటించిన విషయం విదితమే. వీరికి వైకుంఠ ద్వాదశి జనవరి 11వతేదీ నుండి తొమ్మిదిరోజులు(జనవరి 19వరకు) వైకుంఠద్వార దర్శనాలు కల్పిస్తారు. గోవిందమాల భక్తులు కూడా దర్శన టిక్కెట్లు, టోకెన్లు ఉంటేనే ఆలయంలోనికి అనుమతిస్తారు. ఈనెల 10వతేదీ నుండి 19వరకు పదిరోజులు ప్రోటోకాల్ విఐపిలకు మినహాయించి మరెవ్వరికీ విఐపి దర్శనాలు ఉండవు .శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠద్వార దర్శనాలకు సమయం సమీపిస్తోంది. ఇందుకు సంబంధించి టిటిడి అధికారులు పూర్తి ఏర్పాట్లు చేశారు. ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి జనవరి 10వతేదీ, ద్వాదశిని 11వతేదీ నిర్ణయించారు. కలియుగవైకుంఠవాసుడు కొలువైన ఆలయంలో 10వతేదీ తెల్లవారుజామున 1.45గంటలకు వైకుంఠద్వారం తెరచుకోనుంది. భక్తులకు సంతృప్తికర దర్శనం చేయించేలా టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి స్వయంగా పర్యవేక్షిస్తూ అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పదిరోజులపాటు దాదాపు 7లక్షల మంది భక్తులు ఆరోజుల్లో వైకుంఠద్వార దర్శనం చేసుకునేలా చూడనున్నారు. దర్శన టిక్కెట్, టోకెన్లు లేని భక్తులను ఆలయం లోపలకు అనుమతించరు. రాజ్యాంగపరిధిలోని ప్రోటోకాల్ విఐపిలు స్వయంగా వస్తేనే పరిమితంగా బ్రేక్ దర్శనాలు జారీచేస్తారు. భారీ క్యూలైన్లు నివారించి గరిష్ట సంఖ్యలో భక్తులకు వైకుంఠ ద్వార దర్శనాలు చేయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులకు కేటాయించిన టైమ్‌స్లాట్ టోకెన్లలో నిర్దేశిత సమయానికే క్యూలైన్లలోనికి చేరుకోవాలని సూచిస్తున్నారు. 3వేలమంది యువ శ్రీవారిసేవకులను, అవ సరమైన మేరకు స్కౌట్స్,గైడ్స్‌ను నియ మించుకుని వారి సేవలను క్యూలైన్ల నిర్వ హణకు వినియోగించుకొంటున్నారు.

ఇప్పటికే ఆన్‌లైన్‌లో సామాన్యభక్తులకు పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం 1.40లక్షలు టిక్కెట్లు, శ్రీవాణి విఐపి బ్రేక్ దర్శనాలను రోజుకు 2వేల టిక్కెట్లు పదిరోజులకు 19,500వేల టిక్కెట్లు ఆన్‌లైన్‌లో భక్తులు అందుకున్నారు. భక్తులు శ్రీవాణి ట్రస్ట్‌కు 10వేల రూపాయలు విరాళమిచ్చినా 300 రూపాయలు దర్శన టిక్కెట్లు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. అందరికి మహాలఘులో వైకుంఠద్వార దర్శనం కల్పిస్తారు. 10వతేదీ ఉదయం స్వర్ణరథం, 11న ఉదయం చక్రస్నాన మహోత్సవం జరుగుతాయి.

## పేర్ని నాని ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ

**విజయవాడ జనవరి 6 ప్రభాతవార్త ప్రతినిధి:** రేషన్ బియ్యం మాయం వ్యవహారంలో వైకాపా నేత, మాజీ మంత్రి పేర్ని నాని దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. పేర్నినాని ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దంటూ గతంలో జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను 8వ తేదీ వరకు పొడిగించింది. పిటిషన్‌పై తదుపరి విచారణను 7వ తేదీకి వాయిదా వేసింది.

రేషన్ బియ్యం మాయం కేసులో పేర్ని నానిని ఏ 6 గా చేరుస్తూ మచిలీపట్నం తాలూకా పీఎస్‌లో పోలీసులు కేసు నమోదు చేశారు. నాని ఆదేశాల మేరకే లావాదేవీలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. కేసు నమోదైన నేపథ్యంలో ఆయన పరారీలో ఉన్నారు.

# తిరుమల సమాచారం

## నేడు కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం

### - విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు



**తిరుమల,జనవరి 6ప్రభాతవార్తప్రతినిధి:** వైకుంఠ ఏకాదశి పర్వదినానికి ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం తిరుమల ఆలయంలో నిర్వహించడం ఆనవాయితీ. నేటి ఉదయం ఆలయంలో మహాయజ్ఞంలా ఆలయ శుద్ధి చేపడతారు. ఉదయం 6గంటల నుండి 10గంటల వరకు ఆనందనిలయంలోని మూలవిరాట్టు సన్నిధి నుండి మహద్వారం వరకు, ఉప ఆలయాలు పూర్తిగా పవిత్ర జలంతో శుద్ధిచేస్తారు. పూజా సామాగ్రిని కూడా కడుగుతారు. అనంతరం స్వామివారికి అలంకరణ చేసి ప్రత్యేక నివేదనలు పూర్తయిన వెంటనే భక్తులను దర్శనానికి అనుమతినిస్తారు. ఈ సందర్భంగా విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు చేశారు.

# విద్యార్థుల వినూత్న ప్రతిభా ప్రదర్శనలు

## - పాలిసెట్ 2024-25 స్టేట్ మీట్ ప్రారంభం

**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ లోని వివిధ పాలిటెక్నిక్ డిప్లొమా విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను ప్రదర్శించే సాంకేతిక ప్రదర్శన పాలిసెట్2024- 25" స్టేట్ మీట్ ను విజయవాడ లో సోమవారం సాంకేతిక విద్యా శాఖ సంచాలకులు . బి. గణేష్ కుమార్, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంబించారు. ఈ సందర్భంగా . బి. గణేష్ కుమార్ మాట్లాడుతూ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ ఈ సాంకేతిక ప్రదర్శన 2018 సంవత్సరం లో ప్రారంబించడం జరిగిందని, డిప్లొమా విద్యార్థులు తమ సాంకేతిక నైపుణ్యాలను ప్రదర్శించడానికి సంవత్సరానికి రెండు సార్లు నిర్వహించడం జరగుతుందని తెలియజేసారు. గత డిసెంబర్‌లో వారం రోజుల పాటు , ప్రాంతీయ టెక్ ఫెస్ట్ లు పూర్వపు 13 జిల్లాల ప్రధాన కార్యాలయాలలో నిర్వహించడం జరిగిందని, అందులో భాగంగా 1302 ప్రాజెక్టులు ప్రదర్శించబడితే, ప్రతి ప్రాంత్ర నుండి 15 నుంచి 20 ప్రాజెక్టులను ఎంపిక చేయగా మొత్తంగా 249 ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపిక చేయబడ్డాయని ఆయన తెలిపారు. విజేత ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా, నిస్పక్షపాతంగా నిష్ణాతులైన అధ్యాపకులు, వ్యవస్థాపకులు మరియు టెక్నోక్రాట్స్ ద్వార చేయబడుతుందని తెలిపారు. ప్రాంతీయ స్థాయిలో పోటీని తట్టుకుని విజేతగా ఎన్నికవడం ఎంత కష్టమో, రాష్ట్ర స్థాయి పోటీని తట్టుకుని విజేతగా నిలవడం మరింత కష్టమని, ఈ స్థాయి వరకు చేరుకున్న విద్యార్థులను, పరికరాలను తయారు చేయడంలో వారికి సహకరించిన డిప్లొమా అధ్యాపకులను శ్రీ. బి. గణేష్ కుమార్ అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలలో ఎక్కువ సంఖ్య లో విద్యార్థులు పాల్గొని సమాజానికి ఉపయోగపడే నాణ్యమైన పరికరాలను తయారుచేయాలనీ, ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపిస్తున్న సాంకేతిక విభాగం ప్రధాన కార్యదర్శి, శ్రీ.కోన శశిధర్ కు ధన్యవాదాలు తెలియజేసారు. ఈ ప్రదర్శనలో భాగంగా 243 ప్రాజెక్టులను 124 స్టాళ్ళలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ప్రాజెక్టులను, సౌరశక్తి, రిమోట్ సెన్సింగ్ వంటి అత్యాధునిక సాంకేతికల సహాయంతో తయారు చేయడం జరిగింది. విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ ను డైరెక్టర్ శ్రీ. బి. గణేష్ కుమార్ పరిశీలిస్తూ విద్యార్థులతో మాట్లాడుతూ వారు ఏర్పాటు చేసిన స్టాల్స్ యొక్క ప్రత్యేకతలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తయారు చేసిన పరికరాలు, వాటి పని తీరు, వాటిని ఏర్పాటు చేయడం లో గల ముఖ్య ఉద్దేశ్యాన్ని అడిగి తెలుసుకుంటూ 33/11 సబ్ స్టేషన్ మోడల్ ను పరిశీలించారు. విద్యార్థుల ప్రదర్శనలో భాగంగా నదిపై ఏర్పాటుచేసిన బ్రిడ్జ్ నాలుగు వైపులా రోడ్డును కలిపేలా తిప్పేలా చేసిన ప్రాజెక్టు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ ఈవెంట్ లో భాగంగా 13 అత్యుత్తమ ప్రాజెక్టులకు బహుమతి అందచేస్తామన్నారు. రానున్న రోజుల్లో టెక్ ఫెస్ట్ కు మరింత ప్రోత్సాహం అందజేస్తామన్నారు.



పాలిటెక్నిక్ టెక్నో ఎస్ట్‌ను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభిస్తున్న రాష్ట్ర సాంకేతిక విద్యా శాఖ సంచాలకులు బి. గణేష్ కుమార్

## అబ్దుల్ అజీజ్ ఇంటికి పుదుచ్చేరి సిఎం రంగస్వామి

**నెల్లూరు, జనవరి 6, ప్రభాతవార్త-వైద్యం** నేను వక్ఫ్‌బోర్డు చైర్మన్ కావడంతో పుదుచ్చేరి ఆల్ ఇండియా ఎన్ఆర్ కాంగ్రెస్ అధినేత, ముఖ్యమంత్రి ఎన్.రంగస్వామి ఇంటికి వచ్చి కలిశాడని రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్, తెలుగుదేశం నెల్లూరు జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్ తెలిపారు. సోమవారం నగరంలోని హరినాథపురంలో ఉన్న షేక్ అబ్దుల్ నివాసానికి ఉదయం 10గంటలకు చేరుకున్నారు. గతంలో అబ్దుల్ అజీజ్‌కి రంగస్వామికి సాన్నిహిత్యం, స్నేహసంబంధాలు ఉండటంతో ప్రస్తుతం అబ్దుల్ అజీజ్ రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అవడంతో ఆయనకి శుభాకాంక్షలు తెలిపేందుకు నెల్లూరుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా వారిరువురు ఎంత ఉల్లాసంగా పలు విషయాలపై పిచ్చాపాటి చర్చించుకున్నారు. అనంతరం అల్పాహార విందు గావించారు. మా ఇద్దరి మధ్య ఉన్న సాన్నిహిత్యం వల్ల అభినందనలు తెలిపేందుకు ముఖ్యమంత్రి వచ్చినట్లు అబ్దుల్ అజీజ్ తెలిపారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మీడియాతో మాట్లాడుతూ తను వక్ఫ్‌బోర్డు చైర్మన్‌గా ఎన్నిక కావడంతో ముఖ్యమంత్రికి తనకి ఉన్న సాన్నిహిత్యం వల్ల తనను అభినందించేందుకు యానాంకు వెళ్లే దారిలో నెల్లూరులోని తన నివాసానికి వచ్చారని అజీజ్ తెలిపారు. అందరం కలిసి అల్పాహారం సేవించామని, చంద్రబాబు ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం ఆంధ్ర రాష్ట్ర ప్రజల అదృష్టమని చంద్రబాబు అడ్మినిస్ట్రేషన్ చాలా బాగుంటుందని రంగస్వామి కొనియాడారు అని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ అజీజ్ సోదరుడు జలీల్ ఉన్నారు.

## రైల్వే లోకో రన్నింగ్ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి

**- రన్నింగ్ క్యాడర్ ఖాళీలను భర్తీ చేయాలి - నిరసనగళం విప్పిన రైల్వే మజ్దూర్ యూనియన్**

**గుంతకల్లు రైల్వే,జనవరి 6,ప్రభాతవార్త** దీర్ఘకాలంగా రైల్వే లోకో రన్నింగ్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ డిమాండ్ చేసింది. లోకో రన్నింగ్ సిబ్బంది దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం క్ర్యూలాబీ కార్యాలయాల వద్ద నిరసన ప్రదర్శనలు నిర్వహించాలని మజ్దూర్ యూనియన్ ఇచ్చిన పిలుపుమేరకు స్థానిక రైల్వే స్టేషన్‌లోని క్ర్యూలాబీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన నిరసన ప్రదర్శనలో యూనియన్ ఎల్ఆర్ఎస్ బ్రాంచి కార్యదర్శి యస్ఎం భాషా తదితరులు మాట్లాడుతూ కరువు భత్యం గత ఏడాది జూలై నుంచి యాభై శాతం దాటినందుకు పర్యవసానంగా రన్నింగ్ సిబ్బంది 25శాతం మైలేజ్ అలవెన్సును మూలవేతనంలో విలీనం చేసి తదనుగుణంగా కరువు భత్యాన్ని చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. పదేళ్లకుపైగా ఒకేగ్రేడ్‌పేలో పనిచేస్తున్న సిబ్బందికి ఎంఎసిపి నిబంధనల మేరకు తక్షణమే తదుపరి గ్రేడ్‌పే ఉన్నతి కల్పించాలని కోరారు. రైలింజన్‌లలో అమర్చిన సిసికెమెరాలను తొలగించాలని ప్రయాణికుల రైళ్లు,సరుకు రవాణా రైళ్ల సంఖ్య పెరుగుతున్నా అందుకు సరిపడా సిబ్బంది సంఖ్య మాత్రం పెరుగకపోవడంతో సిబ్బందిపై పనిభారం పెరిగిందన్నారు. ఆదాయపు పన్ను విధానాన్ని సమీక్షించి రన్నింగ్ సిబ్బందికి సంబంధించిన ఆదాయపు పన్ను విధానాన్ని సవరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ఆర్ఎస్ బ్రాంచి కోశాధికారి నరేష్,సిసిఎస్ డెలిగేట్‌లు ఎస్‌హెచ్ రహిమాన్(సీనియర్), రూప్లానాయక్, మజ్దూర్ యూనియన్ సీనియర్ నాయకులు శ్యాంసన్, రమణ, చంద్రారెడ్డి, అధిక సంఖ్యలో లోకో రన్నింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



రైల్వే లోకో రన్నింగ్ సిబ్బంది సమస్యలపై నిరసన వ్యక్తం చేస్తున్న రన్నింగ్ సిబ్బంది

## సైబర్ నేరగాళ్లను గుర్తించేందుకు 'గోల్డెన్ అవర్'లో స్పందించండి

**- నేర సమాచారం అందించేందుకు 1930 టోల్‌ఫ్రీ నెంబరు**

**విజయవాడ,జనవరి 6,ప్రభాతవార్తప్రతినిధి:** సైబర్ నేరగాళ్ళను గుర్తించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత పకడ్బంది చర్యలు చేపట్టారు.నేరం జరిగిన గంటలోపు సమాచారం అందిస్తే,నేరగాళ్ళను అదుపులోకి తీసుకునే దిశలో కార్యచరణ చేపట్టారు.గంటలోపు సమాచారాన్ని అందించే విషయంలో " గోల్డెన్ ఆవర్" అనే పేరిట నేరస్తులను కార్యక్రమం చేపట్టారు.సాధారణంగా రోడ్డు ప్రమాదాలకు గురైన వారి ప్రాణాలు కాపాడేందుకు "గోల్డెన్ అవర్" ఎంతో కీలకం. అలాగే సైబర్ నేరాల బాధితులు పోగొట్టుకున్న డబ్బు తిరిగి పొందడానికి, నేరగాళ్లను పట్టుకోవడానికి కూడా "గోల్డెన్ అవర్" అంతే ముఖ్యం. సైబర్ నేరం జరిగిన గంటలోగా బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయాలి. అప్పుడు కోల్పోయిన డబ్బును తిరిగి రాబట్టగలిగే అవకాశాలు ఎక్కువ. రాష్ట్రంలో గత రెండు సంవత్సరాలలో సైబర్ నేరాలపై టోల్‌ఫ్రీ నంబరుకు 11,97,969 ఫిర్యాదులు అందాయి. 1,598 కేసులు నమోదయ్యాయి. రూ.1,402 కోట్లను బాధితులు పోగొట్టుకున్నారు. పలువురు నేరం జరిగిన మొదటి గంటలోపు ఫిర్యాదు చేయడంతో రూ.274 కోట్లు (19.54 ) ఖాతాల్లో నుంచి నేరగాళ్లకు పోకుండా పోలీసులు స్తంభింపచేయగలిగారు. కొంత సొత్తును తిరిగి బాధితులకు ఇప్పించగలిగారు. ఆలస్యం చేస్తే అంతే : సైబర్ నేరాల్లో కోల్పోయిన డబ్బుకు రికవరీ శాతం చాలా తక్కువగా ఉంటుంది. దీనికి ప్రధాన కారణం, సైబర్ నేరగాళ్ళ ఆ డబ్బును కాజేసిన గంటల వ్యవధిలో వివిధ పేర్లతో ఉన్న వందల ఖాతాల్లోకి, ఇవ్యాలెట్లలోకి మళ్లిస్తారు. తరువాత అక్కడి నుంచి మళ్లీ వేరే ఖాతాల్లోకి పంపి చివరికి తిగిలీల ద్వారా డబ్బును డ్రా చేస్తారు. లేదంటే ఆ డబ్బును క్రిప్టో కరెన్సీగా మార్చేసుకుంటారు. నిందితులు డబ్బు మళ్లించిన ఖాతాలు కూడా వివిధ రాష్ట్రాల్లో ఉంటాయి. దీంతో వాటిని గుర్తించినా రికవరీ సాధ్యం కావట్లేదు. సైబర్ మోసానికి గురైన వెంటనే బాధితులు ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెల్ (ఐ4సీ) నిర్వహిస్తున్న 1930 టోల్‌ఫ్రీ నంబరుకు ఫోన్ చేయాలి.

## మృత్యుంజయునికి ప్రత్యేకాభిషేకాలు

**శ్రీకాళహస్తి, జనవరి 6 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వ రాలయం సోమవారం భక్తులతో కిట కిట లాడింది.భోళాశంకరుని దర్శనంతో భక్తులు సంబరపడ్డారు.ఆలయంలో భాళాశంకరుని దర్శనానికి భక్తులు తహ తహ లాడారు. సోమ వారం ఆలయం భక్తులతో కళ కళ లాడింది. ఉదయం అభిషేకాలకు విశేష సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.సోమవారం ఓ వైపు మృత్యుం జయునికి అభిషేకాలు,

మరో వైపు స్వామి అమ్మవార్ల కళ్యాణం కార్యక్రమాలతో ఆలయంలో సందడి చోటు చేసుకుంది.రోజు రోజుకు స్వామి అమ్మవార్ల నిత్య కళ్యాణానికి ప్రాధాన్యత పెరుగుతుంది. గతంలో ఆలయమే నిత్యకళ్యాణం నిర్వహించేది. కానీ నేడు దానిని కూడా ఆర్జిత సేవగా మార్చారు.

## సోషల్ మీడియా పోస్టులపై అంబటి వాదనలు.. కౌంటర్‌పై పోలీసులకు ఆదేశాలు

**విజయవాడ జనవరి 6 ప్రభాతవార్త ప్రతినిధి:**సోషల్ మీడియాలో వైఎస్ జగన్, ఆయన కుటుంబ సభ్యులపై టీడీపీ నాయకులు పెట్టిన పోస్టులపై పోలీసులు కేసు నమోదు చేయకపోవడాన్ని మాజీ మంత్రి అంబటిరాంబాబు సవాల్ చేశారు. ఈ క్రమంలో ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. నేడు పిటిషన్‌పై విచారణ కొనసాగింది. ఈ సందర్భంగా హైకోర్టు అంబటి రాంబాబు తానే స్వయంగా వాదనలు వినిపించారు.వాదనల సందర్భంగా అంబటి పట్టాభిపురం పోలీస్ స్టేషన్‌లో సోషల్ మీడియాలో పెట్టిన అసభ్య పోస్టులపై ఐదుసార్లు ఫిర్యాదులు ఇచ్చాను. నా ఫిర్యాదులతో పోలీసులు కేసు నమోదు చేయలేదన్నారు. దీంతో పోలీసులు తరపు న్యాయవాది వాదిస్తే తమకు ఎలాంటి సమాచారం లేదని కోర్టుకు తెలిపారు. దీంతో, ధర్మాసనం, కౌంటర్ దాఖలు చేయమని పోలీసులు తరపున న్యాయవాదిని ఆదేశించింది. నిన్న నాలుగు ఫిర్యాదులపై కేసు నమోదు చేసినట్లు సమాచారం ఇచ్చారని కోర్టుకు అంబటి రాంబాబు తెలిపారు. ఇదిలా ఉండగా అంబటి రాంబాబు పిటిషన్‌లోని కీలక అంశాలు ఇవే. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌ను కించపరుస్తున్నారు. నాపైన, నా కుటుంబ సభ్యులపైనా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అసభ్యంగా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. సోషల్ మీడియాలో పోస్టుల పైన పోలీసులకు వేరువేరుగా పిర్యాదులు ఇచ్చాను.

# ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

రీజనల్ ఆఫీస్, రామాటాకీస్ రోడ్డు, విశాఖపట్నం

## నోటీసు - లాకర్ బ్రేక్ ఓపెన్


ఇందుమూలముగా తెలియజేయడమేమనగా మా విలువైన ఖాతాదారులు **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, రాజమండ్రి, పిఠాపురం, పెద్దాపురం, తాపేశ్వరం, కాకినాడ, భీమవరం, ఏలూరు, జంగారెడ్డిగూడెం శాఖల** వద్ద అద్దెపై లాకర్లను తీసుకున్నారు మరియు ఒప్పందం ఉల్లంఘనకు పాల్పడినారు అద్దెదారులకు ఆర్‌బిఐ / బ్యాంకు మార్గదర్శకాల ప్రకారం వారి యొక్క బ్యాంకు రికార్డులలోని చిరునామాల ప్రకారం నోటీసులు పంపించబడినవి. సదరు వ్యక్తులు / చిరునామాలు కనబడలేదు లేదా వారు అక్కడ లేరని తెలుపుతూ సదరు నోటీసు తిరిగి వచ్చినవి లాకర్ హోల్డర్‌లను వారి రికార్డ్ చిరునామాలలో వ్యక్తిగతంగా సంప్రదించేందుకు ప్రయత్నం చేసినప్పటికీ అవి నిష్ప్రయోజనమైనవి మరియు వారి ప్రస్తుత ఉనికి నిర్ధారించబడలేదు అందువలన, ప్రత్యామ్నాయం లేని కారణంగా దిగువ తెలిపిన ఖాతాదారుల వారి యొక్క శాఖల వద్ద సంప్రదించవలసినదిగా మరియు ఏడు రోజులలోగా బ్యాంకు బకాయిలను చెల్లించవలసినదిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది. ఒక వేళ విఫలమైనచో బ్యాంకు వారు ఖాతాదురల ఖర్చు, పూచి మరియు బాధ్యతపై లాకర్‌ను తెరిచెదరు మరియు రావలసిన అద్దె ధరలు, ఇతర ఛార్జీలను రాబట్టుకునేందుకు బ్యాంకు తన లీన్ గల హక్కును వినియోగించుకుంటుంది.

| క్ర.సం | లాకర్ లబ్ధిదారులు పేరు & తండ్రి / భర్త | చిరునామా | లాకర్ టైప్ & నెం. | రావలసిన బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| 1 | మెస్సర్స్ క్రెసా ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ | రాజమండ్రి బ్రాంచ్ | A- 010026 | 10,700 + జిఎస్‌టి + ఇతర ఛార్జీలు |
| 2 | శ్రీ కోడూరి శ్రీధర్ | రాజమండ్రి బ్రాంచ్ | A-010036 | 19,966 + జిఎస్‌టి + ఇతర ఛార్జీలు |
| 3 | శ్రీ డి. విశ్వనాథ్ | రాజమండ్రి బ్రాంచ్ | A-010047 | 23,491 + జిఎస్‌టి + ఇతర ఛార్జీలు |
| 4 | కుమారి కె.ఎస్. మాలతి | రాజమండ్రి బ్రాంచ్ | A-020084 | 17,566 + జిఎస్‌టి + ఇతర ఛార్జీలు |
| 5 | శ్రీ గుండా చంద్ర శేఖర్ | రాజమండ్రి బ్రాంచ్ | A-020090 | 19,166 + జిఎస్‌టి + ఇతర ఛార్జీలు |
| 6 | శ్రీ టి. కమలాకరరావు | రాజమండ్రి బ్రాంచ్ | A-020095 | 8,000 + జిఎస్‌టి + ఇతర ఛార్జీలు |
| 7 | శ్రీమతి బాయి సుమతి | రాజమండ్రి బ్రాంచ్ | A-020115 | 8,500 + జిఎస్‌టి + ఇతర ఛార్జీలు |
| 8 | శ్రీమతి చవన రాధమ్మ | రాజమండ్రి బ్రాంచ్ | A-010037 | 12,300 + జిఎస్‌టి + ఇతర ఛార్జీలు |
| 9 | శ్రీ అప్పసాని సాంబమూర్తి | తాపేశ్వరం బ్రాంచ్ | A-010020 | 5300 + జిఎస్‌టి + ఇతర ఛార్జీలు |
| 10 | శ్రీ కోరా సూరిబాబు | తాపేశ్వరం బ్రాంచ్ | A-010059 | 5300 + జిఎస్‌టి + ఇతర ఛార్జీలు |
| 11 | శ్రీ కడ దేవానందం | తాపేశ్వరం బ్రాంచ్ | A-020061 | 4400 + జిఎస్‌టి + ఇతర ఛార్జీలు |
| 12 | శ్రీ బోదా వెంకట సోమ శేఖర్ | తాపేశ్వరం బ్రాంచ్ | A-020062 | 13122 + జిఎస్‌టి + ఇతర ఛార్జీలు |
| 13 | శ్రీమతి కె. శశికళ | కాకినాడ బ్రాంచ్ | 010048 | 12800 + జిఎస్‌టి + ఇతర ఛార్జీలు |
| 14 | శ్రీమతి మారుతీ రత్నం | కాకినాడ బ్రాంచ్ | 010049 | 9600 + జిఎస్‌టి + ఇతర ఛార్జీలు |
| 15 | కర్రు కృష్ణ కుమారి | కాకినాడ బ్రాంచ్ | 010129 | 30230 + జిఎస్‌టి + ఇతర ఛార్జీలు |
| 16 | ఆర్. నివేదిత, తండ్రి : చంద్రశేఖర్ | పెద్దాపురం బ్రాంచ్ | B-020024 | 13514 + జిఎస్‌టి + ఇతర ఛార్జీలు |
| 17 | శ్రీ ముర్రి శ్రీనివాసరావు, తండ్రి : అప్పారావు | పెద్దాపురం బ్రాంచ్ | B-020036 | 4400 + జిఎస్‌టి + ఇతర ఛార్జీలు |
| 18 | శ్రీ సాయితల శ్రీనివాస్ & సాయితల అనంత లక్ష్మీ దేవి | పెద్దాపురం బ్రాంచ్ | A-010056 | 8323 + జిఎస్‌టి + ఇతర ఛార్జీలు |
| 19 | శ్రీ తెలగరెడ్డి శ్రీనివాసరావు & మసకపల్లి సూర్యనారాయణ | పెద్దాపురం బ్రాంచ్ | A-010057 | 10901 + జిఎస్‌టి + ఇతర ఛార్జీలు |
| 20 | శ్రీ రాగిడి వెంకట కృష్ణారావు | పెద్దాపురం బ్రాంచ్ | A-010074 | 8323 + జిఎస్‌టి + ఇతర ఛార్జీలు |
| 21 | శ్రీ వల్లూరి సూర్యనారాయణ & వి. గంగ రాణి | పిఠాపురం బ్రాంచ్ | C--72 | 17,200 + జిఎస్‌టి + ఇతర ఛార్జీలు |
| 22 | శ్రీ పి. వి. రామ రెడ్డి | పిఠాపురం బ్రాంచ్ | A-33 | 5,200 + జిఎస్‌టి + ఇతర ఛార్జీలు |
| 23 | శ్రీమతి మీసు మణిక్రాయి, భర్త : ఎస్.సి.ఎస్. రెడ్డి | భీమవరం బ్రాంచ్ | A-19 | 8,500 + జిఎస్‌టి + ఇతర ఛార్జీలు |
| 24 | శ్రీ నాచు దుర్గా ప్రసాద్, తండ్రి : సోమేశ్వరరావు | భీమవరం బ్రాంచ్ | D-168 | 12,079 + జిఎస్‌టి + ఇతర ఛార్జీలు |
| 25 | శ్రీ పిన్నమనేని రవి వర్మ, తండ్రి : సూర్య రాజు | భీమవరం బ్రాంచ్ | A-275 | 12,079 + జిఎస్‌టి + ఇతర ఛార్జీలు |
| 26 | శ్రీ వేములమంద విశ్వనాథ సుబ్బరాజు, తండ్రి : సత్యనారాయణ రాజు | భీమవరం బ్రాంచ్ | A-285 | 12,079 + జిఎస్‌టి + ఇతర ఛార్జీలు |
| 27 | శ్రీ పెనుమత్స సురేష్ రాజు మరియు ఎ. దుర్గా మహేశ్వర రాజు | భీమవరం బ్రాంచ్ | A-181 | 16,300 + జిఎస్‌టి + ఇతర ఛార్జీలు |
| 28 | శ్రీమతి కె. సౌభాగ్య లక్ష్మి | భీమవరం బ్రాంచ్ | A-197 | 11,079 + జిఎస్‌టి + ఇతర ఛార్జీలు |
| 29 | శ్రీ మంతెన గణపతి రాజు మరియు ఎమ్. ఉషా దీప్తి | భీమవరం బ్రాంచ్ | A-300 | 12,079 + జిఎస్‌టి + ఇతర ఛార్జీలు |
| 30 | శ్రీ జి.ఆర్.ఆర్. మోహన్ & జి.వి. సుబ్రహ్మణ్య స్వామి | భీమవరం బ్రాంచ్ | A-311 | 12,079 + జిఎస్‌టి + ఇతర ఛార్జీలు |
| 31 | శ్రీ జె. సమాధానం రాయపూడి జెస్ ప్రియతమ్ | ఏలూరు బ్రాంచ్ | B-010016 | 7,198 + జిఎస్‌టి + ఇతర ఛార్జీలు |
| 32 | శ్రీమతి ఎ. కుసుమ కుమారి & ఎ. కళ్యాణి | ఏలూరు బ్రాంచ్ | B-010040 | 20,016 + జిఎస్‌టి + ఇతర ఛార్జీలు |
| 33 | శ్రీమతి ఎస్. వెంకట లక్ష్మి & సాయి రంగారావు | ఏలూరు బ్రాంచ్ | A-030051 | 15,104 + జిఎస్‌టి + ఇతర ఛార్జీలు |
| 34 | శ్రీ కాళీపట్నపు విజయ కుమార్ | ఏలూరు బ్రాంచ్ | B-010007 | 25,064 + జిఎస్‌టి + ఇతర ఛార్జీలు |
| 35 | శ్రీ వారుగంటి వెంకట శివ రామకృష్ణ | ఏలూరు బ్రాంచ్ | 030062 | 13,972 + జిఎస్‌టి + ఇతర ఛార్జీలు |
| 36 | శ్రీ జికెఎస్ భోగేంద్ర రావు & జి. రజని | ఏలూరు బ్రాంచ్ | 020020 | 14,750 + జిఎస్‌టి + ఇతర ఛార్జీలు |
| 37 | శ్రీ యార్లగడ్డ సీతారామ్ | ఏలూరు బ్రాంచ్ | B-030061 | 10,031 + జిఎస్‌టి + ఇతర ఛార్జీలు |
| 38 | శ్రీ అట్లూరి శ్రీనివాస్ | ఏలూరు బ్రాంచ్ | B-030029 | 15,104 + జిఎస్‌టి + ఇతర ఛార్జీలు |
| 39 | శ్రీ శివ కోటి రెడ్డి | ఏలూరు బ్రాంచ్ | B-010018 | 25,064 + జిఎస్‌టి + ఇతర ఛార్జీలు |
| 40 | శ్రీ కామిరెడ్డి జనార్ధన రెడ్డి | ఏలూరు బ్రాంచ్ | B-010020 | 23,683 + జిఎస్‌టి + ఇతర ఛార్జీలు |
| 41 | శ్రీ గౌస్ మొహిద్దీన్ | ఏలూరు బ్రాంచ్ | B-010024 | 18,150 + జిఎస్‌టి + ఇతర ఛార్జీలు |
| 42 | శ్రీ కె. దమయంతి దేవి | ఏలూరు బ్రాంచ్ | B-010034 | 27,767 + జిఎస్‌టి + ఇతర ఛార్జీలు |
| 43 | శ్రీమతి జి.జి.కె.డి. మల్లేశ్వరి & శ్రీ జి. సత్య వరప్రసాద్ | ఏలూరు బ్రాంచ్ | B-020022 | 27,767 + జిఎస్‌టి + ఇతర ఛార్జీలు |
| 44 | శ్రీ వెలుగుల అంజలి | ఏలూరు బ్రాంచ్ | B-020025 | 14,750 + జిఎస్‌టి + ఇతర ఛార్జీలు |
| 45 | శ్రీ ఆర్. వీర భద్ర రాజు & వి. సుబ్బలక్ష్మి | ఏలూరు బ్రాంచ్ | B-020038 | 25,064 + జిఎస్‌టి + ఇతర ఛార్జీలు |
| 46 | శ్రీ తుమ్మలపల్లి గోపాల కృష్ణమూర్తి | జంగారెడ్డిగూడెం బ్రాంచ్ | 020018 | 13,700 + జిఎస్‌టి + ఇతర ఛార్జీలు |
| 47 | శ్రీ అగాస్త్యేశ్వర ఇంజినీరింగ్ వర్క్స్, ప్రొప్రయిటర్ : కోరా వీర వెంకట సత్యనారాయణ మూర్తి | తాపేశ్వరం బ్రాంచ్ | 010033 | 5,300 + జిఎస్‌టి + ఇతర ఛార్జీలు |

తేది :06-01-2025 సం/- అధీకృత అధికారి, రీజనల్ ఆఫీస్, విశాఖపట్నం

# ఎడిబి రోడ్డు ప్రమాదంలో యువకుల మృతి బాధాకరం

**- డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ - జనసేన తరపున మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం**



**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏడీబీ రోడ్డుపై ప్రమాదంలో ఇద్దరు యువకుల మృతి బాధాకరమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.తన కార్యాలయం నుంచి సోమవారం ఒక ప్రకటనను విడుదల చేసారు.కాకినాడ – రాజమహేంద్రవరం నగరాల మధ్య ఉన్న ఏడీబీ రోడ్డు ఛిద్రమైపోయింది. గత అయిదేళ్ళల్లో ఈ రోడ్డు గురించి పట్టించుకోలేదు. పాడైపోయిన ఈ రోడ్డును బాగు చేస్తున్నారు. ఈ దశలో ఏడీబీ రోడ్డుపై చోటు చేసుకున్న ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం పాలయ్యారని తెలిసి ఆవేదనకు లోనయ్యాను. కాకినాడ జిల్లా గైగోలుపాడుకు చెందిన శ్రీ ఆరవ మణికంఠ, శ్రీ తోకాడ చరణ్ శనివారం రాత్రి ద్విచక్రవాహనంపై ఇళ్లకు వెళ్తున్నారు. బైక్ మీద వెళ్తున్న ఆ యువకులను వేగంగా వస్తున్న వాహనం ఢీ కొట్టడంతో ప్రమాదం చోటు చేసుకుంది. ఆ యువకులు మృతి చెందారు. శ్రీ మణికంఠ, శ్రీ చరణ్ కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను.

కాకినాడ – రాజమహేంద్రవరం నగరాల మధ్య ప్రయాణానికి ఎంతో కీలకమైన రహదారి ఏడీబీ రోడ్డు. గత ప్రభుత్వం ఈ రోడ్డును విస్తరణ, పునర్నిర్మాణం గురించి పట్టించుకోలేదు. కనీస నిర్వహణ పనులు కూడా చేపట్టలేదు. సరైన విద్యుత్ దీపాలు కూడా లేవు. ఫలితంగా ప్రమాదాలు పెరిగాయి. అయిదు నియోజకవర్గాల ప్రజలకు ఎంతో ఉపయోగపడే రోడ్డు ఇది. రెండు నగరాల మధ్య ప్రయాణాల కోసం ప్రజలు ప్రత్యామ్నాయ రోడ్లు మీద వెళ్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏడీబీ రోడ్డు పనులు చేపట్టింది. ఈ దశలో చోటు చేసుకున్న ప్రమాదం బాధాకరం.

ఈ ప్రమాదంలో మరణించిన యువకులు గేమ్ ఛేంజర్ ప్రీ రిలీజ్ వేడుక నుంచి తిరిగి ఇళ్లకు వెళ్తున్న సమయంలో దుర్మరణానికి గురయ్యారు. ఇళ్లకు సురక్షితంగా వెళ్ళండి అని ఆ వేడుకలో ఒకటికి రెండుసార్లు చెప్పడమైంది..జనసేన పార్టీ తరఫున మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు చొప్పున ఆర్థిక సాయం అందిస్తాము. ప్రభుత్వం నుంచి తగిన సహాయం అందించే ఏర్పాట్లు చేయాలని నా కార్యాలయ అధికారులకు స్పష్టం చేశాను. ఇక నుంచి పిఠాపురం నియోజక వర్గ పర్యటనలకు ఏడీబీ రోడ్డు మీదుగానే రాకపోకలు సాగించాలని నిర్ణయించుకున్నాను.


కాలం డబ్బుతో సమానం అంటుంటారు. కాదు, అది అంతకంటే విలువైనదే. కాలం అంటే జీవితం.

-నెపోలియన్

# మంచుతెర!

ప్రపంచవ్యాప్తంగా ప్రధాన దేశాల్లో మంచుకురుస్తోంది. ఇండియాలోనేకాదు ఇప్పుడుఅమెరికాలోనూ భారీ మంచుతుఫాన్ ముప్పు పొంచి ఉంది. ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో భారీస్థాయిలో మంచుకురవడంతో కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇలాంటి వాతావరణ పరిస్థితులరీత్యా ఈ దశాబ్దపు అతిపెద్ద మంచు తుఫానుగా అంచనా వేస్తున్నారు.ఇంతటి తీవ్రత మునుపెన్నడూ అమెరికా ప్రజలు అనుభవించలేదు. దాదాపు పదిహేనుకుపైగా రాష్ట్రాలలో, ఆరు కోట్ల మందిపై ప్రభావితం చూపుతుందని నేషనల్ వెదర్ సర్వీసు వెల్లడించింది. అమెరికాలో ఈ జనవరి తీవ్ర శీతల మాసంగా 'అక్యువెదర్' సంస్థ పేర్కొంది. పోలార్ వెర్టెక్స్ కారణంగా ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఏర్పడతాయని ముందే వాతావరణ హెచ్చరికలున్నందున ప్రజలను ఇంటి నుండి బయటకు రాకుండా ఆయా ప్రభుత్వాలు కట్టడి చేశాయి. ఇప్పటికే ఈ తీవ్రస్థాయిలో మంచుకురుస్తున్న యూరప్‌లో కూడా విమాన, రైళ్లరాకపోకలు స్తంభించాయి. జర్మనీ, బ్రిటన్‌లో హిమపాతం బీభత్సంగా కురుస్తోంది. ఆయా దేశాల్లో ఎన్నో ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రయాణాలు చేయరాదని ప్రభుత్వాలు ఆంక్షలు విధించే పరిస్థితి ఏర్పడింది. ఇంగ్లాండ్‌లో ఏర్పడిన పరిస్థితుల దృష్ట్యా ఎనిమిదో హెచ్చరిక జారీచేశారు. జర్మనీలో 'బ్లాక్ ఐస్' హెచ్చరికలు జారీ అయ్యాయి. దేశంలో క్రమంగా చలి గాలులు పెరుగుతున్నాయి. తాజాగా ఉత్తరాది రాష్ట్రాల్లో మంచుకురుస్తోంది. హిమాలయ పర్వత శ్రేణుల్లో ఆలయ గోపురాలతో సహాచెట్లు, చేమలు కూడా మంచు గడ్డలతో పేరుకుపోయాయి. కాశ్మీర్‌లోయలో కూడా అంతే. భారీ వాహనాలు ఎక్కడికక్కడ ఆగిపోయాయి. ఉత్తరాదిన ఒకపక్క శీతల గాలులు, మరోపక్క మంచు పొగ జనజీవనాన్ని అతలాకుతలం చేస్తోంది. మంచు నిండిపోవడం వల్ల ముందు దారి కానరాక ఎక్కడికక్కడ వాహనాలు ఆగిపోయాయి. దీంతో పర్యాటకులు మంచులో చిక్కుకుపోయి గజగజలాడుతున్నారు. చలి మంటలు వేసుకున్నా ఎక్కడా ఉపశమనం కనిపించట్లేదు. కొండ ప్రాంతాల్లో జీరో కన్నా తక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సురక్షి త ప్రాంతాల నుంచి ముందుకు కదలద్దని పర్యాటకులకు ప్రభుత్వాలు హెచ్చరికలు జారీ చేస్తూనే ఉన్నాయి. పర్యాటకులు హిమపాతాన్ని వీక్షి ం చేందుకు ఆయా ప్రాంతాలకు తరలివెళ్తుంటారు. కొండ ప్రాంతాల్లో విపరీతమైన మంచు కురుస్తుందని హెచ్చరి కలు ఉన్నా పర్యాటకులు రావడం ఆగడం లేదు. చలి గాలిలో కాశ్మీరు సుందర దృశ్యాలు పర్యాటకులకు రమణీ యంగా కనిపిస్తుంటే, ఢిల్లీ నగరాన్ని ఆవహించిన పొగ మంచు ప్రాణాంతకంగా పరిణమిస్తోంది. ఆయా ప్రాంతా లను పొగమంచు తెల్ల దుప్పటిలా కప్పేసింది. జమ్మూ కాశ్మీర్‌లో 270కిలోమీటరు హైవే పొడవునాభారీ హిమపాతం కారణంగా మూసివేశారు. కాశ్మీరు డాల్ సరస్సు ఇప్పటికే గడ్డకట్టుకునిపోయింది. పర్యాటకుల సంఖ్య బాగా తగ్గిపోయింది. జమ్ము కాశ్మీర్లో 40 రోజుల పాటు ఉండే చిలైకాలన్‌గా పేర్కొనే శీతాకాలంలోశ్రీనగర్ లో తొలినాడే రికార్డు స్థాయిలో కనిష్ఠ ఉష్ణోగ్రత మైనస్ 8.5 డిగ్రీల సెల్సియస్‌గా భారత వాతావరణ శాఖ నమోదు చేసింది. సరిగ్గా 50ఏళ్ల క్రితం1974 డిసెంబరు నెలలో శ్రీనగర్‌లో 10.3 డిగ్రీలు నమోదు అయ్యింది. అప్పట్లో పోల్చిచూస్తే ఇప్పుడు కాస్త నయమే. అందుచే తనే ఇక్కడి ప్రజలకు వాతావరణం మీద ఒక అవగాహన ఉంది. ఢిల్లీలో మంచుపొగ, కాలుష్యాల వల్ల నగరంలో కానీ, ఉత్తరాది ప్రాంతంలోకానీ ప్రజలకు ఇంట్లోంచి బయటికి వచ్చే పరిస్థితి లేదు. ఢిల్లీ విమానాశ్రయంలో దిగే విషయంలో విమానాల పైలట్లకు దారి కానరావడం లేదు. జీరో విజిబిలిటీ వలన టేక్ ఆఫ్, ల్యాండింగ్‌లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.చాలా విమానాలు బయ లుదేరలేదు. దేశీయ, అంతర్జాతీయ విమానాల రాకపోక లపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ రీత్యా ఢిల్లీలో స్కూళ్లన్నీ మూసివేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లపై ప్రభుత్వం నిషేధాలు విధించారు. ఇక ఢిల్లీ కాలుష్యం సంగతి సరేసరి! ఇక ఇండియాలో ఉత్తర భారతదేశమం తా దట్టమైన పొగమంచు కమ్మేయడం వలన ముందు దారి కానరాక రవాణా స్తంభించిపోయింది. ఢిల్లీ నుంచి అమృత్‌సర్, కోల్‌కత్తా, చండీగఢ్, లఖ్‌నవుకి వెళ్లాల్సిన 200కుపైగా విమానాలు ఆలస్యంగా బయలుదేరాయి. జమ్ముకాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో మంచు రీత్యా పలు విమానాలు రద్దయ్యాయి. పాఠశాలలకు కళాశాలలకు సెలవులు ప్రకటించారు. తాజాగా తెలుగు రాష్ట్రాల్లో మంచు పరిస్థితి దాదాపు మంచు దుప్పటి కప్పుకున్నట్లే ఉంది. ఆదిలాబాద్ జిల్లా అర్లీ (టి)లో 5.9 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. చలితీవ్రత ఒక్కసారిగా పెరిగిపోయి ఏజెన్సీ గ్రామాలు వణికిపోతున్నాయి. మరోవారం రోజులపాటు ఇక ఉష్ణోగ్రతలు కొనసాగే అవకాశాలు ఉన్నాయని వాతావరణ కేంద్ర హెచ్చరికలు ఉన్నాయి. కొన్ని జిల్లాల్లో ఉదయం వేళ పొగమంచు కురిసే అవకాశం ఉంది. శీతల గాలుల ప్రభావంతో సాంక్రమిక వ్యాధులు పెచ్చుమీరే పరిస్థితులు కనపడుతున్నాయి. కొన్ని జిల్లాలలో సాధారణ ఉష్ణోగ్రతల కన్నా 2 నుంచి 4 డిగ్రీల ఉష్ణోగ్రతలు పడిపోయినందున ముందు జాగ్రత్తగా ఆరెంజ్, ఎల్లో అలర్ట్‌లు జారీ చేశారు. చలిజ్వరాలు విస్తృతంగా సాగుతున్నందున ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజల్ని అప్రమత్తం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రచారం చేయాలి. వైద్య ఆరోగ్య సౌకర్యాలు అందుబాటులో

మాట్లాడడానికి ముందు శ్రద్ధగా వినాలి. రాయడానికి ముందు బాగా ఆలోచించాలి.



ప్లినీ

లక్ష్యం మీద చూపించే శ్రద్ధ, దాన్ని సాధించే సాధనా విధానాల మీద కూడా చూపించినప్పుడే లక్ష్యసిద్ధి జరుగుతుంది.



అరిస్టాటిల్

# ప్రజావాక్కు



## ప్రత్యేక రైళ్లు నడపాలి

సంక్రాంతి, దసరా పండుగల్లో హైద్రాబాద్‌నుండి ఆంధ్ర ప్రాంతాలకు రైళ్లలో ప్రయాణించే వారికి ఎప్పుడూ ప్రాణ సంకటమే. జనరల్ కంపార్ట్మెంట్లు అన్నీ నిండిపోయి, జనాలు స్లీపర్ కోచ్‌లలో ఎక్కుతున్నారు.మధ్యనున్న దారిలోనూ, టాయిలెట్ల ముందులోపల కూడా నిండి పోవడమేకాక అర్థరాత్రి దాటాక మధ్యదారులలో పడుకుంటున్నారు. అదీకాక బెర్తులమీద కొచ్చికూర్చుంటున్నారు. ఎ.సి. మూడవ తరగతిలోకి కూడా వచ్చి చేరుతున్నారు. టికెట్ ఎగ్జామినర్లు కంట్రోల్ చేయలేని స్థితి ఏర్పడుతోంది.వాష్‌రూమ్‌కు వెళ్ళాలనికొంచెం దారివ్వమని ఆడవారు సిగ్గు విడిచిఅడిగినా వారు కదలరు.ప్రతీసారీ ఇదేతంతు. సందట్లో సడేమియా లాగ జేబుదొంగలు బెడద మరోకటి. సంక్రాంతికి రైళ్లన్నీఫుల్. సౌకర్యాలు మాత్రం నిల్.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## అవినీతి ఛాయలు!

రాష్ట్రంలో మంత్రుల పేషీల్లోనే అవినీతి ఆరోపణల కథనాలు పత్రికల్లో వస్తున్నాయి. గత ప్రభుత్వం పూర్తిగా అవినీతిలోకూరుకుపోయి ప్రజాతిరస్కారానికి గురయింది. మరి కొత్తగా వచ్చిన కూటమి ప్రభుత్వం పై ఆరు నెలల్లోనే అవినీతి ఆరోపణలు రావడం ప్రజా తీర్పును అవహేళన చేయడమే! అవినీతి విషయంలో ముఖ్యమంత్రి ఉదాసీనంగాఉంటే ప్రజావిశ్వాసాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది. ఇప్పటికే అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న పలువురు వైకాపా నేతలను కూటమి పక్షాలు కండువాలు కప్పి నేర్చుకుంటున్న వైనం ప్రజల్లో కూటమి పక్షాలపై వ్యతిరేకత పెంచుతుంది! ఈ పోకడలకు తెర దించకపోతే మట్టి కరవడం ఖాయం!

- జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణా జిల్లా

## జీవనది గోదావరిని పరిరక్షించాలి

జీవనదిగోదావరిని కాలుష్యం నుండి పరిరక్షించాలి.నదీ జలాలు కలుషితం కాకుండా గోదావరి నదిజలాలు కాలుష్య నివారణ కాకుండా ప్లాస్టిక్‌అస్థికలను నిమజ్జనం అంతే కాకుండా సబ్బులతో షాంపూలతోవ్యర్థపదార్థాలతో ప్రజలకు అసౌకర్యం కల్పించిన వారు ఇస్తున్నారు కలుషితమై గోదావరి నది జలాలు కలుషితం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రజలు జీవనధులను కాపాడాలి.

-సింగు లక్ష్మీనారాయణ చింతకుంట, కొత్తపల్లి,కరీంనగర్

## నిర్వాసితులకు ఉపాధి మార్గం చూపండి!

కూటమి ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు దాదాపు వెయ్యి కోట్ల రూపాయల పరిహారం వారి బ్యాంకు ఖాతాలకు జమ చేయడం అభినందనీయం. పోలవరం పల్లెల్లో సంక్రాంతి శోభ సంతరించుకుంది అనడంలో అతిశయోక్తి లేదు. అలాగే నిర్వాసితులకు తగు శిక్షణఇప్పించి ఉపాధి అవకాశాలు కల్పించాలి. గత వైకాపా ప్రభుత్వం పరిహారం ఇవ్వకపోగా, అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారు నా దగ్గర ప్రింటింగ్ మెషీన్ లేదని చేతులెత్తేశారు? పోలవరం ప్రాజెక్టు, రాజధాని అమరావతి నిర్మాణం శరవేగంగా పూర్తి చేయాలి. అప్పుడే కూటమి ప్రభుత్వం హామీలు అమలు చేయడానికి వెసులుబాటు

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

## హాస్టల్లో అరాచకాలు

మొన్న సిఎంఆర్ హాస్టల్‌లో విద్యార్థినుల వాష్‌రూమ్లో కెమెరాలు ఏర్పాటు చేసిన ఘటన కలకలం రేపింది. దాని మీద ఇంకా ఎటువంటి చర్యలు తీసుకున్నారో తెలియదు.నిన్న మహబూబ్ నగర్ జిల్లాలో అటువంటి మరో సంఘటన జరిగింది. ఇది ముమ్మాటికీ దారుణం.మహిళల మాన ప్రాణాలను కాపాడే విధంగా ప్రభుత్వం గట్టిచర్యలు తీసుకుంటున్నామళ్లీ ఇటువంటి సంఘటనలు చోటు చేసుకోవడం విచారకరం. కాలేజీలు కూడా భద్రతా ఏర్పాట్లు గట్టిగాచేయడం లేదని ఈరెండు సంఘటనలూ తెలియ చేస్తున్నాయి. కాలేజీలకు ఫీజుల మీద ఉన్న యావ విద్యార్థినుల మాన ప్రాణాల పై లేవా? రేపు మరొకరు ఇదేవిధంగా కాలేజీలోకి ప్రవేశించి వారిని ఏద్దైనా చేసినా పట్టించుకునే స్థితిలో లేదు యాజమాన్యం. కావునా ఇకనైనా ప్రభుత్వం ఈ కాలేజీలపై గట్టి చర్యలు తీసుకోవాలి.

-శ్రిష్టి శేషగిరి, సికిందరాబాద్

## మీడియాపై నియంత్రణ అవసరం

రానురాను మీడియా, ఇన్స్టాగ్రాములు,అర్థంపర్థం లేని డిబెట్లు, చిల్లర అతి జూగుప్సాకరమైన పోస్టులతో మనుషుల కర్ణాలు, కళ్లు ఎంత కలుషితం అవుతున్నాయో. నాయకులు, సినిమా వాళ్ల నోరులు అదుపుతప్పి మాట్లాడడం దానికి ప్రతిస్పందనల పోస్టులు, ఇదే అదనుగా ప్రతీ టీవీ ఛానల్‌లో డిబేట్లు ముందు ఆ దౌర్భాగ్య సంఘటనల పనికిమాలిన ఎనాలిసిస్‌లు డిబేట్లు ఆఖరికి పాల్గొన్న ప్రముఖులు వారి ఉనికినే మరిచి తిట్లు ఆ తరువాత ముదిరితే ముష్టి యుద్ధాలు. ప్రభుత్వాలు ఇప్పటికైనా మీడియను వాడుకొనక కఠినమైన చర్యలు తీసుకోవాలి.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్


(e-mail: editpage@vaartha.com)

# రాజ్యాంగ మౌలికతత్వానికి దూరమవుతున్నామా?

**'ఆలస్యం' అనే కారణంగా పిటిషన్‌లను కొట్టి వేయడం, న్యాయశీలతను పరిశీలించకపోవడం అనేది రాజ్యాంగ మౌలికతత్వాన్ని ప్రదర్శిస్తున్నదా? అనేది అత్యున్నత న్యాయస్థానం తేల్చాల్సి ఉన్నది. రాజేష్ కుమార్‌దారియా కేసులో వికలాంగుల కోటాను సమాంతరంగా భర్తీ చేయాలని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆ రిజర్వేషన్ కోటాను వర్టికల్‌గా భర్తీ చేయడాన్ని హైకోర్టు డివిజన్ బెంచ్‌లో సవాలు చేస్తూ వేసిన మరో పిటిషన్‌ను కూడా హైకోర్టు కొట్టివేయడం గమనార్హం. అట్లే పరీక్ష 'కీ' లో తప్పులు ఉన్ననూ నియామక ప్రక్రియను కొనసాగించవచ్చా? అనే విషయంలో కూడా అత్యున్నత న్యాయస్థానమే స్పష్టతను ఇచ్చి న్యాయవ్యవస్థ స్వతంత్రతను ఏకీకృత లక్షణాన్ని కాపాడవలసిన ఆవశ్యకత ఉన్నదని న్యాయ నిపుణులు కోరుతున్నారు.**

భాస్కర్ యలకంటి

తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్1 నోటిఫికేషన్ వెలువడ్డప్పటి నుండి వివాదాలు చుట్టుముడుతూనే ఉన్నాయి. నియామక ప్రక్రియలో భాగంగా జీవో 55కు బదులుగా తెచ్చిన కొత్త జీవో 29మీద దాఖలైన వివిధ కేసులను కొట్టివేస్తూ హైకోర్టు డివిజన్ బెంచ్ ఇటీవల ఇచ్చిన తీర్పు ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. పిటిషన్లు ఆలస్యంగా వేయడాన్ని తప్పుపడుతూ జస్టిస్ సుజోయ్ పాల్, జస్టిస్ జి.రాధారాణి ధర్మాసనం మొత్తంగా దాఖలైన ఏడు పిటిషన్లను కొట్టివేసింది. రూల్ ఆఫ్ రిజర్వేషన్లు ప్రిలిమ్స్‌లోనూ, మెయిన్స్‌లోనూ వర్తింపచేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ధర్మాసనం ఇరుపక్షాల వాదనలను పూర్తిస్థాయిలో విన్నతర్వాత 'ఆలస్యం' అయ్యిందనే కారణంతో అన్ని పిటిషన్లను కొట్టివేయడం విస్మయాన్ని కలిగించిందని పలువురు న్యాయకోవిదులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో 'ఆలస్యం' కారణంగా న్యాయ పరిశీలన చేయాలా?వద్దా? అనే సరికొత్త అంశం తెరపైకి వచ్చింది. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత 2022 లో తొలిసారిగా గ్రూప్1 నోటిఫికేషన్ విడుదల కావడం, ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించడం, అది కాస్త లీకేజీ కారణంగా రద్దవ్వడం, ఆ తర్వాత నిర్వహించిన రెండవ ప్రిలిమ్స్‌సైతం నిబంధనలు పాటించలేదనే కారణంతో మళ్లీ అది రద్దు కావడం జరిగింది. తిరిగి ప్రిలిమ్స్ నిర్వహించమని కోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ రాష్ట్రంలో కొత్తగా కొలువుతీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నోటిఫికేషన్‌ను పూర్తిగా రద్దుచేసి 2024 ఫిబ్రవరి లో మరో 60పోస్టులను అదనంగా కలిపి మొత్తం 563 పోస్టులతో కొత్త నోటిఫికేషన్ విడుదలచేసింది. పాత నోటిఫికేషన్లోని జీవో 55స్థానంలో జీవో 29ను తీసుకురావడం జరిగింది. జీవో 55ద్వారా రిజర్వేషన్ల వారీగా 1:50 చొప్పున మెయిన్స్‌కు ఎంపిక జరగగా జీవో 29 ద్వారా మొత్తం పోస్టులకు 1:50 చొప్పున మెయిన్స్‌కు ఎంపిక చేస్తూఆయా రిజర్వేషన్లలో తక్కువగా ఉన్న అభ్యర్థులను అదనంగా తీసుకోవడం జరిగింది. ఓపెన్ కేటగిరిలో ఎంపికయిన రిజర్వేషన్ అభ్యర్థులను రిజర్వేషన్ కేటగిరీ కింద పరిగణించరాదని సౌరవ్ యాదవ్ కేసులో పేర్కొనగా, అన్ని స్థాయిలలో సామాజిక రిజర్వేషన్లు అమలుపరచాలని దీపేందర్ యాదవ్ కేసులో సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. జీవో 29 సుప్రీంకోర్టు తీర్పులకు పూర్తిగా విరుద్ధంగాఉన్నదని పేర్కొంటూరాంబాబు అనే అభ్యర్థి హైకోర్టులో దాఖలుచేసిన పిటిషన్‌ను పరిశీలించి, క్షుణ్ణంగా ఇరువర్గాల వాదనలను విన్న తర్వాత కూడా తుది తీర్పులో 'న్యాయశీలత'ను వ్యక్తపరచకుండా 'ఆలస్యం'గా కోర్టును ఆశ్రయించారు అనే కారణంతో పిటిషన్లను కొట్టివేయడం జరిగింది. జీవో 29 విడుదల చేసినప్పుడు పబ్లిక్ డొమైన్‌లో పెట్టలేదని ప్రిలిమ్స్ ఫలితాలు వెలువడ్డ తర్వాతనే బహిర్గతం చేశారని, అప్పుడే దాని ప్రభావాన్ని అంచనా వేయగలిగామని, అప్పుడే న్యాయం కోసం కోర్టును ఆశ్రయించడం జరిగిందని అలాంటప్పుడు ఆలస్యమైనదని ఎలాభావిస్తామని పిటిషన్ తరపు న్యాయవాది వాదించిననూ దానిని పెద్దగా పరి గణలోకి తీసుకోకపోవడం గమనార్హం. పిటిషన్లు దాఖలైన సమయంలోనే ఆలస్యం అయినదా?లేదా? అనే విషయం సంబంధిత న్యాయమూర్తులకు తెలుసుకదా!



అలాంటప్పుడు ఇరుపక్షాల వాదనలు వినడం దేనికి? విన్న తర్వాత జీవో 29మీద నిర్ణయాన్ని వెలిబుచ్చకుండా తుది తీర్పులో 'ఆలస్యం' అనే మాట చేర్చి పిటిషన్‌లను కొట్టి వేయడంలో ఆంతర్యం ఏమిటని రాజ్యాంగ నిపుణులు సైతం ప్రశ్నిస్తున్నారు. ఆలస్యం అనేది రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని ప్రతిబింబిస్తుందా! అనేది చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉండగా 'ఆలస్యం'గా కోర్టులను ఆశ్రయించినంత మాత్రాన 'న్యాయ పరిశీలన'ను విస్మరించరాదని, ఆలస్యం అనే కారణంతో పిటిషన్‌ను కొట్టివేయరాదని జస్టిస్ దీపాంకర్ దత్త, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌తో కూడిన సుప్రీంకోర్ట్ త్రిసభ్య ధర్మాసనం అంతకు ముందే తీర్పు వెలువరించింది. అంతేకాక రామ్ ఆథార్ సింగ్ యాదవ్ వర్సెస్ ది స్టేట్ ఆఫ్ ఉత్తరప్రదేశ్ కేసులోనూ ప్రాథమిక హక్కులు, రాజ్యాంగం దృష్ట్యా'ఆలస్యం' 'ఉద్దేశ పూర్వక అలసత్వం' అనే కారణాలతో పిటిషన్లను కొట్టివే యరాదని డిసెంబర్ 4, 2024 న సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం తీర్పు వెలువరించింది. అంతకుముందు అశోక్ కుమార్ వర్సెస్ స్టేట్ ఆఫ్ బీహార్ కేసులోనూ, అభిమిత్ సిన్హా కేసులోనూ, మనీష్ కుమార్ షాహికేసులోనూ సుప్రీం కోర్టు ఇదే అభిప్రాయాన్ని వెలిబుచ్చింది. సుప్రీంకోర్టు ఇచ్చిన ఈతీర్పులకు ఇటీవల తెలంగాణహైకోర్టు వెలువరించిన తీర్పు విరుద్ధంగా ఉన్నది. ఇలా విరుద్ధమైన తీర్పులు వెలువడిన నేపథ్యంలో తుదకు అత్యున్నత న్యాయస్థానం తీర్పే చెల్లుబాటు అవుతుందనేది రాజ్యాంగం తెలుపుతుంది. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను పరిశీలనచేసి కిందిస్థాయి కోర్టులు తీర్పు ఇవ్వవలసిఉండేదని న్యాయకోవిదులు, రాజ్యాంగ నిపుణులు సైతం అభిప్రాయపడుతున్నారు. హైకోర్టులో చుక్కెదురైన అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించడానికి సిద్ధమవుతున్నారు. మరోపక్క 2011గ్రూప్1 ప్రిలిమ్స్ పరీక్ష 'కీ'లో దొర్లిన రెండుతప్పిదాల దృష్ట్యాఅప్పటికే మెయిన్స్ పరీక్షలు నిర్వహించబడి ఇంటర్వ్యూలు సైతం పూర్తి చేసుకుని సెలక్షన్ లిస్టు ప్రచురించిన తర్వాత కూడా జస్టిస్ జాస్తి చలమేశ్వర్‌తో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రక్రియను రద్దుచేస్తూ తిరిగి మెయిన్స్ పరీక్షలు నిర్వహించమని ఆదేశించింది. ఆ తీర్పులో 'కీ'లో తప్పిదాలు జరగడంవల్ల నియామక ప్రక్రియ సహేతుకంగా ఉండదని అభిప్రాయపడుతూ 'కీ'ని సరిచేసి మెయిన్స్ జాబితాను పునరుద్ధ రించి పరీక్షలు నిర్వహించమని పేర్కొంది. కానీ ఇటీవల జరిగిన గ్రూప్1 ప్రిలిమ్స్‌పరీక్ష 'కీ' విషయంలో 14 తప్పులు దొర్లాయని అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించగా వాటిని ఏమాత్రం పరిశీలన చేయకుండా ఒకట్రెండు తప్పులు జరగడం సహజమని అంతమాత్రాన ప్రక్రియను ఆపలేమని ఆ పిటిషన్లను ఆదిలోనే కొట్టివేసింది. నియామక ప్రక్రియలో భాగంగా నిర్వహించిన ప్రిలిమ్స్ పరీక్షలో దొర్లిన తప్పిదాల విషయంలో ఇలా విభిన్నమైన తీర్పులు వచ్చిన నేపథ్యంలో ఏదిసరైనదో వివరణ ఇవ్వాలని అటు అభ్యర్థులు, ఇటు సగటు పౌరులు మొరపెట్టుకుంటున్నారు. పైన పేర్కొన్నట్లు 'ఆలస్యం' అనే కారణంగా పిటిషన్‌లను కొట్టి వేయడం, న్యాయశీలతను పరిశీలించకపోవడం అనేది రాజ్యాంగ మౌలికతత్వాన్ని ప్రదర్శిస్తున్నదా?అనేది అత్యున్నత న్యాయస్థానం తేల్చాల్సి ఉన్నది. రాజేష్ కుమార్‌దారియా కేసులో వికలాంగుల కోటాను సమాంతరంగా భర్తీ చేయాలని సుప్రీంకోర్టుతీర్పు ఇచ్చినప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆ రిజర్వేషన్ కోటాను వర్టికల్‌గా భర్తీ చేయడాన్ని హైకోర్టు డివిజన్ బెంచ్‌లో సవాలు చేస్తూ వేసిన మరో పిటిషన్‌ను కూడా హైకోర్టు కొట్టివేయడం గమనార్హం. అట్లే పరీక్ష 'కీ' లో తప్పులు ఉన్ననూ నియామక ప్రక్రియను కొనసాగించవచ్చా? అనే విషయంలో కూడా అత్యున్నత న్యాయస్థానమే స్పష్టతను ఇచ్చి న్యాయవ్యవస్థ స్వతంత్రతను ఏకీకృత లక్షణాన్ని కాపాడవలసిన ఆవశ్యకత ఉన్నదని న్యాయ నిపుణులు కోరుతున్నారు. ●

# భారత్ ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీక కుంభమేళా

రామ కిష్టయ్య సంగనభట్ల

భారత కుంభమేళా భారతీయ ఆధ్యాత్మిక పరంపరకు ఒక నిలువుటద్దం. భారత దేశపు అతిపెద్ద ఆధ్యాత్మిక ఉత్స వం. ఇది సాంస్కృతిక, ఆధ్యాత్మిక, సామాజిక ప్రాముఖ్యత కలిగిన మహాసమారోహం. కుంభమేళా గంగా నదీ తీరంలో జరిగే ప్రపంచంలోనే అతిపెద్ద మానవ సమూహం. 2025 లో జరగబోయే కుంభమేళా ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ (మునుపటి అలహాబాద్)లో 13 జనవరి 2025న ప్రారంభమై 26 ఫిబ్రవరి 2025తో ముగుస్తుంది. మహా కుంభ్ 2025 మేళాకు 400 మిలియన్ల మంది సందర్శకులు హాజరవుతారని అంచనా వేయబడింది. కుంభమేళా మూలాలను పురాణ కాలంవరకు అన్వేషించవచ్చు. హిందూ పురాణాల ప్రకారం, దేవతలు అసురులు అమృతాన్ని పొందేందుకు కలిసి సముద్ర మథనాన్ని నిర్వహించారు. అమృతపు కుంభం (పాత్ర)నుండి నాలుగు బిందువులు భూమిపై నాలుగుప్రదేశాల్లో పడ్డాయి. హరిద్వార్, ఉజ్జయిని, నాసిక్, ప్రయాగ్‌రాజ్. ఈ నాలుగు ప్రదేశాలూ కుంభమేళా జరిగే పవిత్ర క్షేత్రాలుగా స్థిరపడ్డాయి. ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి ఈ మహామేళా జరగడం ఆధ్యాత్మిక, ఖగోళశాస్త్రపరమైన విశేషాలు కలిగివున్నది. ఖగోళ సంఘటనలు, గ్రహాలసంచారాలు కుంభమేళా తేదీలను నిర్ణయిస్తాయి. 2025 మేళా ముఖ్యమైన తేదీలు జనవరి 13 పూర్ణిమ సందర్భంగా, మొదటి రాజ స్నానం జరుగుతుంది. జనవరి 14 మకర సంక్రాంతి, జనవరి 29 మోని అమావాస్య, ఫిబ్రవరి 03 బసంత్ పంచమి,ఫిబ్రవరి 12మాఘ పూర్ణిమ,ఫిబ్రవరి 26 మహా శివరాత్రి.ముఖ్యంగా గంగా,యమునా, సరస్వతి నదుల సంగమంలో స్నానం చేయడం అత్యంత పవిత్రంగా భావిస్తారు. ఇది పాప విమోచనకు దోహదపడు తుందని, మోక్షాన్ని ప్రసాదిస్తుందని భక్తులు విశ్వసిస్తారు. ఇండియాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన సాధువులు,నాగసాధువులు, ఆధ్యాత్మిక గురువులు ఈ మహాసమా రోహంలో పాల్గొంటారు. ఈ సాధువులు తమ ఆధ్యాత్మిక సాధనను ప్రదర్శించడం, భక్తులకు ఉపదేశాలు ఇవ్వడం ప్రత్యేక ఆకర్షణ.పండితులు, ఆధ్యాత్మిక గురువులు వేదాలు, ఉపనిషత్తులు, పురాణాలపై ఆసక్తికర



మైన చర్చలు నిర్వహిస్తారు. ఈ చర్చలు భక్తులకు జ్ఞానం ప్రసాదిస్తాయి. ఈఉత్సవంలో సంగీతం,నృత్యం, నాటకాలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఇది భారతీయ సంస్కృతిని ప్రపంచానికి తెలియజేయడంలో ముఖ్య పాత్రపోషిస్తుంది.2025లో కుంభమేళా విశిష్టంగా గమనించ బడుతోంది. జ్యోతిష్య శాస్త్ర ప్రకారం, ఈ మేళా సమయంలో గ్రహస్థితులు తిథుల ప్రత్యేకత మహోన్నతమైన ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తాయి. లక్షలాది భక్తులకు తాత్కాలిక నివాసాలు, భోజన వసతులు ఏర్పాటుచేయడం జరుగుతుంది. వైద్యసహాయం కోసం ప్రత్యేక ఆరోగ్యకేంద్రాలు ఏర్పాటుచేస్తున్నారు. భక్తుల రాకపోకల సౌకర్యార్థం రవాణా సేవలు మెరుగుపరుస్తున్నారు. భద్రత కోసం ప్రత్యేక పోలీసుబలగాలు, సీసీటీవీ కెమెరాలు, విపత్తు నిర్వహణ బృందాలు అందుబాటులో ఉంటాయి. ఈసారి కుంభమేళాలో డిజిటల్ టెక్నాలజీకి పెద్ద ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రత్యేక మొబైల్ యాప్‌లు,వెబ్‌సైట్‌లు ద్వారా సమాచారాన్ని అందిస్తున్నారు. భక్తులు తమ అవసరాలను ముందుగాప్లాన్ చేసుకునేలా టికెట్ సిస్టమ్ అమలుచేస్తున్నారు.కుంభమేళా విదేశీపర్యాటకులను కూడా ఆకర్షిస్తోంది. ఈ మహోత్సవం భారతీయ ఆధ్యాత్మికతను ప్రపంచానికి తెలియజేసే వేదికగానిలుస్తోంది. కుంభమేళా సమయంలో చుట్టుపక్కల వ్యాపారాలు,హోటళ్లు, పర్యాటక సేవలు ఫలవంతం అవుతాయి. ఇది స్థానిక ఆర్థికవ్యవస్థను ప్రోత్సహిస్తుంది. కుంభమేళా వివిధజాతులు,భాషలు,ప్రాంతాలవారిని ఒకే వేదికపైకి తీసుకువస్తుంది. ఇది భారతీయ సమాజం ఐక్యతను ప్రతిబింబిస్తుంది.ఈసారి కుంభమేళాలో పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను తగ్గించడం,నదీజలాల శుభ్రతను మెరుగుపరచడం వంటిచర్యలు చేపడుతున్నారు.మహాకుంభమేళా 2025 భారతదేశ ఆధ్యాత్మిక సంపదను ప్రతిబింబించే అద్భుతమైన ఉత్సవం.ఇది కేవలంహిందువుల ఉత్సవమేకాకుండా, ప్రపంచవ్యాప్తంగా ఉన్నఆధ్యాత్మిక ప్రియులను ఆకర్షించే వేదిక. భారతీయ సంస్కృతి,సంప్రదాయాలను ప్రపంచానికి పరిచయం చేసే ఈఉత్సవంలో పాల్గొనడం ప్రతిఒక్కరి జీవితానుభవాన్ని మరింత భక్తితోనింపుతుంది.'కుంభమేళా భారతదేశపు ఆధ్యాత్మికత,ఐక్యత,విశ్వభావనల ప్రతీక.మహాకుంభమేళా భారతీయ ఆధ్యాత్మికతనుప్రపంచానికి చాటి చెబుతుంది. ●

# మార్కెటింగ్ వ్యవస్థలో ధరల నియంత్రణ అవసరం

డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

పారిశ్రామికవేత్తలు వ్యాపార కార్పొరేట్లుగా అంతర్జాతీయ మార్కెట్లు వారివే జాతీయ మార్కెట్లు వారివే. ఇప్పుడు మనదేశంలో స్థానిక మార్కెట్లు కూడా వారికే అన్నట్లుగా కేంద్ర ప్రభుత్వం రూపకల్పన చేస్తున్నది. స్థానిక మార్కెట్లంటే సంతలు. ఇవి ప్రజల సాంప్రదాయ మార్కెట్లు. అంటే స్థానిక అవసరాల కోసం స్థానిక వస్తు ఉత్పత్తిని స్థానిక ప్రజల అవసరాల కోసం తయారుచేసి సమీపంగా ఉండే టౌన్లో చుట్టుపక్కల పల్లెలవారు వారానికి ఒక్కసారి టౌన్‌కు వచ్చి వారి వ్యవసాయ ఉత్పత్తులను అమ్మి వచ్చిన ఆదాయంతో తమకు కావలసిన ఆహార పదార్థాలు ఇతర వస్తువులు కొనుక్కోవడం శతాబ్దాలుగా జరుగుతున్న మన సంస్కృతి వారసత్వం. స్థానిక అవసరాల రీత్యా అతి తక్కువ ధరలతో స్థానిక వస్తుఉత్పత్తులను అమ్ముకోవడం ఇది ఆన్లైన్ వ్యాపారం కాదు.ధరల్లో హెచ్చుతగ్గులుండవచ్చును. వాటి నియంత్రణ కోసం కార్పొరేట్లో అవసరంలేదు. అలాంటి మార్కెట్లు కార్పొరేట్లకు అప్పగించడం సమంజసమా? ప్రపంచ మార్కెట్ను శాసించుతున్న కార్పొరేట్లకు పేదప్రజల సంతలు(మార్కెట్లు) కూడా వదలకుండా ఆధునీకీకరణ పేరుతో కార్పొరేట్లకు అప్పగించడం ఏ తరహా ఆర్థిక రాజకీయనీతి ?పల్లెవాసుల సంస్కృతులను మరిచి వారు వారానికి ఒకసారి దగ్గరలో ఉన్న టౌన్‌కు వచ్చి తమ పండ్లు కూరగాయలు పాలు ఆకు కూరలో అమ్ముకొని తద్వారా వచ్చిన ఆదాయంతో ఆ టౌన్ లో తమకు కావలసిన వాటిని కొనుక్కొని జీవనం సాగించడం ఆనవాహితీ. అలా వారం వారం సంతల వ్యాపారం సన్నకారు చిన్నకారు రైతులకు రైతు కూలీలకు జీవనాన్ని అలా కొనసాగిస్తూ బ్రతికేస్తున్నారు. అలాంటి సంతలను కూడా కార్పొరేట్లకు అప్పగించడం గ్రామీణ స్వయం పోషకత్వాన్ని దెబ్బతీయటమే. అర్థశాస్త్రంలో సాంప్రదాయ ఆర్థిక శాస్త్రవేత్తలు 19 శతాబ్దం ప్రారంభంలోనే ఒకే వస్తువు ఒకే ధర ఒకే మార్కెట్ అని దీనినే సంపూర్ణమైన పోటీ ఉన్న మార్కెట్ అని సప్లై, డిమాండ్‌లు సమానమవుతాయని సంపూర్ణ ఉద్యోగితకూడా సాధించబడుతుందని నమ్మినారు. అలా ఎన్నడు జరగలేదు. ఆ తర్వాత మార్కెట్లన్నీ అసంపూర్ణమైనవే. ఏకీకృత మార్కెట్లు ఎక్కడ ఏర్పడలేదు. పూర్తిగా విఫలమైనాయి. ఈ ఆర్థిక సిద్ధాంతాలను పాలకులు పరిగణలోకి తీసుకోకుండా భారతదేశంలోని వేలాది సంతలను ప్రైవేటు రంగంలోకి తీసుకొచ్చి ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యం (పిపిపి)మోడల్ ద్వారా కార్పొరేట్ల వశం చేయడానికి కేంద్ర ప్రభుత్వం పూనుకుంది. ఇప్పుడు రాష్ట్రాలకు పంపిన జాతీయ ఏకీకృత మార్కెట్ విధానం ప్రకారం గ్రామీణ మార్కెట్లను ఆధునిక వ్యవసాయ కేంద్రాలుగా



మలచాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. దీని లక్ష్యం మార్కెట్లకు మౌలిక వసతులు రైతుల ఆదాయాన్ని పెంచడమేనని చెప్పబడుతున్న ఈ ప్రతిపాదన వెనుక గ్రామీణ ప్రజలజీవన విధానం దెబ్బతీసే కుట్రపూరిత పథకం దాగిఉంది. రైతులు చిన్న వ్యాపారులు, సంతలు ద్వారా తమ ఉత్పత్తి చేసిన పూలు, పాలు,పండ్లు కూరగాయలు ఆకు కూర గ్రామీణ పిండి వంటలు చిరుతిండ్లు చేతి వృత్తి ఆధారిత వస్తువులు గ్రామీణ పట్టణ నగర ప్రాంతంలోని వినియోగదారులకు వారంలో రోజుకు ఒక వీధిలో నేరుగా విక్రయిస్తారు. కానీ నేడు కేంద్ర ప్రభుత్వం ఈ సంతలను ప్రైవేటు రంగంలోకి తీసుకొచ్చి ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం (పిపిపి) మాడల్ ద్వారా కార్పొరేట్ల వశం చేయడానికి పూనుకుంది. ఇందుకు గ్రామీణ మార్కెట్లో మౌలిక వసతులు లేవని ధరల నిర్ధారణ వ్యవస్థ ఏకీకృతంలేదని పేర్కొంది. కానీ ఇదేజరిగితే గ్రామీణ ప్రజల ఆర్థికవ్యవస్థను కార్పొరేట్ ఆధీనంలోకి నెట్టివేయడమేతప్ప మరొకటికాదు. మార్కెట్లోకి కార్పొరేట్ల రంగప్రవేశం వల్ల పెద్దఎత్తున స్థానిక చిన్న వ్యాపారులు రైతులు తమ ఉపాధిని కోల్పోయే ప్రమాదంఉంది. ఇప్పటివరకు సంప్రదాయంగా అడవుల్లో సేకరించిన ఉత్పత్తులను సంతల్లో అమ్మడం ద్వారా గిరిజనులు తమ జీవితాన్ని సాగిస్తున్నారు. అయితే ఇకపై యూజర్ చార్జీలు లైసెన్స్ ఫీజులు భారంతో ఈ గిరిజన సమూహాలు మరింతగా దెబ్బతింటాయి. ఇప్పటికే వినియోగదారులు కార్పొరేట్ సంస్థల కబంధహస్తాల్లో చిక్కి అధిక ధరలకు బలవుతున్నారు. ఈ కార్పొరేట్ వ్యవస్థ గ్రామీణ స్థాయిలోకి చేరితే కోట్లాదిమందికి ఉపాధిపోతుంది. అంతేకాకుండా నిత్యవసర వస్తువుల ధరలు పెరగడం ఈ వస్తువుల ధరలో కార్పొరేట్ కబంధహస్తాల్లో ఉండడం జరుగుతుంది.తద్వారా గిరిజనులు గ్రామీణులస్వయంపోషకత్వం పోతుంది.స్థానిక సంతల ప్రైవేటీకరణ వలన స్థానిక ప్రజల జీవన విధానం దెబ్బతింటుంది. ఈ విధానం వలన స్థానిక అభివృద్ధికన్నా కార్పొరేట్ల ప్రయోజనాలకు ప్రాముఖ్యత ఉంటుంది. గ్రామీణ ప్రజలు ఎదుర్కొంటున్న అసలు సమస్యలైనా అధికధరల నియంత్రణ, సాంకేతిక మద్దతు మధ్యవర్తుల దోపిడీ నివారణవంటి అంశాలను ప్రభుత్వాలు పట్టించుకోవు. గ్రామీణ మార్కెటింగ్ వ్యవస్థలో ధరల నియంత్రణ లేదు. మధ్యవర్తుల దోపిడీ ఎక్కువగా ఉన్నది.దీనిని నివారించేందుకు సాంకేతిక నైపుణ్యాన్ని ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దీనికితోడు గ్రామీణ మార్కెటింగ్ వ్యవస్థనుకార్పొరేట్ల చేతికిస్తే గ్రామీణ జీవితాన్ని అస్తవ్యస్తం చేసినట్లు అవుతుంది. సంతలను అభివృద్ధిచేసి గ్రామీణ ప్రజలహక్కులను కాపాడే దిశగా చర్యలు తీసుకోవాలి. సంతలు కేవలం ఆర్థిక కేంద్రాలు కాదు అవి గ్రామీణ సాంస్కృతిక సామాజిక జీవనానికి చిహ్నాలు. వాటిని కార్పొరేట్ ఆధీనంలోకి తీసుకెళితే ఈ సంప్రదాయాలను కోల్పోవాల్సి వస్తుంది. అందుకే ప్రభుత్వం ఈ విధానాన్ని పునః పరిశీలించి స్థానిక ప్రజల హక్కులను గ్రామీణ జీవితాన్ని కాపాడే దిశగా పనిచేయాలి. ప్రజాస్వామ్యంలో ఆర్థిక విధానాలు కొంతమంది బడా కార్పొరేట్ల లాభాల కోసం కాదు.సమాజంలోని ప్రతి ఒక్కరి సంక్షేమాన్ని పరిరక్షించే బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. ●

# ప్రసంగించకుండానే అసెంబ్లీనుంచి గవర్నర్ వాకౌట్!

## తమిళనాడులో పెరుగుతున్న గవర్నర్ వర్సెస్ స్టాలిన్ సర్కార్ అంతరాలు



**చెన్నై,జనవరి 6:** తమిళనాడు అసెంబ్లీలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సభ్యుల తీరుపై గవర్నర్ ఆగ్రహంతో వాకౌట్ చేసారు. ఉభయ సభలనుద్దేశించి అసెంబ్లీలో గవర్నర్ ఆర్ఎన్ రవి ప్రసంగించకుండానే సభనుంచి వెళ్లిపోయారు. కొత్త సంవత్సరంలో తొలిసారి జరిగిన అసెంబ్లీ సమావేశాలనుద్దేశించి గవర్నర్ ఉభయ సభల నుద్దేశించి ప్రసంగించాల్సి ఉంది. జాతీయ గీతాన్ని అవమానించారని, రాజ్యాంగాన్ని కించ పరిచారని పేర్కొంటూ గవర్నర్ అసెంబ్లీనుంచి వెళ్లిపోయారు. సమావేశాలు ఉదయం 9.29 గంటలకు ప్రారంభం కావాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వ అధికార గీతాన్ని ఆలపించాల్సి ఉంది. వెనువెంటనే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సభ వెల్‌లోకి వచ్చి ఈ అంశాన్ని లేవనెత్తారు. అదే క్రమంలో ఎఐఎడిఎంకె ఎమ్మెల్యేలు కూడా సభలోకి దూసుకువచ్చి నిరసన నినాదాలు చేసారు. అంతే కాకుండా బ్యాడ్జిలు చేతపట్టుకుని నిరసన తెలిపారు. ఈక్రమంలో గవర్నర్ స్పందిస్తూ సభలో తనకు ఎలాంటివి వినిపించడంలేదని, ఈతరుణంలో ఇక్కడ తానుండటం అనవసరమని పేర్కొంటూ అసెంబ్లీ నుంచి 9.32 గంటలకే వెళ్లిపోయారు. గవర్నర్ వెళ్లిపోయిన తర్వాత స్పీకర్ ఎం అప్పావు గవర్నర్ ప్రసంగం తమిళ వెర్షన్‌ను చదివి వినిపించారు. వాస్తవానికి ఈప్రసంగాన్ని రాష్ట్రప్రభుత్వమే రూపొందిస్తుంది. ఆ తర్వాత సభనుంచి ఎఐఎడిఎంకె ఎమ్మెల్యేలు మొత్తం ఒకేసారి వెళ్లిపోయారు. బిజెపి, పిఎంకె, కాంగ్రెస్ సభ్యులు కూడా వేరువేరు అంశాలపై వాకౌట్‌లు చేసారు. భారత రాజ్యాంగం, మన జాతీయ గీతం మరోసారి అవమానానికి గురయ్యాయని జాతీయ గీతాన్ని గౌరవించడం అనేది ప్రథమ కర్తవ్యమని రాజ్యాంగాన్ని సైతం గౌరవించాల్సిందేనని రాజ్‌భవన్ ప్రకటన విడుదలచేసింది. గవర్నర్ వచ్చిన వెంటనే తమిళ గీతాన్ని మాత్రమే ఆలపించారని ముందు జాతీయ గీతం ఆలపించాల్సి ఉండగా తమిళగీతం ఆలపించారని అన్నారు. ముఖ్యమంత్రి ఎంకెస్టాలిన్, స్పీకర్ అప్పావులు జాతీయ గీతం ఆలపించేటట్లు చూడాలనికోరారు. వారి తిరస్కరణతోనే గవర్నర్ సభనుంచి తీవ్ర ఆందోళనతో వాకౌట్ చేసినట్లు తెలుస్తోంది. తమిళనాడు అసెంబ్లీలోని నిబంధనలప్రకారం రాష్ట్ర ప్రభుత్వ అధికారిక గీతాన్ని ముందు ఆలపించి సభను ప్రారంభిస్తారు. అసెంబ్లీ ముగిసేరోజున జాతీయ గీతం ఆలపించడం సాంప్రదాయంగా వస్తోంది. అయితే ఈ సంఘటన గవర్నర్, తమిళనాడు ప్రభుత్వానికి మధ్య ఉన్న అంతరాలను మరింతగా పెంచిందని పార్టీల నాయకులు పేర్కొంటున్నారు.స్పీకర్ అప్పావు గవర్నర్ ప్రసంగాన్ని చదివిన తర్వాత జలవనరుల మంత్రి దురైమురుగన్ కొన్ని అంశాలను సభలో వివరించారు. కొన్ని రాష్ట్రాల్లో అయితే గవర్నర్‌ప్రసంగం కూడా ఉండదని అయినా తాము గవర్నర్ సాంప్రదాయాన్ని కొనసాగించామని అన్నారు. 2023 జనవరి 9నాటి సంఘటనలను దురైమురుగన్ గుర్తుచేస్తూ గవర్నర్ ఆమోదించిన ప్రసంగంనుంచి కాకుండా కొన్ని భాగాలను చదవకుండా ప్రసంగించారని గుర్తుచేసారు. ఈ ఏడాది కూడా గవర్నర్ ప్రసంగించకుండానే సభనుంచి వెళ్లిపోయారని గుర్తుచేసారు. గవర్నర్ చర్యలను మంత్రి దురైమురుగన్ ఖండించారు. గత ఏడాది పూర్తి వివరణ ఇచ్చిన తర్వాత కూడా గవర్నర్ మళ్లీ అదే అంశాన్ని ప్రస్తావిస్తూ ప్రసంగించేందుకు నిరాకరించారని అన్నారు. కేవలం గవర్నర్ ఆమోదించిన ప్రసంగాన్ని మాత్రమే సభలో చదివేలా తీర్మానించాలంటూ సభలో దురైమురుగన్ తీర్మానాన్ని కూడా ప్రవేశపెట్టారు. ఈ తీర్మానం మూజువాణి ఓటుతో ఆమోదం పొందింది.



## బిదూరి వ్యాఖ్యలపై కన్నీరు పెట్టిన సిఎం అతిశి

**న్యూఢిల్లీ, జనవరి 6:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి అతిశి నియోజకవర్గం కల్కాజీ నుంచి పోటీచేస్తున్న బిజెపి అభ్యర్థి రమేష్ బిదూరి చేసిన వ్యాఖ్యలపై ఆప్ ముఖ్యమంత్రి అతిశి మొర్లేనా కన్నీటి పర్యంతమయ్యారు. బిజెపినేతల కుటిల రాజకీయాలు ఏస్థాయిలో ఉన్నాయో తెలుస్తోందన్నారు. గడచిన పదేళ్లుగా ఎంపిగా కొనసాగిన రమేష్ కల్కాజి నియోజకవర్గానికి ఏంచేసాడో చెప్పాలని ఆమె డిమాండ్ చేసారు. ఆయన చేపట్టిన పనులను చూపించి ఓట్లు అడగాలని నా తండ్రిని దూషించి ఓట్లు లబ్ధిపొందాలనుకోవడం భ్రమ మాత్రమే మేనన్నారు. రమేష్ వ్యాఖ్యలపై స్పందించిన అతిశి మహిళలపట్ల బిజెపినేతల వైఖరి ఏమిటో తెలియజేస్తోందన్నారు. రమేష్ బిదూరి తన ప్రచారంలో అతిశి తన ఇంటిపేరును మర్లేనా నుంచి సింగ్‌కు మార్చేసుకుందని ఎద్దేవా చేసారు. కొంతకాలం క్రితమే తన ఇంటిపేరును అతిశి వదులుకున్నారు. ఈ మర్లేనా తన ఇంటిపేరును సింగ్‌గా మార్చుకుని ఆ తర్వాత మళ్లీ మార్చేసుకుందని అన్నారు. కేజ్రీవాల్ అయితే కాంగ్రెస్‌తో వెళ్లే ప్రసక్తిలేదని తన పిల్లలమీద ప్రమాణంచేసాడని, మరోపక్క మర్లేనా తండ్రులను మార్చేస్తోందని, గతంలో ఆమె మర్లేనాగా ఉందని, ఇపుడు ఆమె సింగ్ అయిందని ఇదీ వారి వ్యక్తిత్వం అని రమేష్ బిదూరి విమర్శలు చేసారు. అంతేకాకుండా అతిశి మర్లేనా కుటుంబం అఫ్జల్‌గురుకు విధించిన మరణశిక్షపై క్షమాభిక్ష ప్రసాదించాలని పిటిషన్ వేసారని, అనేక మంది భారతీయ సైనికుల మృతికి కారణమైన ఉగ్రవాదికి క్షమాభిక్ష పెట్టాలని కోరిన వ్యక్తుల కుటుంబ ప్రతినిధి నేడు ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఉన్నారన్నారు. ఢిల్లీప్రజలు ఇపుడు ఎవరికి ఓటు వేయాలో వారే నిర్ణయించుకోవాలన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసారు. తనను గెలిపిస్తే నియోజకవర్గంలో రోడ్లను ప్రియాంక గాంధీ బుగ్గల్లా మెరిపిస్తానని చెప్పారు. అంతేకాకుండా తానుచేసిన వ్యాఖ్యలను సమర్థించుకుంటూ గతంలో లాలూప్రసాద్ యాదవ్ హేమమాలిని నుద్దేశించి చేయలేదా అంటూ ఎదురు ప్రశ్నలు వేసారు. ఎవరైనా తన వ్యాఖ్యలకు నొచ్చుకుని ఉంటే విచారం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. రమేష్ బిదూరి వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం యువజన కాంగ్రెస్ కార్య కర్తలు పెద్ద సంఖ్యలో బిదూరి నివాసం వద్దకు చేరి నిరసన ప్రదర్శన చేసారు. బిదూరి నేమ్‌ప్లేట్‌పై నల్లట రంగును పోసారు. ప్లకార్డులతో పెద్ద పెట్టున నిరసన నినాదాలు చేసారు.

గతంలో బిఎస్‌పి ఎంపి డానిష్ ఆలీపైనా ఇదే విధంగా వ్యాఖ్యలు చేసి వివాదాస్పదుడయ్యారు. ఒక పార్లమెంటు సభ్యుడికి ఈ వైఖరి తగదని అన్ని పార్టీలనుంచి భారీ విమర్శలు వచ్చాయి.

# పిల్లల్ని హత్యచేసి దంపతుల ఆత్మహత్య

## బెంగళూరులో ఐటి భార్యాభర్తల విషాద ఉదంతం



**బెంగళూరు, జనవరి 6:** ఐటి హబ్‌లో పని చేస్తున్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ దంపతులు తమ ఇద్దరు పిల్లలను చంపి ఆ తర్వాత వారుసైతం ఆత్మహత్యచేసుకున్న దారుణ సంఘటన నగరంలో వెలుగులోకి వచ్చింది. సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌పరిధిలో ఈసంఘటన జరిగింది. 38 ఏళ్ల అనూప్‌సాఫ్ట్‌వేర్ నిపుణుడుగా పనిచేస్తున్నారు. యుపికి చెందిన అనూప్ తన 35 ఏళ్ల రాఖీ ఇద్దరు పిల్లలు అనుప్రియ, ప్రియాంశలతో బెంగలూరులోనే ఉంటున్నారు. ఏంజరిగిందో ఏమోకానీ మొత్తం కుటుంబం అంతరించిపోయినట్లు తెలుస్తోంది. ఇంటికి వచ్చే పనిమనిషి ఈ ఉదంతంచూసి పోలీసులకు సమాచారం ఇచ్చింది. వారి పెద్దకుమార్తె అనుప్రియ దివ్యాంగురాలు కావడంతో వారికి ప్రత్యేక అవసరాలు తీర్చాల్సి వస్తోంది. ఒకప్రైవేటు కంపెనీలో అనూప్ సాఫ్ట్‌వేర్ కన్సల్టెంట్‌గాపనిచేస్తున్నాడు. శనివారం రాత్రి వరకూ అన్ని పరిస్థితులు సజావుగానే ఉన్నాయని, దంపతులిద్దరూ సంతోషంగానే ఉన్నారని పనిమనిషి చెప్పింది. ఆత్మహత్యలు రెండూ కూడా సోమవారం ఉదయం ఇంటి పనికోసం వచ్చిన పనిమనిషి తలుపులు తట్టినా స్పందన రాకపోవడంతో పోలీసులకు సమాచారం ఇచ్చింది. కుమార్తె పరిస్థితికి వారు తీవ్ర ఆందోళన మానసిక వత్తిడికి గురయి ఈనిర్ణయానికి వచ్చారని భావిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ముందు వారి పిల్లలకు విషం ఇచ్చి ఆ తర్వాత వారిద్దరూ కూడా ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ కుటుంబానికి ముగ్గురు పనిమనుషులున్నారు. అనూప్ వారిని సోమవారం ఉదయాన్నే రావాలని కూడా కోరారు. పాండిచ్చేరికి వెళ్లాలని త్వరగా రావాలని చెప్పినట్లు సమాచారం. సిబ్బంది వారి ప్రయాణంకోసం ప్యాకింగ్ కూడా చేసారు. ముగ్గురిలో ఇద్దరిని వంటకోసం ఏర్పాటు చేసుకోగా మరొకరిని పిల్లల బాగోగులకోసం నియమించారు. ప్రతి ఒక్కరికీ 15వేల వంతున జీతాలు చెల్లిస్తున్నారు. వారి కుటుంబం ఆర్థికంగా ఎంతోమెరుగ్గా ఉండటంతో ఎలాంటి ఆర్థిక బాధలు కూడా లేవు. గత ఏడాది ఆగస్టులో కూడా ఇలాంటి సంఘటనే జరిగింది. 31 ఏళ్ల సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ తన భార్యనుఇద్దరు కుమార్తెలను చంపివేసి తానుసైతం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కడుగోడి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. మృతిచెందిన టెక్కీని వీరార్జున విజయ్‌గా గుర్తించారు. ఆతడు ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చాడు. తన భార్య హైమావతిని ఇద్దరు పసికందులను చంపి తాను ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇదే బెంగళూరులో మరొక 24 ఏళ్ల టెక్కీ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. హీలియం గ్యాస్‌ను పీల్చి ఆత్మహత్యచేసుకున్నట్లు తేలింది. ఎక్కువగా బెంగళూరు ఐటి హబ్‌లోనే ఈ ఆత్మహత్యలు వెలుగులోకి వస్తున్నాయి. మానసిక ఒత్తిడి, ఆర్థికబాధలు కొంత అయినప్పటికీ ఉద్రేకపూరితమైన నిర్ణయాలతో ఆత్మహత్యలు చేసుకుంటున్నట్లు పోలీసులు భావిస్తున్నారు.



## ముస్సోరిలో ముఖ్యమంత్రి సతీసమేతంగా పర్యటన!

**డెహ్రాడూన్, జనవరి 6:** పర్యాటకరాష్ట్రంగా భాసిల్లుతున్న ఉత్తరాఖండ్‌లో వివిధ ప్రాంతాలనుంచి వస్తున్న పర్యాటకులకు అందుతున్న సౌకర్యాలగురించి వాకబుచేసి వారికి అనుగుణంగా వసతులు తీర్చిదిద్దే లక్ష్యంతో ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కరసింగ్ ధామి స్వయంగా రంగంలోకి దిగారు. ఇందుకోసం సకుటుంబసపరివారంగా ఆయన ఉత్తరాఖండ్‌లోని ముస్సోరీలోని అనేక ప్రాంతాలను పర్యటించారు. భార్యగీత, కుమారులు దివాకర్,ప్రభాకర్‌లతో కలిసి ఆయన ఝూరిపాని వద్దకు కాలినడకన వెళ్లి మొత్తంపరిస్థితులను పరిశీలించారు. క్షేత్రస్థాయి పరిస్థితులు తెలుసుకోవడం ముందు మనకు ఎంతో అవసరమని అందువల్లనే పర్యాటకులు, పాదచారులకు ఎదురవుతున్న సమస్యలను తెలుసుకునేందుకే తాము ఈ పర్యటన చేస్తున్నట్లు సీఎం ధామి వెల్లడించారు. అంతేకాకుండా సమాచార శాఖ డైరెక్టర్‌జనరల్ బన్సీదర్‌తివారిని కూడా తక్షణ చర్యలుచేపట్టాలని ఆదేశించారు. ప్రకృతిసుందరప్రాంతం కావడంతో ఉత్తరాఖండ్‌కు పర్యాటకుల తాకిడి ఎక్కువగానే ఉంటుంది. అక్కడి నివాసితులతోపాటు పర్యాటకుల సమస్యలను కూడా తెలుసుకుని అందుకు అనుగుణంగా చర్యలు తీసుకునేందుకు ముఖ్యమంత్రి పర్యటన దోహదంచేసిందని సమాచార శాఖ డైరెక్టర్‌జనరల్ తెలిపారు. అంతేకాకుండా ముస్సోరి పర్యటనలోనే సీఎం ధామి అక్కడకు వస్తున్నపర్యాటకులతో స్వయంగా ముచ్చటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నేను పుష్కరసింగ్‌ధామి అని ఈ రాష్ట్రప్రజలకు ముఖ్యసేవకుడినని పరిచయం చేసుకున్నారు. ఈప్రకృతి సౌందర్యాలను పర్యాటకులకు మరింతచేరువచేసేవిదంగా ముస్సోరి డెహ్రాడూన్ అభివృద్ధి ప్రాధికారసంస్థ చర్యలుతీసుకోవాలని ఆదేశించారు. ట్రెక్కింగ్ మార్గం కూడా ఆధునీకరించాలని ఆదేశించారు. ప్రాథమిక సౌకర్యాలయిన సీటింగ్ ప్రాంతాలు, ఆహారం, శీతలపానీయలు, రెస్ట్‌రూమ్‌లు వంటివికూడా ఏర్పాటుచేయాలని ఉన్నవాటిని ఆధునీకరించాలని కోరారు. దేశవిదేశాలనుంచి వచ్చే పర్యాటకులకు అనువైన వాతావరణం కల్పించాలని ఆయన కోరారు.

## తూర్పు సముద్రంలోకి ఉత్తర కొరియా క్షిపణుల ప్రయోగం



**సియోల్, జనవరి 6:** ఉభయ కొరియా దేశాల మధ్య కొనసాగుతున్న ఉద్రికత్తలతో వారి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. దీనికితోడు ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ తన చర్యలతో దక్షణ కొరియాను కవ్విస్తున్నారు. ప్రస్తుతం దక్షిణ కొరియాలో రాజకీయ గందరగోళం నెలకొన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అక్కడి పరిస్థితులు తెలుసుకోవడానికి అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ దక్షిణ కొరియాలో పర్యటిస్తున్నారు. ఈ సమయంలో ఉత్తర కొరియా తూర్పు సముద్రంలోకి బాలిస్టిక్ క్షిపణులు ప్రయోగించినట్లు దక్షిణ కొరియా పేర్కొంది.

2025లోనూ ఉత్తర కొరియా ఆయుధ పరీక్షలను కొనసాగిస్తోందని ద సౌత్ జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ తెలిపారు. అయితే ఎన్ని క్షిపణులు ప్రయోగించింది, అవి ఎంత దూరం వెళ్లింది మాత్రం స్పష్టంగా వెల్లడించలేదు. దేశంలో తలెత్తిన రాజకీయ సంక్షోభం, ఉత్తర కొరియా నుంచి అణుముప్పు, ఇతర అంశాలపై ఆంటోని బ్లింకెన్‌తో దక్షిణ కొరియా చర్చిస్తున్న సమయంలో క్షిపణి ప్రయోగాలు జరగడం గమనార్హం. ఈ ప్రయోగాలను జపాన్ కూడా ధ్రువీకరించింది.

ఉభయ కొరియా దేశాల మధ్య ఎన్నో యేళ్లుగా ఉద్రికత్తలు కొనసాగుతున్నాయి. గతేడాది బాలిస్టిక్ క్షిపణుల ప్రయోగం, వరుసగా పాంగ్యాంగ్ క్షిపణి పరీక్షలు చేయడం, చెత్త బెలూన్లు పంపడం వంటి కిమ్ కవ్వింపు చర్యలతో రెండు కొరియా దేశాల మధ్య సంబంధాలు పూర్తిగా దిగజారాయి.

## బంగ్లాదేశ్ మాజీ పిఎం హసీనాపై రెండో అరెస్టు వారెంట్



**ఢాకా, జనవరి 6:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాపై ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రెబ్యునల్ (ఐసిటి) సోమవారం మరో వారెంట్ జారీ చేసింది. ఆమెతోపాటు మరో 12 మంది పేర్లను కూడా దీనిలో చేర్చింది. దేశంలో పలువురి అదృశ్యాలు, హత్యలకు సంబంధించి ఈ వారెంట్ జారీ అయింది. వారిని కోర్టు ఎదుట ప్రవేశపెట్టడానికి ఫిబ్రవరి 12వ తేదీ వరకు గడువు విధించింది. హసీనా రక్షణ సలహాదారు మేజర్ జనరల్ (రిటైర్డ్) తారిక్ అహ్మద్ సిద్ధిఖీ, మాజీ ఐజి జెనజీర్ అహ్మద్, మాజీ నేషనల్ టెలికమ్యూనికేషన్ మానిటరింగ్ సెంటర్ డిజి జియావుల్ అహ్సాన్ వీరిలో ఉన్నారు. హసీనా భారత్‌కు వెళ్లిపోయిన నాటి నుంచి ఆమెపై జారీ అయిన రెండో వారెంట్ ఇది. తాజాగా వారెంట్ జారీ చేసిన ఐసిటి తర్వాత ఇంటర్‌పోల్ సాయం కూడా కోరింది. హసీనాపై తొలి వారెంట్ గతేడాది అక్టోబరులో జారీ అయింది. దీనిలో ఆమెతోపాటు 45 మందిని నిందితులుగా చేర్చారు. నాడు నవంబరు 18 నాటికి తమ ఎదుట హాజరుపర్చాలని ఆదేశాలు జారీ చేశారు. కానీ, అవి అమలు కాలేదు.

విద్యార్థి ఉద్యమం ముగిసిన తర్వాత కొత్తగా ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వం ఓ హామీ ఇచ్చింది. ఉద్యమంలో ఆందోళనకారుల ప్రాణాలు తీసిన వారిని ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రెబ్యునల్ ఎదుట హాజరుపరుస్తామని పేర్కొంది హసీనా దేశం వీడిన తర్వాత హింస చెలరేగడంతో బంగ్లాదేశ్‌లో దాదాపు 230 మంది ప్రాణాలు కోల్పోయారు. జూలై మధ్యలో విద్యార్థి ఉద్యమం ప్రారంభం నుంచి చూస్తే దాదాపు 600 మంది ప్రాణాలు కోల్పోయారు.

# ప్రశాంత్‌కిశోర్ దీక్ష భగ్నం

### అంబులెన్స్‌లో తరలించిన పోలీసులు
### బెయిల్ బాండ్ తిరస్కరించిన పీకే
### 14రోజులు జ్యుడిషియల్ కస్టడీకి తరలింపు



**పాట్నా, జనవరి 6:** బీహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షను రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ జన్‌సురాజ్‌పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్‌కిశోర్ ఆమరణ నిరాహారదీక్షను పోలీసులు భగ్నంచేసారు. ఆయన్ను సోమవారం తెల్లవారుజామున నాలుగు గంటలకు పాట్నా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే పాట్నాలోని గాంధీ మైదాన్‌నుంచి పీకేను బలవంతంగా అంబులెన్స్‌లో ఎక్కించి ఎయిమ్స్‌కు తరలించారు. కాగా దీక్షాశిబిరం నుంచి ప్రశాంత్‌కిశోర్‌ను నిరాహారదీక్ష స్థలంనుంచి వెళ్లేందుకు నిరాకరించడంతో బలవంతంగా తరలిస్తుండగా ఆతని మద్దతుదారులు అడ్డుకునేప్రయత్నం చేసారు. వారు వందేమాతరం నినాదాలు చేస్తుండగానే ప్రశాంత్‌కిశోర్‌ను పాట్నా పోలీసులు తీసుకెళ్లారు. అంతకుముందు ప్రశాంత్‌కిశోర్ సహా ఆతని 150 మంది మద్దతుదారులపై పాట్నాపోలీసులు ఎఫ్ఐఆర్ నమోదుచేసారు. చట్టవిరుద్ధమైన ఆందోళనగా చెప్పారు. పాట్నా హైకోర్టు ఆదేశాల ప్రకారం గర్దానిబాగ్‌లోని నిర్దేశిత స్థలంలో కాకుండా వేరే ప్రదేశంలో ధర్నాను అనుమతించకూడదని తేల్చిచెప్పింది. కానీ ప్రశాంత్‌కిశోర్ గాంధీ మైదాన్‌లో నిరసనకు దిగడంతో అరెస్టు చేయాలని ఆదేశాలు జారీచేసింది. పాట్నా రూరల్‌పోలీస్ స్టేషన్‌కు ప్రశాంత్‌కిశోర్‌ను తరలించారు. అక్కడినుంచి ఎస్కార్టుగా ఆయన్ను చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు. కిశోర్‌కు బెయిల్ మంజూరుచేసిన మేజిస్ట్రేట్ మళ్లీ ఇలాంటివి పునరావృతం కాకూడదని హెచ్చరించారు. అంతేకాకుండా 25 వేల రూపాయలు పూచీకత్తు సమర్పించాలని ఆదేశించారు. అయితే ప్రశాంత్‌కిశోర్ బెయిల్ బాండ్‌ను తిరస్కరించారు. దీనితో ఆయన్ను 14 రోజుల జ్యుడిషియల్ కస్టడీకి తరలించారు. న్యాయమూర్తి ఆదేశాలతో పాట్నా పోలీసులు కిశోర్‌ను నగరంలోని బ్యూర్ సెంట్రల్ జైలుకు తరలించారు.

కాగా డిసెంబరు 13న బిపిఎస్‌సి నిర్వహించిన ప్రిలిమినరీ పోటీపరీక్షను రద్దు చేయాలనే డిమాండ్‌తో అభ్యర్థులు గత 20 రోజులుగా ఆందోళన చేస్తున్నారు. వారికి మద్దతుగా జన్‌సురాజ్ చీఫ్ పికే జనవరి2వ తేదీ నుంచి ఆమరణ దీక్షచేపట్టారు. నిషేధిత ఉత్తర్వులను ప్రశాంత్‌కిశోర్ ఉల్లంగించారని ఆయనపై పోలీసులు కేసులునమోదుచేసారు. పదేపదే జిల్లాయంత్రాంగం విజ్ఞప్తిచేసినా ఆమరణదీక్షకు ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా ప్రారంభించారని అధికారులు వెల్లడించారు. అలాగే కోర్టు వద్ద మీడియాతో మాట్లాడుతూ జైలు ఆవరణలో కూడా తాను నిరాహారదీక్షను కొనసాగిస్తానని, ఆతర్వాతపరిస్థితులకు తాను భయపడనని పికే అన్నారు. నా ఆందోళన శాంతియుతంగా జరుగుతోందని, నేనేమీ తప్పులు చేయలేదని శాంతియుత ధర్నాలు, నిరవధిక దీక్షలుచేయడం అనేది మా హక్కని ఆయన అన్నారు. పోలీసుల వైఖరి అనుచితంగా ఉందని, మెడికల్ చకప్‌కు తాను నిరాకరించానని, కోర్టుకువెళ్లేముందు ఫతుహా కమ్యూనిటీ ఆసుపత్రిలో తనకు వైద్యపరీక్షలు చేయాలనిచూసారన్నారు. బిపిఎస్‌సి పరీక్షలు రద్దుచేసేంతవరకూ తాను ఆందోళన కొనసాగిస్తానని అన్నారు. బీహార్‌లోని ఎన్డీయే ప్రభుత్వంపైనే మాపోరాటం అంతా అని ఆయన అన్నారు. కాగా 4.83 లక్షలమంది అభ్యర్థులు 70వ కంబైన్డ్ పోటీపరీక్షకు హాజరయ్యారు. బీహార్ వ్యాప్తంగా 922 కేంద్రాల్లో ఈపరీక్షనిర్వహించారు. అభ్యర్థులు మాత్రం ఈపరీక్షను రద్దు చేయాలని, ప్రశ్నాపత్రం లీక్‌చేసారని, అనేక అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ ఆందోళన కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే.

### ఇతర దేశాల రాజకీయాల్లో ఎలాన్ మస్క్ జోక్యం


## నార్వే ప్రధానమంత్రి జోనాస్ తీవ్ర ఆక్షేపణ



**ఓస్లో, జనవరి 6:** ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ వివిధ దేశాల రాజకీయాల గురించి తన అభిప్రాయాలు తెలియజేస్తుంటారు. ఇటీవల జరిగిన అమెరికా ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయంతో కీలక పాత్ర పోషించారు. తాజాగా బ్రిటన్ రాజకీయాల వైపు దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో నార్వే ప్రధాని జోనాస్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'ప్రపంచ కుబేరుడు, ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ అమెరికా బయటి దేశాల రాజకీయాల్లో జోక్యం చేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది. తన సామాజిక మాధ్యమాన్ని విస్తృతంగా వినియోగించుకునే సౌలభ్యం మస్క్‌కు ఉంది. ఆయన దగ్గర ఆర్థిక వనరులు భారీ స్థాయిలో ఉన్నాయి. అలాంటి వ్యక్తి ఇతర దేశాల అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోవడం మంచి పరిణామం కాదు' అని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. నార్వే రాజకీయాల్లో మస్క్ జోక్యం చేసుకునే పరిస్థితి ఉంటే.. అన్ని పక్షాలకు చెందిన నాయకులంతా కలిసికట్టుగా ఆయన ప్రయత్నాలకు దూరంగా ఉండాలన్నారు. ఇటీవల కాలంలో మస్క్ బ్రిటన్ రాజకీయాల గురించి ఎక్కువగా స్పందిస్తున్నారు. అక్కడి ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ విపక్షం రీఫామ్ యుకెకు మద్దతు తెలుపుతున్నారు. ఆ పార్టీకి భారీగా విరాళం ఇచ్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఆ పార్టీ నేతగా ఎవరు ఉండాలో కూడా తాజాగా మస్క్ పోస్టు పెట్టారు. రిఫామ్‌యుకెను నడిపించే సామర్థ్యం లేనందున నైజెల్ ఫరేజ్ ఆ పదవి నుంచి దిగిపోవాలని, జైలులో ఉన్న బ్రిటిష్ ఆందోళనకారుడు టామీ రాబిన్‌సన్‌కు తాను మద్దతు ఇస్తున్నట్లు పేర్కొన్నాడు.

## రాజీనామా దిశగా ట్రూడో!

### సొంతపార్టీలోనే పెరుగుతున్న అసమ్మతి



**టొరంటో, జనవరి 6:** కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడోపై దేశవ్యాప్తంగా ప్రజల్లో వ్యతిరేకత పెరిగిపోవడంతో లిబరల్‌పార్టీ ఎన్నికల్లో గెలిచే అవకాశాలు గణనీయంగా తగ్గిపోయాయి. దీనితో పార్టీ అద్యక్షపదవికి రాజీనామాచేయాలని జస్టిన్ ట్రూడో భావిస్తున్నారని ఆదేశ అంతర్జాతీయ పత్రికలు విశ్లేషిస్తున్నాయి. ఇప్పటికే కన్సర్వేటివ్‌పార్టీ నేత పియర్రె పెయిలీవ్రే ప్రజాభిప్రాయ సర్వేల్లోట్రూడో కంటే చాలా ముందున్న సంగతి తెలిసిందే. ఇక పార్టీ పదవికి ట్రూడో తన రాజీనామాను ఎప్పుడు ప్రకటిస్తారనే అంశం కచ్చితంగా తెలియదని లిబరల్ నేతలు చెపుతున్నారు. పార్టీ కాకస్ మీటింగ్‌కు ముందే ఈప్రకటన రావచ్చన్న బలమైన అంచనాలున్నాయి. అయితేప్రధాని పదవికి రాజీనామాచేస్తారా లేదా కొత్తనేత ఎంపిక జరిగేవరకూ కొనసాగుతారా అనేది స్పష్టం కావడం లేదు. కొందరు నాయకులు కూడా ట్రూడోతో భేటీ అయ్యారు. తాను పార్టీకి రాజీనామా చేయకపోతే ఎంపీలే కాకస్ మీటింగ్‌లో తనను సాగనంపే అవకాశం ఉందని ఆయన బలంగా నమ్ముతున్నారు.

### పాక్‌లో బెలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ ఆత్మాహుతి దాడి

# 47 మంది మృతి



**బెలూచిస్థాన్, జనవరి 6:** పాకిస్థాన్ సైన్యంపై బలోచ్ లిబరేషన్ ఆర్మీ భారీ ఆత్మాహుతి దాడికి పాల్పడింది. ఈ ఘటనలోనలుగురు సైనికులే మరణించారని ఇస్లామాబాద్‌చెపుతుంటే బిఎల్యే మాత్రం 47 మంది సైనికులను మట్టుబెట్టామని ప్రకటించింది. మరో 30 మంది తీవ్రంగా గాయపడినట్లు వెల్లడించింది. ఇప్పటికే ఈ దాడికి సంబంధించిన విడియోలు, చిత్రాలు ఇంటర్నెట్‌లో వైరల్ అయ్యాయి. బలోచిస్తాన్‌లోని తుర్బత్‌వద్ద నుంచి పాక్‌సైనిక కాన్వాయ్ బిఎల్యేలోని మాజిద్‌బ్రిగేడ్‌కు చెందిన ఆత్మాహుతి దళ యూనిట్ నిర్వహించినట్లుప్రకటించింది. బిఎల్యేప్రతినిది జైనాద్ బోలచ్ మాట్లాడుతూ బెహ్మన్ ఏరియా తుర్బత్‌కు 8 కిలోమీటర్ల దూరంలో సాయంత్రం 5.45 గంటలకు ఈ దాడి జరిగిందని వెల్లడించారు. ఐదు బస్సులతోపాటు ఏడు సైనిక వాహనాలతో వస్తున్న కాన్వాయ్‌పై దాడిచేసినట్లు జైనాద్ వెల్లడించారు. ఈ వాహనాలు కరాచీనుంచి తుర్బత్‌లోని ఫ్రాంటియర్‌కోర్ ప్రధాన కార్యాలయానికి వెళుతున్నాయని చెప్పారు. సైన్యంలోని వివిధ విభాగాలయిన ఎంఐ 309, ఎఫ్‌సి 117, ఎఫ్‌సి ఎస్ఐయు ఎఫ్‌సి 326 వింగ్, ఎఫ్‌సి 81 వింగ్, రిటైర్డ్ ఆర్మీ కెప్టెన్‌ప్రస్తుతపోలీస్ అదికారి జోహైబ్ మొహసిన్‌లు ఉన్నారు.ఈ దాడిలో బస్సు పూర్తిగా ధ్వంసం అయింది. ఇతర వాహనాలుకూడా పాక్షికంగా దెబ్బతిన్నట్లు వెల్లడించింది. ఒక సైనిక వాహనం కూడా పూర్తిగా దెబ్బతిన్నట్లు తెలిపింది. ఇక తమ ఇంటెలిజెన్స్ వింగ్ అయిన జిరాబ్ సమన్వయంచేయడంతో ఈ దాడిచేయగలిగామన్నారు. తమ దళానికి చెందిన బహర్ అలీ ఈ ఆత్మాహుతి దాడిచేసినట్లు ప్రకటించారు. ఆతడు 2017లో బిఎల్యేలో చేరగా 2022నుంచి మాజిద్ బ్రిగేడ్‌కోసం పనిచేస్తున్నట్లు వెల్లడించింది. స్థానిక రవాణాచేసే వ్యాపారులు పాక్‌సైన్యానికి ఎలాంటి వాహనాలు అందించినా వాటిని దహనంచేస్తామని ప్రకటించారు. తాముప ఆక్‌సైన్యం ప్రభుత్వ ఏజెంట్లకు బలోచిస్తాన్ హైవేలను రక్షణేలేకుండా మార్చేస్తామని చెప్పారు.

## ఇరు రాష్ట్రాల సరిహద్దు వివాదంలో మృతదేహం

**న్యూఢిల్లీ, జనవరి 6:** పోలీసుల నిర్వాకం వల్ల రోడ్డు ప్రమాదంలో మరణించిన వ్యక్తి మృతదేహం కొన్ని గంటలపాటు రోడ్డుపైనే ఉన్న హృదయవిదారక ఘటన ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ సరిహద్దు ప్రాంతంలో చోటు చేసుకుంది. అధికారులు తెలిపిన ప్రకారం రాహుల్ అహిర్వార్ అనే వ్యక్తి ఉపాధికోసం ఢిల్లీకి బయలుదేరి వెళుతుండగా మధ్యప్రదేశ్‌లోని హర్పాల్‌పూర్ పోలీసుస్టేషన్ పరిధిలో ఓ వాహనం ఢీకొని చనిపోయాడు. దీన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి వచ్చిన ఉత్తరప్రదేశ్ పోలీసులు ప్రమాదాన్ని పరిశీలించి ఇది మధ్యప్రదేశ్ పరిధిలోకి వస్తుందని చెప్పి అక్కడి నుంచి వెళ్లిపోయారు. ప్రమాదం జరిగిన ప్రాంతం ఉత్తరప్రదేశ్‌లోని మహోబ్‌కాంత్ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుందని మధ్యప్రదేశ్ పోలీసులు కూడా అక్కడి నుంచి వెళ్లిపోయారు. పోలీసుల తీరుతో ఆగ్రహించిన స్థానికులు రోడ్డుని దిగ్బంధించి ఆందోళన చేపట్టారు. పోలీసులపై ఉన్నతాధికారులు కఠిన చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎట్టకేలకు నాలుగు గంటల తర్వాత ఘటనా స్థలానికి తిరిగి వచ్చిన మధ్యప్రదేశ్ పోలీసులు మృతదేహాన్ని శవపరీక్షకు తరలించారు.

# సమర్థవంతంగా శాప్ విధులు ప్రణాళికాబద్ధంగా క్రీడల అభివృద్ధి

## శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు



క్రీడాశాఖాధికారులతో శాప్ చైర్మన్ సమావేశం

**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** సమర్థవంతంగా శాప్ విధులు నిర్వహిసూన్త ప్రణాళికాబద్ధంగా క్రీడల అభివృద్ధి చేస్తామని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు స్పష్టం చేసారు. సోమవారం శాప్ కార్యాలయంలోని ఆయన ఛాంబర్లో శాప్ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రవినాయుడు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా శాప్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రీడాభివృద్ధి పనులను వేగవంతం చేయాలన్నారు. ఆయా జిల్లాల్లో శాప్, ఖేలో ఇండియా, కేంద్రప్రభుత్వ నిధులతో చేపడుతున్న మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియాలు, క్రీడావికాస కేంద్రాలు, స్పోర్ట్స్ ఎరీనాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. క్రీడాభివృద్ధి పనులకు సంబంధించి పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి నివేదించాలన్నారు. డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీలపై దృష్టి సారించాలని, ఆయా జిల్లాల్లో జరుగుతున్న పనుల విషయంలో జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నేషనల్స్, ఖేలో ఇండియా గేమ్స్, ఏషియన్ గేమ్స్ నిర్వహించే విధంగా ఆయా జిల్లాల్లో అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో నిర్మాణాలను చేపడుతున్నామన్నారు. క్రీడాకారులకు మెరుగైన వసతులు కల్పించడం మనందరి బాధ్యతని గుర్తు చేశారు. ఏపీని క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడం, అంతర్జాతీయస్థాయి క్రీడాకారులను తయారు చేయడమే సీఎం చంద్రబాబునాయుడు గారి ఆశయమన్నారు. సీఎం ఆశయాలకు అనుగుణంగా సమష్టి కృషితో పనిచేయాలని ఆయన సూచించారు. క్రీడాకారుల భవిష్యత్తే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని, దానికి అనుగుణంగా క్రీడా సంఘాలు, శాప్ అధికార యంత్రాంగం సమన్వయం చేసుకుని క్రీడాకారులకు అన్ని విధాలుగా తోడ్పాటునందించాలన్నారు.

# పుస్తకం పఠనం ద్వారా సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం సిద్ధిస్తుంది

## మంత్రి కందుల దుర్గేష్





పుస్తక ప్రియుల పాదయాత్రలో మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** పుస్తక పఠనం ద్వారా సంపూర్ణ విజ్ఞానం వస్తుందని, సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం సిద్ధిస్తుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. గత అయిదురోజులుగా విజయవాడ ఇందిరా గాంధీ స్టేడియంలో నిర్వహిస్తోన్న 35వ పుస్తక మహోత్సవాన్ని సోమవారం మంత్రి దుర్గేష్ సందర్శించారు. ఈ సందర్భంగా చెరుకూరి రామోజీరావు పేరుతో ఏర్పాటు చేసిన సాహిత్య వేదికపై పుస్తకంతో తనకున్న అనుభవాలను పంచుకున్నారు. అంతకుముందు సిద్ధార్థ కళాశాల ప్రాంగణం నుండి ఇందిరాగాంధీ స్టేడియం వరకు కొనసాగిన పుస్తక ప్రియుల పాదయాత్రలో మంత్రి దుర్గేష్ పాల్గొన్నారు. పుస్తక పాదయాత్రలో పాల్గొన్న తొలి మంత్రిని అని చాలా మంది అన్నారని తెలుపుతూ బయటి ప్రపంచానికి పుస్తక పఠన ఆవశ్యకతను తెలిపేందుకు నడవడం తన విద్యుక్త కర్తవ్యమన్నారు. తద్వారా పుస్తక పఠనంపై పలువురికి ఆసక్తి కలుగుతుందని మంత్రి అభిప్రాయపడ్డారు. పుస్తక పఠనం తగ్గిపోతున్న క్రమంలో ముప్పును గ్రహించి రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రంలో పుస్తక మహోత్సవం నిర్వహించాల్సిన అవసరం ఉందన్న మంత్రి దుర్గేష్ తక్షణమే ఆ కర్తవ్యాన్ని నిర్వహించాలన్నారు. భాష, కళలు, సంస్కృతి పట్ల ప్రత్యేక అభిమానమున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో భాషా వికాసం, కళా, సాంస్కృతిక వికాసం, పుస్తక వికాసం జరుగుతుందని మంత్రి దుర్గేష్ ఉద్ఘాటించారు. ఇందుకు ప్రతి ఒక్కరం సహకరిద్దామని పిలుపునిచ్చారు. అద్భుతంగా చదివే లక్షణమున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ పుస్తక మహోత్సవాన్ని ప్రారంభించడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ కు పలు పుస్తకాలు బహుకరించి ఘనంగా నిర్వాహకులు సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పుస్తక మహోత్సవంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. మారుతున్న సామాజిక పరిస్థితుల్లో, వస్తున్న సాంకేతిక విప్లవంలో కంప్యూటర్లు, ఫోన్లు తదితర పరికరాల రూపంలో ప్రపంచం అరచేతిలో ఆవిష్కరించబడుతోందన్న మాట వాస్తవమన్నారు. అయినప్పటికీ ఏదేని ఒక విషయానికి సంబంధించిన సమగ్ర సమాచారం రావాలన్నా, పూర్వాపరాలు తెలియాలన్నా, విశ్లేషించాలన్నా, సంపూర్ణ అవగాహన కల్పించే విషయంలో పుస్తకాన్ని తలదన్నే పరికరం రాలేదన్న విషయాన్ని గ్రహించాలన్నారు. నూటికి నూరు శాతం పుస్తకాలు బాగా చదివే వారికి సంపూర్ణ విజ్ఞానం వస్తుందన్నారు. ఏ రంగంలోని వ్యక్తులైనా పుస్తకాలు బాగా చదివి ఉంటే వారి విజ్ఞానం, సమస్యను గ్రహించే పద్ధతి, ఆ సమస్యకు పరిష్కారం చూపించే నేర్పు భిన్నంగా ఉంటుందని ఉదహరించారు. పుస్తకాలు బాగా చదివే వ్యక్తులు అద్భుతంగా రాణించారని పేర్కొన్నారు. ఉదాహరణకు తానే పుస్తకాలు చదవడం ద్వారా ఉన్నత స్థాయికి చేరుకున్న విషయాన్ని విద్యార్థులకు వివరించారు. పుస్తక పఠనం మానేస్తే చరిత్ర సమాప్తమవుతుందని, పుస్తక పఠనం కొనసాగించడం ద్వారా చరిత్ర అంతకంతకూ పెరుగుతుందని తెలిపారు. పుస్తక పఠనానికి వయసుతో సంబంధం లేదన్నారు. డిజిటల్ ఎడ్యుకేషన్, కంప్యూటర్ విద్య అవసరమే కానీ వాటితో పాటు పుస్తకపఠనం అలవరుచుకోవాలని, ఆకలింపు చేసుకునే విధానాన్ని అలవరుచుకోవాలని తద్వారా భవిష్యత్ లో ఏ రంగంలోనైనా నాయకత్వ లక్షణాలు పుణికిపుచ్చుకున్న వాళ్లవుతారని తెలిపారు. భవిష్యత్ లో ఏదేని కంపెనీలో ఉద్యోగం కోసం వెళ్లినప్పుడు గ్రూప్ డిస్కషన్ అనే ప్రక్రియలో ఏదైనా విషయాన్ని చెప్పదలుచుకుంటే కచ్చితంగా పుస్తకం చదివిన నేపథ్యం ఉంటేనే రాణించగలుగుతారన్నారు. వ్యక్తిత్వాన్ని నిర్మించే పుస్తకాలు చదవడం ద్వారా ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని సూచించారు. దేశాన్ని ఉత్తమంగా మలుపుతిప్పే పౌరులుగా ఎదగాలన్నదే తమ కోరిక అని మంత్రి పేర్కొన్నారు.

# ఎస్సీ ఉప కులాల వర్గీకరణపై సమగ్ర వివరాలను అందించాలి

## - అధికారులను కోరిన ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా



**ఒంగోలు, ప్రభాతవార్త :** ఎస్సీ ఉపకులాల వారీగా సామాజిక, రాజకీయ, ఆర్థిక స్థితిగతులపై ఖచ్చితమైన గణాంతకాలతో సమగ్ర వివరాలను అందించాలని ఎస్సీ ఉప కులాల వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమీషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా అధికారులను కోరారు. ప్రకాశం జిల్లా పర్యటనలో భాగంగా ఏకసభ్య కమీషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా సోమవారం ఉదయం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో జిల్లాకు సంబంధించి ఎస్సీలలోని ఉపకులాల వారీగా జనాభా, వారి స్థితిగతులపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, జిల్లాలోని ఎస్సీ ప్రజల గణాంకాలను ఏకసభ్య కమీషన్ చైర్మన్‌కు వివరిస్తూ, పూర్వపు ప్రకాశం జిల్లాలో మొత్తం 56 మండలాలు ఉన్నాయని, అందులో ప్రస్తుత ప్రకాశం జిల్లాలో 38 మండలాలు, బాపట్ల జిల్లాలో 13 మండలాలు మరియు నెల్లూరు జిల్లాలో 5 మండలాలు ఉన్నాయని వివరించారు. 2011 జనాభా గణన ఆధారంగా పూర్వపు ప్రకాశం జిల్లాలో జనాభా మొత్తం 33,97,448 కాగా, అందులో ఎస్సీ జనాభా మొత్తం 7,87,861 ఉన్నారని వివరించారు. అందులో పురుషులు 3,97,242, స్త్రీలు 3,90,619 ఉన్నారు. ఎస్సీ అక్షరాస్యత జనాభా మొత్తం 4,10,946 కాగా, అందులో పురుషులు 2,40,551, స్త్రీలు 1,70,395 ఉన్నారన్నారు. ఎస్సీ అక్షరాస్యత శాతం మొత్తం 59.75శాతం కాగా, అందులో పురుషుల శాతం 69.50శాతం, స్త్రీల శాతం 49.86 శాతంగా ఉందని జిల్లా కలెక్టర్ వివరించారు. ఏకసభ్య కమీషన్ పర్యటనను పురస్కరించుకుని జిల్లా అధికారుల నుండి సేకరించిన సమాచారం ప్రకారం ఉద్యోగులలో ఎస్సీలోని అన్ని ఉప కులాలు కలిపి మొత్తం 36,669 మంది ఉన్నారని, అందులో మాలకులములో 21,739, మాదిగ కులములో 14,770 మరియు ఇతర ఉపకులాలు 160 మంది ఉన్నారని వివరించారు. రాజకీయంగా మున్సిపాలిటీలలో మాల కులంలో 23 మంది, మాదిగ కులంలో 13 మంది వివిధ పదవులలో ఉన్నారని, అలాగే పంచాయతీలలో మాల కులములో 1,386 మంది, మాదిగ కులములో 1,867మంది, ఇతర ఉప కులాల్లో 5 మంది వివిధ పదవులలో ఉన్నారని జిల్లా కలెక్టర్, కమీషన్‌కు వివరించారు. కంద్ర ప్రభుత్వ సూచనల మేరకు ప్రభుత్వం ఎస్సీ ఉప కులాల సామాజిక, ఆర్థిక, రాజకీయ స్థితిగతులపై అధ్యయనానికి ఏర్పాటు చేసిందన్నారు.

# విద్యుత్‌ఛార్జీల ప్రతిపాదనలపై నేటి నుండి ప్రజాభిప్రాయసేకరణ

**తిరుపతి,జనవరి 6ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(ఎస్‌పిడిసిఎల్)2025-26 ఆర్థిక సంవత్సరానికి సమర్పించిన విద్యుత్ ఛార్జీల ప్రతిపాదనలపై జనవరి 7నుండి 10వరకు నాలుగురోజులు ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందని ఎస్‌పిడిసిఎల్ సిఎండి కె.సంతోషరావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణా మండలి (ఏపిఈఆర్‌సి)బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని జనవరి 7,8,,10తేదీల్లో పలుచోట్ల నిర్వహిస్తుందన్నారు. జనవరి 7,8తేదీల్లో రెండురోజులు విజయవాడలోని ఎ కన్వేన్షన్ సెంటర్‌లో, 10వతేదీ కర్నూలులోని రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి కార్యాలయంలో ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందన్నారు. ఈ మూడురోజుల్లో ఉదయం 10.30గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు నేరుగా, మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 4.30గంటల వరకు వీడియోకాన్ఫరెన్స్ ద్వారా వినియోగదారులు, అభ్యంతరదారులు తమ సూచనలు, అభ్యంతరాలను వెల్లడించవచ్చని తెలిపారు. ఏపిఇఆర్‌సి ఛైర్మన్ ఇన్‌ఛార్జి ఠాకూర్ రామ్‌సింగ్ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమం ద్వారా అభ్యంతర దారులు తమకు సమీపంలోని విద్యుత్ సర్కిల్ కార్యాలయాల నుండిగానీ, డివిజనల్ కార్యాలయాల నుండి టారిఫ్ ప్రతిపాదనలపై అభిప్రాయాలను తెలియజేయవచ్చని తెలిపారు. వినియోగదారుల తమ మొబైల్/ట్యాబ్, ల్యాప్టాప్, డెస్క్‌టాప్‌లలో హెచ్‌టిటిపిఎస్://ఎలివీవెంట్స్.కామ్/ఏపిఇఆర్‌సి పబ్లిక్‌హియరింగ్ లింక్ ద్వారా ఈ కార్యక్రమం ప్రత్యక్షప్రసారాన్ని వీక్షించవచ్చన్నారు.

# రాష్ట్రంలో ఉపాధ్యాయుల బదలీకి సమాయత్తమవుతున్న ప్రభుత్వం

**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఉపాధ్యాయుల బదిలీకి చర్యలు చేపట్టేందుకు సమాయత్తమవుతుంది. రాష్ట్రంలో టీచర్ల బదిలీల ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యల నేపథ్యంలో శాశ్వత పరిష్కారం దిశగా అడుగులేస్తోంది. ఇందులో భాగంగా త్వరలో అసెంబ్లీలో ఓ చట్టం చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందాక ఇక ఏటా వేసవిలో టీచర్లను బదిలీ చేస్తారు. అయితే ఇందుకు ప్రస్తుతం ఉన్న బదిలీల నిబంధనలే వర్తింపచేస్తారు. రాష్ట్రంలో విద్యాసంస్థల్ని గాడిన పెట్టేందుకు పలు సంస్కరణలు అమలు చేస్తున్న కూటమి సర్కార్ ఇందులో అత్యంత కీలకమైన టీచర్ల బదిలీల వ్యవహారాన్ని సీరియస్ గా తీసుకుంటోంది. ఇప్పటివరకూ టీచర్ల బదిలీలు ఎప్పుడు జరుగుతాయో తెలియక గందరగోళ పరిస్థితులు నెలకొంటున్నాయి. ప్రభుత్వాలు హఠాత్తుగా టీచర్ల బదిలీలు చేపట్టడం లేదా పూర్తిగా వదిలేయడం చేయడం వల్ల స్కూళ్లలో విద్యాబోధన దెబ్బతింటోంది. దీంతో టీచర్ల బదిలీలకు ఓ చట్టం చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. రాష్ట్రంలో ఇష్టారాజ్యంగా జరుగుతున్న టీచర్ల బదిలీలతో ఎదురవుతున్న సమస్యలకు పరిష్కారంగా ఇకపై వేసవిలోనే ఈ బదిలీలు ఉండేలా చేసేందుకు ప్రత్యేక చట్టం చేయబోతున్నారు. ఈ మేరకు ఉపాధ్యాయ సంఘాలతో విద్యామంత్రి నారా లోకేష్ ఇప్పటికీ పలు దఫాలుగా చర్చించారు. అనంతరం వారం రోజుల్లో ముసాయిదా చట్టం తీసుకురావాలని నిర్ణయించారు. ఇది వచ్చాక దీనిపై తిరిగి టీచర్లతో పాటు భాగస్వాములందరి నుంచి అభిప్రాయాలు తీసుకుంటారు. అనంతరం వచ్చే బడ్జెట్ సమావేశాల్లో అసెంబ్లీలో ప్రవేశపెడతారు. ఈ చట్టం అమలులోకి వస్తే ఇకపై ఏటా వేసవిలో మాత్రమే బదిలీలు జరుగుతాయి. అలాగే తప్పనిసరి బదిలీలకు టీచర్లకు 8 ఏళ్ళ, ప్రధానోపాధ్యాయులకు 5 ఏళ్ల సర్వీసును ప్రామాణికంగా తీసుకుంటారు. ఏటా మే 31వ తేదీని కటాఫ్ తేదీగా పరిగణించి సర్వీసును లెక్కిస్తారు. అయితే ఈ బదిలీలకు విద్యా సంవత్సరాలను బదిలీలకు ప్రామాణికంగా తీసుకోవాలని టీచర్లు కోరుతున్నారు.

# రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ పెరిగేలా నిబంధనలు సరళతరం: మంత్రి పి.నారాయణ

## - బిల్డర్లు, డెవలపర్లు నిబంధనలు పాటించి ప్రభుత్వానికి సహకరించాలి



రెరాలో పెండింగ్ దరఖాస్తులపై మంత్రి నారాయణ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్న దృశ్యం

**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ మంత్రి పి.నారాయణ రెరా అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దరఖాస్తులు పెండింగ్‌లో పెట్టడంపై మంత్రి ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ పెరగాలనేది సీఎం లక్ష్యమన్నారు..దానికనుగుణంగానే నిబంధనలు సరళతరంమంత్రి నారాయణ చేస్తున్నామన్నారు విజయవాడ పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్ లో ఉన్న రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ(రెరా) కార్యాలయంలో మున్సిపల్ శాఖ కార్యదర్శి, రెరా ఛైర్మన్ కన్నబాబు, రెరా సభ్యులు, అధికారులతో కలిసి మంత్రి ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. క్రెడాయ్, నరెడ్కో ప్రతినిధులతో పాటు బిల్డర్లు, డెవలపర్లు, ప్రజల నుంచి మంత్రి నారాయణ స్వయంగా వినతులు స్వీకరించారు...ప్రతి దరఖాస్తుకు సంబంధించి పూర్తిగా వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు పెండింగ్ లో ఎందుకు పెట్టాల్సి వచ్చిందో అధికారులను వివరణ అడిగారు మంత్రి...ఆ తర్వాత మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు.

రేరా అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రెరాలో అనుమతుల కోసం నెలల తరబడి దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ విషయాన్ని మంత్రి దృష్టికి పలువురు బిల్డర్లు, డెవలపర్లు తీసుకొచ్చారు. ఎనిమిది నెలలుగా ఎందుకు దరఖాస్తులు పెండింగ్‌లో పెట్టారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. కావాలనే దరఖాస్తుదారులను వేధింపులకు గురి చేస్తున్నట్లు మంత్రికి ఫిర్యాదు చేశారు.

ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా వ్యవహరిస్తున్నారని కొంతమంది అధికారుల తీరుపై మండిపడ్డారు. అంశాల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై మంత్రి నారాయణ ఆరా తీశారు. రెరా అధికారులతో నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు.

# నగరంలో యువకుడి దారుణ హత్య

**నెల్లూరు క్రైం, జనవరి 6, ప్రభాతవార్త :** చిన్నపాటి వివాదం చిలికి చిలికి ముదిరి ఒక యువకుడి ప్రాణం పోయేలా చేసింది. వేదయపాలెం స్టేషన్ పరిధిలోని కొండాయపాలెం వద్ద సోమవారం తెల్లవారుజాము సమయంలో గంటా అభిషేక్ (22) అనే యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. వేదయపాలెం పోలీసులు తెలిపిన సమాచారం మేరకు గంటా ఉదయ్ కుమార్, గంటా అభిషేక్‌లు అన్నదమ్ములు. వీరి నివాసం పక్కనే గంప దాసు అతని కుటుంబ సభ్యులు నివసిస్తుంటారు. మద్యానికి బానిసైన దాసు తరచూ వీధిలో గట్టిగట్టిగా కేకలు వేస్తూ ఉంటాడు. ఈ కోవలోనే ఆదివారం అర్ధరాత్రి దగ్గరగా కేకలు వేస్తున్న దాసును ఉదయ్ కుమార్ మందులించాడు. ఈ సమయంలో వారి మధ్య మాట పెరిగి స్వల్ప ఘర్షణకు దారి తీసింది. అప్పటికి సద్దుమణిగినట్లు కనిపించినప్పటికీ దాసు తన బంధువులైన శ్రీనివాసులు, శ్రీకాంత్ లను వెంటపెట్టుకొని వచ్చి వారితో పాటు అక్కడే ఉన్న తన అత్త, భార్యలతో కలిసి మారణాయుధాలతో ఉదయ్ కుమార్ అభిషేకు, వారి స్నేహితుడు ప్రవీణ్ కుమార్ పై దాడి చేశారు. ఈ దాడిలో తీవ్ర గాయాల పాలైన అభిషేక్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఉదయ్ కుమార్ కు స్వల్ప గాయాలు కాగా తీవ్ర గాయాల పాలైన ప్రవీణ్ కుమార్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

# భక్తుల ఆరోగ్యభద్రతే టిటిడి ప్రథమ లక్ష్యం

## - అదనపు ఇఒ చౌదరి



**తిరుమల.జనవరి 6ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చే యాత్రికుల ఆరోగ్యభద్రతకు భరోసా కల్పించడం టిటిడి ప్రథమ లక్ష్యమని ,తిరుమలలోని హోటళ్ళ యజమానులు భక్తులకు నాణ్యతాప్రమాణాలతో ఆహారం అందించాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి చెప్పారు. హోటళ్ళ యజమానులతో సోమవారం సాయంత్రం తిరుమలలో సమావేశం నిర్వహించారు. తిరుమలలోని అన్ని హోటళ్ళు, ఫాస్టుఫుడ్ కేంద్రాలు నాణ్యత,పరిశుభ్రత, శుచికి ప్రాధాన్యతనివ్వాలన్నారు. అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, దుకాణాదారులందరికీ ఎన్ఓసి జాబితా సిద్ధంచేయాలని, చెక్‌లిస్ట్ ఇవ్వాలని అన్నారు. యాత్రాకుల భద్రతే ప్రధాన అజెండాగా టిటిడి ఖ్యాతిని నిలబెట్టాలని వెంకయ్యచౌదరి పునరుద్ఘాటించారు.

# ప్రధాని మోడీ పర్యటనలకు వందల కోట్లు వృథా!

## రాష్ట్రానికి ప్రధాని ఏం చేశారు?: పిసిసి ఉపాధ్యక్షుడు శివాజీ

**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన కోసం రాష్ట్ర ప్రభుత్వం వందల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని తగలేస్తోందని ఏపీసీసీ ఉపాధ్యక్షులు కొలనుకొండ శివాజీ ఆరోపించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉద్యోగుల జీతాలకే డబ్బులు లేవంటూనే రాష్ట్రానికి ఏ ఒక్క మేలు చేయని మోదీ మెప్పు కోసం సీఎం, డిప్యూటీ సీఎంలు వెంపర్లాడటం దురదృష్టకరం. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకించి ఉత్తరాంధ్ర ప్రజానీకానికి మోదీ ఏం ఒరగబెట్టబోతున్నారు? ఓ పక్క ఆంధ్రులకు గర్వకారణమైన వేలాదిమందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా జీవనోపాధిగా ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటు సంస్థలకు దోచిపెట్టడానికి సిద్ధపడుతూ... అనకాపల్లి జిల్లాలో మరో స్టీల్‌ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం నయవంచన తప్ప మరొకటి కాదు. జీతాలు ఇచ్చే పరిస్థితి లేదని, ముడిసరుకు కొరతతో ఉత్పత్తి తగ్గిందని, ప్లాంట్ దివాలా తీసే స్థాయిలో ఉందని, కేంద్రం తక్షణ ఆర్థిక సహాయం ప్రకటించి స్టీల్ ప్లాంట్ ను ఆదుకోవాలని విశాఖ స్టీల్ కార్మికులు 1400 రోజులుగా ఉద్యమాలు చేస్తుంటే... ముఖ్యమంత్రి చంద్రబాబు గారు మోదీతో మిట్టల్ స్టీల్ గురించి చర్చించడం మన దౌర్భాగ్యం. మిట్టల్ పెట్టబోయే ప్లాంట్ కి ఇనుప ఖనిజం కొరత లేకుండా చూడాలట. ఇదెక్కడి న్యాయం? విశాఖ స్టీల్‌కు సొంత గనులు ఇవ్వాలని ఏన్నాడైనా డిమాండ్ చేశారా? విశాఖ స్టీల్ ప్లాంట్ భూములు, రైతుల నుంచి సారవంతమైన భూములను కొట్టేసేందుకు కుట్రలు జరుగుతున్నాయి. మోదీకి అనుకూల కార్పొరేట్ సంస్థలకు చౌకగా అమ్మే కుట్రలు జరుగుతూనే ఉన్నాయి. విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ లేదంటూనే రూపాయి సహాయం చేయకుండా ప్లాంట్ ను చంపేసే కుట్ర కేంద్రం చేస్తూనే ఉంది. 243 మంది పనిచేసే కర్ణాటక స్టీల్ ప్లాంట్ కు రూ.15వేల కోట్ల సహాయం అందించిన మోదీకి .. 26 వేల మంది పనిచేసే విశాఖ స్టీల్ ను ఆదుకోవడానికి మనసు రావడంలేదు. ఇద్దరు ఎంపీలున్న జేడీఎస్ పార్టీ రూ.15వేల కోట్లు నిధులు రాబట్టుకుంటే.. దిల్లీలో ఎన్డీఏ సర్కారు ఏర్పాటు కు కారణమైన టీడీపీ జనసేన పార్టీలు మోదీకి సలాం కొట్టడం మన దౌర్భాగ్యం. 18 మంది ఎంపీలు కేంద్రానికి గులాంగిరి చేస్తున్నారు. ఇది నిజంగా సిగ్గు చేటు.

# పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా అమరావతి చాప్టర్ నూతన అధ్యక్షురాలిగా డా. జి అనిత

**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా - అమరావతి చాప్టర్‌కు నూతన ఛైర్మన్ గా అసోసియేట్ ప్రొఫెసర్, డిపార్ట్మెంట్ ఆఫ్ జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్స్, నాగార్జున యూనివర్శిటీ ఎన్నికైనారు. డా. జి. అనిత, సోమవారం ఆన్ లైన్ పద్ధతిలో జరిగిన పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా అమరావతి చాప్టర్ సర్వ సభ్య సమావేశంలో నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికల్లో డా. జి. అనిత ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి వై బాబ్జీ ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన పి ఆర్ యస్ ఐ అమరావతి చాప్టర్ ఎగ్జిక్యూటివ్ కమిటీలో జె రాజేంద్ర కుమార్( కె యల్ యూనివర్శిటి) వైస్ ఛైర్మన్ గా, కౌటిల్య సోషియో పొలిటికల్ కన్సల్టెన్సీ సర్వీసెస్ వారుకందాడై పార్థసారధి కార్యదర్శిగా ఎంపికయ్యారు. కార్పొరేట్ కమ్యూనికేషన్స్, డివిజనల్ మేనేజర్, పి బషీర్ జాయింట్ సెక్రటరీగా, , రీసెర్చి స్కాలర్, నాగార్జున యూనివర్శిటీ వారు కోశాధికారిగా ఓలివా ఎరమల ఎంపికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా మధురవాణి, రవిశంకర్, శయన శుశీల్ కుమార్ డా. టైటస్ నిర్మల్ కుమార్ ఎన్నికయ్యారు ఇక ఫౌండర్ ఛైర్మన్, అమరావతి చాప్టర్ ఎగ్జిక్యూటివ్ కమిటీ వియస్ ఆర్ నాయుడు సలహాదారుగా నియమితులైనారు. నూతన ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వి యస్ ఆర్ నాయుడు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన రాజధాని క్షేత్రంలో పి ఆర్ యస్ ఐ చాప్టర్ ప్రారంభం నుండి నేటి వరకూ ఎంతో పురోగతి సాధించిందని తెలిపారు. సంస్థ ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలను నిర్వహించామని అయితే కోవిడ్ కారణంగా ఏర్పడిన ఇబ్బందులతో పురోగతి లో కొంత వెనుకబడ్డామని వివరించారు. నూతన కార్యవర్గ సభ్యులు పి ఆర్ యస్ ఐ ను సరికొత్త శిఖరాలను చేర్చేందుకు కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు, వాణిజ్య సంస్థలలో పి ఆర్ ప్రాముఖ్యత పెంచేందుకు కార్యక్రమాలను చేపట్టాలని కోరారు.

# దుర్గమ్మ సేవలో హైకోర్టు న్యాయమూర్తి



హైకోర్టు న్యాయమూర్తికి దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, జనవరి 6, ప్రభాత'వార్త' :** దుర్గమ్మను సోమవారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్ హరినాథ్ దంపతులు దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేసిన అనంతరం దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి రు.1,00,116లను సోమవారం విజయవాడకు చెందిన మార్తి అలేఖ్య పేరిట విరాళంగా మార్తి రామబ్రహ్మం ఆలయాధికారులకు అందించారు. దాతలకు దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేసిన అనంతరం దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. దుర్గమ్మవారి ఆలయంలో సోమవారం హైదరాబాద్‌కు చెందిన శ్రీ తుంబుర సంగీతాలయం ఆచార్యులు దుర్గామైత్రేయి నేతృత్వంలో అలివేణి, రేఖ, వాణి, అరుణ, రేణుక, వీణ, పద్మావతి లు వక్రతుండ మహాకాయ, గణేశ రారావేణు, తందనాన, మహాకనకదుర్గ, శ్యామలేమీనాక్షి, నిత్యానందకరి, నీలకందర దేవ, వరలీల గాన, తలంబ్రాల, దేవదేవ లకు అద్భుత వీణానాదంపై పలికించి దుర్గమ్మవారికి నీరాజనాలందించారు.

# ప్రజాసేవే ముఖ్యం.. పదవులు కాదు

## - ప్రజలకు సరైన సేవ అందించలేక వైదొలిగా - మాజీ సిఎం కిరణ్ కుమార్‌రెడ్డి

**నెల్లూరు, జనవరి 6, ప్రభాతవార్త:** రాజకీయాలలో పదవులు శాశ్వతం కాదని, ప్రజా సేవ చేస్తేనే ప్రజ గుండెల్లో చిరస్థాయిగా స్థానం సంపాదించుకోవచ్చని మాజీ ముఖ్యమంత్రి, భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం నగరంలోని భారతీయ జనతా పార్టీ, నెల్లూరు జిల్లా కేంద్ర కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకర్ల సమావేశంలో నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తన హయాంలో నెల్లూరు జిల్లాలో అభివృద్ధి కొరకు తీసుకున్న చర్యలను వివరించారు. నెల్లూరులోని మెడికల్ కాలేజీ ఏర్పాటు చేశానని, ఆత్మకూరులో వంద పడకల ఆసుపత్రి, రెండు రెవెన్యూ డివిజన్లతో పాటు జిల్లాలో రెండు మున్సిపాలిటీల స్థాపనలను ఆయన ప్రస్తావించారు. నేను ముఖ్యమంత్రి హయాంలో చేపట్టిన మెడికల్ కాలేజీ, ఆసుపత్రి అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావించారు. పదవులు పొందడం, కోల్పోవడం నుదుటి రాతే తప్ప మన చేతుల్లో లేదని, పదవిలో ఉన్నప్పుడు ప్రజలకు సేవ చేయడమే ముఖ్యమని ఆయన అన్నారు. తనకు ఎమ్మెల్సీ లేదా ఎమ్మెల్యే సీటు ఇవ్వబోతున్నారన్న ప్రచారాన్ని ఖండించారు. తన హోదాకు తగిన ప్రశ్నలు అడగాలని సూచించారు. జీవితంలో ఏ పదవి శాశ్వతం కాదు, కేవలం మాజీ అనేది మాత్రమే శాశ్వతం అని చమత్కరించారు. తగిన సమయంలో బీజేపీ నాయకులుగా ప్రజల ముందుకు వస్తామని, జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్ విభజన త్వరలోనే జరగనున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. కృష్ణా జలాల విషయంలో గతంలోనే చంద్రబాబును కలిసి చర్చించానన్నారు. నేను ముఖ్యమంత్రి పదవి ఎవరిని అడగలేదని, దాని కోసం ఎవరికి కప్పు టీ కూడా ఇవ్వలేదని నల్లారి తెలిపారు. పదవి వచ్చినప్పుడు ప్రజలకు ఎలా మేలు చేయాలనేది ఆలోచించాలని, ప్రజలకు మేలు చేయాలనే తలంపుతోనే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశానని ఆయన ఉద్ఘాటించారు. పార్టీ బాగుంటుందని అనేక సార్లు అధిష్టానానికి వారు పెడచెవిన పెట్టారన్నారని, వాళ్ళు వినకపోవడంతోనే నేను మీడియా ముందుకు వచ్చానని కిరణ్ కుమార్‌రెడ్డి అన్నారు. నరేంద్ర మోడీని మూడు నెలల ముందు కలిసి ఉంటే పరిస్థితి వేరుగా ఉండేదని ఆయన తెలియజేశారు. ఇప్పటికి కృష్ణా జలాలకు సంబంధించి ఇరు రాష్ట్రాలకు సమస్య ఉందని, ఆంధ్రప్రదేశ్‌కు పోలవరం ఒక వరమని చెప్పారు. పోలవరం పనులను త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. 23 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, 7 లక్షల 20వేల ఎకరాల కొత్త ఆయకట్టు, 900 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి పోలవరంతోనే సాధ్యం అవుతుందని అన్నారు. పక్క రాష్ట్రాలతో త్వరగా ఒప్పందాలు పూర్తి చేసుకోవాలని, కృష్ణా జలాల్లో ఏపీ, తెలంగాణాలకు జరిగిన అన్యాయంప నేను సీఎంగా ఉన్నప్పుడు సుప్రీంకోర్టులో స్టే తెచ్చానని, ఆ స్టే ఇప్పటికి అలాగే ఉందని పేర్కొన్నారు. తెలంగాణ, ఆంధ్ర ఇద్దరు ముఖ్యమంత్రులు కలిసికట్టుగా కృష్ణా జలాల వినియోగంపై దృష్టి సారించాలని నల్లారి సూచించారు. అమరావతిని త్వరగా పూర్తి చేసుకోవాలని, ఎంత వేగంగా అభివృద్ధి చేస్తే అంతకంటే వేగంగా నిధులు ఇచ్చేందుకు కేంద్రం సిద్ధంగా ఉందన్నారు.

# ప్రభల ఉత్సవాన్ని స్టేట్ ఫెస్టివల్‌గా గుర్తించాలి



**అమలాపురం , జనవరి 06 , ( ప్రభాతవార్త ) :**

సంక్రాంతి సందర్భంగా జరిగే ప్రబల ఉత్సవాన్ని స్టేట్ ఫెస్టివల్ గా ప్రకటించాలని కోరుతూ అమలాపురం కలెక్టర్ స్పందన లో ఇందుపల్లి ఉత్సవ కమిటీ వినతి పత్రం అంద జేసింది.అలాగే ఎంపీ హరీష్ మాధూర్ కూడా వినతిపత్రం అందజేశారు.450 సంవత్సరాల చరిత్ర కలిగిన కోనసీమలోని 150 గ్రామాల్లో జరిగే ప్రబల ఉత్సవాన్ని రాష్ట్ర ఫెస్టివల్ గా ప్రకటించాలని ఈ సందర్భంగా వారు కోరారు.జగ్గన్న తోటలో జరిగే ఏకాదశ రుద్రులు, కొ త్తపేటలో ప్రభల ఉత్సవాలలో జరిగే టపాసుల మందు కాల్పు పోటీలు, ఇతర ప్రాంతాల్లో ప్రజల ఉ త్సవాలు కోనసీమకే ప్రత్యేకమ ని అందులో తెలిపారు.వీటిని తిలకించేందుకు పలు రాష్ట్రాలతో పాటు దేశ విదేశాల నుంచి కూడా ప్రజలు తరలివస్తారు.అటువంటి ఎంతో విశిష్టత కలిగిన ప్రభల ఉత్సవాన్ని స్టేట్ ఫెస్టివల్ గా ప్రకటించడంతో పాటు ప్రభల ఉత్సవాలకు దేవాదాయ శాఖ ఇస్తున్న నిధులు పెంచాలని, ప్రభల తీర్థాలు జరుగుతున్న ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పనకు జిల్లా కలెక్టర్ సి ఎస్ ఆర్ నుంచి నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.వినతిపత్రం అందజేసిన వారిలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు గిడుగు సుబ్బారాయుడు,ఆకెళ్ళ నారాయణమూర్తి,వెంపరాల శ్రీరామచంద్రమూర్తి,వంక భాను తదితరులు పాల్గొన్నారు.




తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 07 - జనవరి - 2025




# ప్రగతిలో విద్యార్థుల సాంకేతిక ఆవిష్కరణలు "స్ట్రైడ్స్ 2025"




**గండేపల్లి , జనవరి 06 , ( ప్రభాతవార్త )**

గండేపల్లి మండలం సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో మూడు రోజుల టెక్నికల్ ఫెస్ట్ "స్ట్రైడ్స్ 2025"ను జనవరి 8 నుండి 10 వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని, జనవరి 11 న "సంక్రాంతి సంబరాలు" నిర్వహిస్తామని కళాశాల చైర్మన్ డాక్టర్ పరుచూరి కృష్ణా రావు తెలిపారు.వీటిలో భాగంగా 8న సివిల్ విభాగం"ఎలెవేర్ 2025", ఇ.సి.ఇ విభాగం "ఇజైవ్ 2025", సి.ఏ.ఐ విభాగం "ఇ-బిగ్నా 2025", 9 న ఇ.ఇ.ఇ విభాగం "ఎక్ట్ 2025", సి.ఎస్. ఎమ్ విభాగం "ఇ-ఆర్టిఫ్యాక్ట్ 2025", ఐ.టి విభాగం "ఎమిట్రిక్స్ 2025", 10 న మెకానికల్ విభాగం "ఎరుడైట్ 2025" సి.ఎస్.ఇ విభాగం "ఎప్రోజైన్ 2025", సి.ఎస్.డి విభాగం "ఇ-డాటమ్ 2025" లు,11న భోగి మంటలు సంక్రాంతి సంబరాలు కైట్ ఫెస్టివల్స్, కాలేజ్ ఏన్యువల్ డే, స్పోర్ట్స్ డే నిర్వహిస్తున్నామని ప్రతి రోజు కార్యక్రమాలలో భాగంగా మధ్నాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు కల్చరల్ ప్రోగ్రామ్స్ నిర్వహించబడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యలో విద్యార్థుల యొక్క సాంకేతిక నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి ఇటువంటి సాంకేతిక సదస్సులు ఎంతగానో ఉపయోగపడ తాయని ఈ అవకాశాన్ని విద్యార్థినీ, విద్యార్థులు అందరూ ఉపయోగించుకుని తమ ప్రయోగాత్మక పరిజ్ఞానాన్ని ఇతర విద్యార్థులతో పంచుకుంటూ పెంపొందించు కోవా లన్నారు .ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఎమ్.వి. హరనాధ్ బాబు,వైస్ ప్రెసిడెంట్ ఎమ్. సతీష్, డైరెక్టర్ ఆకాడా మిక్స్ డాక్టర్ కె. సత్యనారాయణ,ప్రిన్సిపాల్ డాక్టర్ జి. నరేష్, డాక్టర్ పి.వి.ఎస్. మాచిరాజు,వివిధ విభాగాధి పతులు పాల్గొన్నారు.

# శ్రీ బాల బాలాజీ స్వామివారికి రూ.లక్ష విరాళం

**మామిడికుదురు , జనవరి 06 , ( ప్రభాతవార్త )**

మామిడికుదురు మండలం అప్పనపల్లి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ బాల బాలాజీ స్వామి వారిని విజయనగరం వాస్తవ్యులు చింతపల్లి ఆదిత్య,అఖిల దంపతులు సోమవారం కుటుంబ సమేతంగా దర్శించి శ్రీ బాల బాలాజీ అన్న ప్రసాద ట్రస్ట్ నకు రూ. 1,00,000 (లక్ష రూపాయలు) విరా ళంగా సమర్పించారు.ఈ సందర్భంగా ఆదిత్య,అఖిల దంపతులకు ఆలయ ప్రధాన అర్చకులు, వేదపండితులు



ఆశీర్వచనం అందించి శేష వస్త్రముల తో సత్కరించి స్వామి వారి చిత్రపటం తోపాటు లడ్డూ ప్రసాదాలను అందించారు.

# పెదపట్నంలో 10వ తేదీ నుండి సప్తాహ మహోత్సవాలు ప్రారంభం



**మామిడికుదురు , జనవరి 06 , ( ప్రభాతవార్త ) :**

మండలం లోని పెదపట్నం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మూలేశ్వర స్వామి,శ్రీ వేణు గోపాల స్వామి,శ్రీ కనక దుర్గ అమ్మ వార్ల దేవస్థానముల ప్రాంగణం నందు ఈనెల 10వ.తేదీ నుండి సప్తాహ మహోత్సవం కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమాలు 17వ.తేదీ వరకు జరుగుతాయని, దీనిలో భాగంగా ప్రతీరోజూ ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు,సహస్రనామ పారాయణాలు,భజనలు జరుప బడతాయన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి : సర్పంచ్ సత్యనారాయణ

**శంఖవరం , జనవరి 06 , ( ప్రభాతవార్త ) :**

గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని కత్తిపూడి సర్పంచ్ కొల్లు వెంకట సత్యనారాయణ పేర్కొన్నారు మండలంలోని కత్తిపూడి లో గల పంచాయతీ కార్యాలయంలో సోమవారం గ్రామసభ నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అధికారం చేపట్టిన ప్పటికీ అనుకున్న స్థాయిలో గ్రామాల అభివృద్ధి సాధించలేదని నేడు కూటమి ప్రభుత్వం గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించిందని ఆయన పేర్కొన్నారు రాష్ట్ర అభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలని నినాదంతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రతి గ్రామంలోనూ మౌలిక సదుపాయాలు కల్పనకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయడం జరుగుతుం దన్నారు పంచాయతీ కార్యదర్శి భవాని శంకర్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు అవసరమైన అన్ని



సదుపాయాలను కల్పిస్తూ గ్రామాభివృద్ధిపై దృష్టి సారించడం జరిగిందన్నారు సమస్యలు ఏమైనా ఉంటే గ్రామ సభ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించు కోవాలని ఆయన కోరారు. అనంతరం గ్రామస్తులు ఫిర్యాదులను స్వీకరించారు ప్రధానంగా రోడ్లు ట్రైన్లు పై ఫిర్యాదులు అందాయి ఈ కార్యక్రమంలో కంచి బోయిన శ్రీను కాలింగ్ జనార్ధన్ కొయ్యరవణ దూది సూరిబాబు ఆలపు సత్యనారాయణ వార్డ్ మెంబర్ జీలకర్ర లక్ష్మణరావు జనసేన నాయకులు కరణం సుబ్రహ్మణ్యం గాబు సుబ్రహ్మణ్యం పోసిన వెంకటేశ్వర రావు సచివాలయం సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు

# అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో అన్నా క్యాంటీన్‌లు : టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



**గండేపల్లి , జనవరి 06 , ( ప్రభాతవార్త ) :**

అన్న నందమూరి తారక రామారావు స్ఫూర్తితో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ అన్నారు. జగ్గంపేట ఎన్టీఆర్ విగ్రహం వద్ద దాతల సహకారంతో తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆదేశాలతో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ ఈ సోమవారం రాజస్థాన్ కు చెందిన మార్వాడి కుటుంబం జగ్గంపేటలో స్థిరపడ్డ తిరుమల ఎలక్ట్రికల్స్, జితేందర్ రాజ్ పురోహిత్ తల్లి రక్మ దేవి వర్ధంతి సందర్భంగా ఆమె భర్త పిరా లాలజీకుమారులు జాలంసింగ్, జీతు సింగ్, మనుమలు భరత్ సింగ్ చింటూ, నిఖిల్ కుమార్ ఆర్థిక సహాయంతో అన్న క్యాంటీన్‌ను ప్రారంభించి పేద లకు అన్నదానం చేసి నవీన్ ప్రారంభించారు.ఈ కార్య క్రమంలో మారిశెట్టి భద్రం, కొత్తరావు కొండబాబు, జీను మణిబాబు,శ్రీను,పాలచర్ల నాగేంద్ర చౌద రి,మండపాకఅప్పన్న దొర,మార్వాడి బంధువులు పాల్గొన్నారు.

# నేటి నుండి 3 రోజుల పాటు "కోనసీమ క్రీడోత్సవం..ఆటలతో ఆరోగ్యం" పేరిట జిల్లాలో ఆటల పోటీల నిర్వహణ

- 22 మండల కేంద్రాలలో 4,5,6 తరగతుల విద్యార్థులకు ,7,8,9 తరగతుల విద్యార్థులకు వేరువేరు విభాగాలలో ఆటల పోటీల నిర్వహణ
- అథ్లెటిక్స్ తో పాటు బ్యాడ్మింటన్ క్రికెట్, కబడ్డీ, ఖో ఖో,వాలీబాల్ పోటీలు
- జనవరి 22,23,24న అమలాపురంలో మండల స్థాయిలో గెలుపొందిన విజేతలకు జిల్లాస్థాయిలో పోటీలు నిర్వహణ
- పిల్లలలో మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు జిల్లాలో ఈ వినూత్న కార్యక్రమం : జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్



**కోనసీమ జిల్లా బ్యూరో , జనవరి 06 , ( ప్రభాతవార్త ) :**

నేటి నుంచి జిల్లాలో మూడు రోజులపాటు "కోనసీమ క్రీడోత్సవం..ఆటలతో ఆరోగ్యం" పేరిట ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ సోమ వారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నేటితరం పిల్లలు ఆటలు ఆడక నిత్యం సెల్ ఫోన్ తోనే సమయం గడుపుతూ మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, పిల్లలలో క్రమశిక్షణ అలవరిచేందుకు,ఆరోగ్యం పెంపొందిం చేందుకు జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నతపాఠశాలల్లో చదువుతున్న బాల బాలికలకు వేర్వేరు విభాగాలలో జనవరి 7 ,8, 9వ తేదీల్లో మండల స్థాయి పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. 4,5,6 తరగతులు చదువు తున్న విద్యార్థులకు అథ్లెటిక్స్ లో పోటీలు నిర్వహిస్తారని, 7,8,9 తరగతుల విద్యార్థులకు అథ్లెటిక్స్ తో పాటు బ్యాట్మెంటన్, క్రికెట్, కబడ్డీ, ఖోఖో,వాలీబాల్ పోటీ లు జరుపుతారన్నారు. మండల స్థాయి పోటీలను జిల్లాలోని 22 మండల కేంద్రాలలోని ఆట స్థలాలలో నిర్వహిస్తారన్నారు. 4,5,6 తరగతుల విద్యార్థులకు మండల స్థాయిలో మాత్రమే పోటీలు నిర్వహించి బహుమతులు సర్టిఫికెట్లు ప్రధానం చేస్తామన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన 7,8,9 తరగతి తరగతుల విద్యార్థులకు జనవరి 22,23,24 తేదీలలో అమలాపురంలోని బాలయోగి స్టేడియంలో జిల్లాస్థాయి పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు సర్టిఫికెట్లు ప్రధానం చేస్తామన్నారు.

**మండల స్థాయిలో క్రీడా స్థలాలను సిద్ధం:**

మండల స్థాయిలో క్రీడా ప్రాంగణాలను ఆటలకు అనువుగా తీర్చిదిద్దేందుకు జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించి ఆట స్థలాలను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని 22 మండలాలలో పోటీలు నిర్వహించేందుకు సంబంధిత మండలాలలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, తహసిల్దారులు, మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాల క్రీడల ఫెడరేషన్ కార్యదర్శులు ఇప్పటికే తగిన చర్యలు తీసుకున్నారన్నారు. క్రీడలను నిర్వహించే ప్రదేశాలలో సంబంధిత మండలాల వైద్యాధికారులు వైద్య శిబిరాలు నిర్వహించాలని, పోలీసులు రక్షణ కల్పించాలని ఆదేశించామన్నారు. పాఠశాల యాజమాన్యాల సహకారంతో జిల్లా వైద్య శాఖ అధికారి మధ్యాహ్నం భోజన ఏర్పాట్లు చేస్తారన్నారు. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ క్రీడా మైదానాలను సిద్ధం చేయడంతో పాటు క్రీడలకు అవసరమయ్యే క్రీడా పరికరాల ప్రతిపాదనలను సిద్ధం చేసిందని, క్రీడా పోటీలకు అవసరమైన క్రీడా పరికరాలను జిల్లా యంత్రాంగం ఇప్పటికే సంబంధిత మండలాలకు అందించిందని కలెక్టర్ పేర్కొన్నారు. మండల ప్రత్యేక అధికారులు,నియోజకవర్గ ప్రత్యేక అధికారులు ప్రతిరోజు ఆటల పోటీలను నిర్వహించే ప్రాంతాలను సందర్శించి క్రీడా ఉత్సవాలను విజయవంతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగిందన్నారు. ప్రతి మండలానికి ఈ క్రీడలు నిర్వహించేందుకు ఒక కో-ఆర్డినేటర్ ను నియమించడం జరిగిందన్నారు. విద్యార్థులందరూ క్రీడా స్ఫూర్తితో మెలిగి ఆటలు పోటీలలో పాల్గొనాలని కలెక్టర్ మహేష్ కుమార్ పిలుపునిచ్చారు.


# నిజానిజాలు తెలుసుకుని మాట్లాడాలి : పెనుగుల రవి కుమార్



**సీతానగరం ,జనవరి 06 , ( ప్రభాతవార్త )**

ఇటీవల ముగ్గళ్ళ గ్రామంలో జరిగిన సంఘటన సందర్భంగా నిజానిజాలు పూర్తిగా తెలుసుకుని మాట్లాడాలని ముగ్గళ్ల గ్రామ ఉప సర్పంచ్ పెనుగుల రవి కుమార్ అన్నారు. అయన మాట్లాడుతూ డిసెంబర్ 31వ తేదీ రాత్రి జరిగిన ఘటనను ఖండిస్తూ పత్రికా సమావేశంలో మా ట్లాడిన వ్యక్తి ఘటన జరిగిన ప్రదేశంలో ఉన్న వారిని అడిగి తెలు సుకుని విలేకరుల సమా వేశం ఏర్పాటు చేస్తే బాగుండేదని లేక ఎం జరి గింది అని మమ్మల్ని అడిగినా బాగుండేది కానీ నిరాధార ఆరోపణలు చేస్తూ దాడి అనే అంశం కూడా లేకపోయినా వ్యక్తిగ తంగా దాడి చేసుకుని తిరిగి తమపై కేసులు పెట్టడం అన్యాయమని, పైగా ఈ ఘటన వెనుక ఎవరో ఉన్నారు అని అంటూ ఆరోపణలు చేయడం సరి కాదని అన్నారు. కు లం పేరుతో దూషించి కేసు పెడతారు అనే భయంతో వాళ్ళే తిరిగి కేసులు పెట్టారని అన్నా రు. తప్పుడు ఆరోపణలు చేస్తూన్న ఒక వర్గానికి మద్దతు తెలపడం సరైన పద్ధతికాదని అన్నారు. మీరు అవాస్తవాలను నమ్మితే మాకు అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగం ప్రకారం జరిగిన ఘటనపై న్యాయ పోరాటం చేసి అది జరిగిన దాడా చేసు కున్న దాడా అనే దానిపై మానవ హక్కుల సంఘా నికి పిర్యాదు చేసి విచారించమని కోరతామని కావున ఇప్పటికైనా నిజానిజాలు తెలుసుకుని మాట్లాడాలనీ కోరుతున్నట్లు రవికుమార్ అన్నారు.

# లారీ ఢీకొని వ్యక్తి మృతి



**పెద్దాపురం , జనవరి 06 , ( ప్రభాతవార్త )**

కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం వాలు తిమ్మాపురం రోడ్డులో లారీ ఢీ కొట్టడంతో వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. సామర్లకోట గణపతి నగరానికి చెందిన పెంకే అప్పారావు (65) బైక్ పై వెళ్తుండగా ఎదురుగా లారీ అతివేగంగా వచ్చి ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. మృతుడు పెద్దాపురం శివారు పట్టాభి ఆగ్రో రైస్ మిల్లులో పనిచేస్తుంటాడని సమాచారం. ప్రమాద ఘటనపై పెద్దాపురం ఎస్సై మౌనిక ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఏకాదశ రుద్రుల ప్రభల మహోత్సవాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించాలి

## ప్రభల తీర్థం పోస్టల్ కవర్ విడుదలకు సూత్రప్రాయ అంగీకారం : స్టాలిన్ బాబు


**అంబాజీపేట , జనవరి 06 , ( ప్రభాతవార్త ) :**

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం మొసలపల్లి పంచాయతీ పరిధిలోని జగ్గన్న తోటలో జరిగే పురాతన చరిత్ర కలిగిన ఏకాదశరుద్రుల ప్రభల మహోత్సవాన్ని రాష్ట్ర పండుగ (స్టేట్ ఫెస్టివల్)గా గుర్తించాలని వైసిపి రాష్ట్ర నాయకులు నేలపూడి స్టాలిన్ బాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన జగ్గన్నతోట ప్రభల తీర్థంనకు సంబంధించిన పోస్టల్ కవరును విడుదల చేసేందుకు భారత పోస్టల్ శాఖ సూత్ర ప్రాయంగా అంగీ కరించినట్లు ఆయన తెలిపారు. ఈ అంశంపై గతంలో తాను పోస్ట్ మాస్టర్ జనరల్, విశాఖపట్నం వారికి రాసిన లేఖకు స్పందించిన సంబంధిత శాఖ అధి కారులు ఈ మేరకు చర్యలు తీసుకొన్నట్లు తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కనుమనాడు జగ్గన్న తోటలో నిర్వహించే ఏకాదశరుద్రుల ప్రభల సకటాలతో ప్రపంచవ్యాప్తంగా కోనసీమకు ఖ్యాతిని తీసుకువచ్చిన ప్రభల తీర్థం అత్యంత ప్రాశస్యం కలిగినదని, కుల,మతాలకు అతీతమైన సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు.గత ఏడాది ఆనాటి ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రభల తీర్థం నమూనాతో ప్రత్యేక సకటాన్ని ఢిల్లీలో ప్రదర్శించిన విషయాన్ని గుర్తు చేశారు.ఈ ఈ ప్రభల మహోత్సవం, తీర్థమునకు హాజరయ్యే భక్తులకు మౌలిక వసతులు కల్పించి ముందస్తు ఏర్పాట్లు చేయాలని స్టాలిన్ బాబు సంబంధిత అధికారులను కోరారు.

# ఆదిత్య సివిల్ విభాగంలో అతిథి ఉపన్యాసం

**గండేపల్లి , జనవరి 06 , ( ప్రభాతవార్త ) :**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయంలోని సివిల్ ఇంజినీరింగ్ విభాగం కెఎల్ యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ సివిల్ ఇంజినీరింగ్ హెడ్ డాక్టర్ పి. పోలు రాజు నేతృత్వంలో బీటెక్ 2వ,3వ సంవత్సరాల విద్యార్థులకు అతిథి ఉపన్యాసాలను నిర్వహించారు. మొదటి ఉపన్యాసం, "మిక్సింగ్ ప్లేసింగ్ కాంక్రీట్ డ్యూరబిలిటీ సమయంలో ఫీల్డ్ మిస్టేక్స్, కాంక్రీట్ మిక్సింగ్ ప్లేస్‌మెంట్‌లో దీర్ఘ కాలిక మన్నిక నిర్మాణ సమగ్రతను నిర్ధారించడానికి సాధారణ లోపాలను నివారించడం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేసింది. రెండవ సెషన్, "రెట్రోఫిట్టింగ్ టెక్నిక్స్ ఉపయోగించి స్ట్రక్చరల్లీ డెఫిషియంట్ ఎలిమెంట్స్ యొక్క స్ట్రక్చరల్ పెర్ఫార్మెన్స్" అనే అంశంపై, ఆధునిక సివిల్ ఇంజనీర్లకు కీలకమైన నైపుణ్యం, వృద్ధాప్యం లోపభూయిష్ట నిర్మాణాలను బలోపేతం చేయడానికి వినూత్న పద్ధతులపై దృష్టి సారించింది.



ఉపన్యాసాలు విద్యార్థుల విద్యాపరమైన వృత్తిపరమైన అభివృద్ధికి అత్యంత సందర్భోచితంగా నిరూపించబడ్డాయి, వారి భవిష్యత్ కెరీర్‌లలో విలువైన ఆచరణాత్మక అంతర్దృష్టులను అందిస్తాయి. విద్యార్థులు మెటీరియల్‌తో చురుగ్గా నిమగ్నమై చర్చల్లో పాల్గొన్నారు. సివిల్ ఇంజినీరింగ్ యొక్క ఈ క్లిష్టమైన అంశాల గురించి లోతైన అవగాహనను పొందారు.ఈ కార్యక్రమంలో విభాగాధిపతి తో పాటు అందరు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# రావులపాలెం నూతన ఆర్టీసీ డిపో మేనేజర్‌గా రమణ



**రావులపాలెం , జనవరి 06 , ( ప్రభాతవార్త ) :**

రావులపాలెం ఆర్టీసీ డిపో మేనేజర్ గా జిజివి రమణ భాద్యతలు స్వీకరించారు. గతంలో డిపో మేనేజర్ పనిచేసిన కెడిఎమ్ఎస్ కుమార్ పదవీ విరమణ చేయడంతో అయిన స్థానంలో నూతన డిఎంగా జిజివి రమణ సోమ వారం భాద్యతలు చేపట్టారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రావులపాలెం డిపో పరిధిలోని ప్రయాణికులకు మెరుగైన బస్సు సౌకర్యం కల్పించదానికి కృషి చేస్తానని, ప్రయాణికులు తమ యొక్క ఫిర్యాదులతోపాటు సలహాలు సూచనలు ఇవ్వడానికి ది గురువారం ఉదయం 11:30 నుండి 12:30 గంటల మధ్యలో డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొబై ల్ నెంబర్ 9959225537 కు ప్రయాణికులు నేరుగా ఫోన్ చేసి వారి సమస్యలు, సలహాలు సూచనలు తెలియజేయాలని కోరారు.

# సమస్యల పరిష్కారానికి గ్రామ సభలు దోహదం : ఈఓపిఆర్డి చక్రవర్తి



**శంఖవరం , జనవరి 06 , ( ప్రభాతవార్త ) :**

గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గ్రామ సభ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవచ్చని శంకవరం మండలం ఈవో పిఆర్డి వాడరేవు చక్రవర్తి పేర్కొన్నారు. మండలంలోని నెల్లిపూడి గ్రామ పంచాయతీలో సోమవారం గ్రామసభ నిర్వహించారు ఈ సందర్భంగా నిర్వహించిన సభలో గ్రామస్తులు పలు సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు వాటిలో ప్రధానంగా గ్రామంలో డ్రైన్లు ఏర్పాటు చేయాలని ఉన్న డ్రైన్లు క్లీన్ చేయాలని త్రాగునీటి ట్యాంకులు క్లీన్ చేస్తూ సమస్యను పరిష్కరించాలని సింటెక్స్ ట్యాంకులు ఏర్పాటు చేయాలని వీధిలైట్లు ఏర్పాటు చేయాలని వంటి సమస్యలను సభ దృష్టికి తీసుకు వచ్చారు ఈ సందర్భంగా చక్రవర్తి మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బద్ది రామకృష్ణ పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు

# శృంగార వల్ల స్వామి ఆలయంలో శాంతి కల్యాణ మహోత్సవం

**పెద్దాపురం , జనవరి 06 , ( ప్రభాతవార్త ) :**



కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం, తొలి తిరుపతిగా ప్రసిద్ధి చెందిన శ్రీ శృంగారవల్లభ స్వామి దేవస్థానము నందు ధనుర్మాసం సందర్భంగా సోమవారం నాడు శ్రీ శృంగార వల్లభ స్వామి వారి కి లక్ష తులసి పూజ మరియు శాంతికరమై కళ్యాణ యజ్ఞ మహోత్సవం నిర్వహించారు. ఉదయం స్వామివారికి స్వస్తివాచకం,విష్వక్సేన పూజ,మండపారాధన, పంచామృత అభిషేకము, అగ్ని ప్రతిష్ఠాపన , లక్ష తులసిపూజ, అమ్మ వారికి కుంకుమార్చన, పూర్ణాహుతి, తదనంతరం శృంగార వల్లభ స్వామి వారి శాంతి కళ్యాణం మహోత్సవం, అశీర్వచనం, స్వామి వారి ఉంజలసేవ, దీపాలంకరణ సేవ, అన్నమాచార్యులు సంకీర్తనలు అతివైభవ ముగా జరిగాయి.శ్రీ



స్వామివారిని పుష్పాలతో విశేషంగా అలంకరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు,పెద్దింటి నారాయణాచార్యులు, పెద్దింటి గోపాలాచార్యులు(కన్నబాబు) మరియు గ్రామస్తులు సహకారంతో భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసిన టిఈఓ వడ్డీ శ్రీనివాస్ తెలిపారు.

# ఆర్ వెంకటాపురంలో రీ సర్వే పై అవగాహన ర్యాలీ

**రౌతులపూడి , జనవరి 06 , ( ప్రభాతవార్త ) :**

మండలంలోని దిగువశివాడ పంచాయతీశివారు ఆర్.వెంకటాపురంలో 4వ విడత నిర్వహించే రీ సర్వేపై సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ రెవెన్యూ గ్రామంలో భూములు కలిగి ఉన్న రైతులు మంగళవారం జరిగే గ్రామ సభకు హాజరుకావాలని ర్యాలీ ద్వారా తెలియజేశారు. ప్రతి ఒక్కరు గ్రామసభలో పాల్గొనాలని డిప్యూటీ తాసిల్దార్ ఎస్వీ నరేష్ పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ వై రాజ శేఖర్ రావు, గ్రామ రెవిన్యూ అధికారి కె.గోవింద్ కుమార్,




గ్రామ సచివాలయ సర్వేయర్లు ఏ మణికంఠ కేశవ రావు, ఎల్‌శివ, గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి సంప్రదాయాలు భావితరాలకు అందించాలి : మంత్రి సుభాష్



**రామచంద్రపురం , జనవరి 06 , ( ప్రభాతవార్త )**

మన సంస్కృతీ సాంప్రదాయాలను భావి తరాలకు అందించి వాటిని సంరక్షించాలనే సంకల్పంతో జనవరి 12 నుంచి 14 వరకూ రామచంద్రపురంలోని వి.ఎస్.ఎం కళాశాల ప్రాంగణంలో సంక్రాంతి ఉత్సవ్ 2కె 25 పేరుతో మెగా సంబరాలు నిర్వహిస్తున్నట్టు కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. సోమవారం రామచంద్రపురం క్యాంపు కార్యాలయంలో సంక్రాంతి ఉత్సవ్ 2కె 25 గోడ పత్రిక ను ఆవిష్కరించారు. అనంతరం మంత్రి సుభాష్ మాట్లాడుతూ తెలుగు ప్రజలకు సంక్రాంతి పండుగ చాలా ప్రత్యేకమైనదని,ఆ పండుగ ప్రత్యేకత భావితరాలకు తెలియజేయడంతో పాటు, రామచంద్రపురం నియోజకవర్గంలోని ప్రజలంతా ఉత్సాహంగా,ఉల్లాసంగా సంక్రాంతి పండుగ జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు.సంక్రాంతి ఉత్సవ్ 2కె 25 వేడుకలు భోగి మంటలతో ప్రారంభమై మహిళలకు

**- సంక్రాంతి సంబరాలకు వేదికగా వి.ఎస్.ఎం కళాశాల**

ముగ్గుల పోటీలు, యువతీ యువకుల కొరకు సంగీతా విభావరి, పిల్లల మనసును దోచేచూడ చక్కని ఆటలు, గోదావరి జిల్లాల ఆత్మీయ ఆతిథ్యాన్ని అందరికీ పరిచయం చేసేలా రకరకాల పిండి వంటలు, పిల్లలకు పతంగులు, వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు, జబర్దస్త్ కామెడీ షోలు వంటి వినోదభరితమైన కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. మహిళలకు ముగ్గుల పోటీ ఏర్పాటు చేసి బహుమతులు అందజేస్తామన్నారు. మూడు రోజుల పండగ సంబరాలకార్యక్రమాల పూర్తి వివరాలు తెలియజేస్తా మన్నారు.రామచంద్రపురం నియోజకవర్గం ప్రజలు ఐక్యతతో, సుఖ సంతోషాలతో జీవించాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. వి.ఎస్.ఎం కళాశాల ప్రాంగణంలో అంగరంగ వైభవంగా జరిగే సంక్రాంతి వేడుకల్లో మహిళలు, పిల్లలు, యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని,మరుగున పడుతున్న మన సంస్కృతీ సాంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు వారసత్వంగా అందించే ఈ బృహత్తర కార్యక్రమంలో పాల్గొనాలని మంత్రి వాసంశెట్టి పిలుపునిచ్చారు.గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో కూటమి మహిళా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని మహిళలు, పిల్లల కోసం పలు సాంస్కృతిక కార్య క్రమాలు ఏర్పాటుచేసిన మంత్రి సుభాష్‌కు కృతజ్ఞతలు తెలిపారు..

# "అవినీతి పితామహుడు జగ్గిరెడ్డి"



**- ఆయన ఆరోపణలు వింటుంటే గురువింద గింజ సామెత గుర్తు చేస్తోంది**

**- అభివృద్ధిని చూసి ఓర్వలేక తప్పుడు ఆరోపణలు : ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**

**రావులపాలెం , జనవరి 06 , ( ప్రభాతవార్త ) :**

అవినీతికి ఆద్యులు జగన్, జగ్గిరెడ్డి గత వైసీపీ ప్రభుత్వంలో ఇసుకను ఆదాయ వనరుగా మార్చుకుని వైసీపీ నేతలు వేల కోట్లు దోచుకున్నారని అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ధ్వజమెత్తారు. నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఇసుకను ఉచితంగా అందించడంతో ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తుంటే అది చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి వంటి వైసీపీ నాయకులు ఆరోపణలు చేయడం గురివింద గింజ సామెతను గుర్తు చేస్తోందని ఎద్దేవా చేశారు రావులపాలెం టీడీపీ క్యాంపు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనపైనా, ముఖ్యమంత్రి చంద్రబాబుపైనా మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి చేసిన విమర్శలను ఖండించారు. నియోజకవర్గంలో కూటమి పార్టీలు కలిసి కట్టుగా పనిచేసి అభివృద్ధికి, ప్రజలకుసేవ చేసేందుకు ముందుకు వెళ్తుంటే మా అన్నదమ్ములను చూసి పచ్చకామెర్ల వారికి లోకంఅంతా పచ్చగా కనిపిస్తుందనే చందాన జగ్గిరెడ్డి ఆరోపణలతో తన అక్కసు చూపిస్తున్నారన్నారు. రాష్ట్రంలో జగన్, కొత్తపేట నియోజకవర్గంలో జగ్గిరెడ్డి చేసిన అవినీతిని భరించలేకే కూటమికి, తనకు ప్రజలు భారీ విజయాన్ని ఇచ్చారన్నారు. ప్రజలకు ఇసుకను ఉచితంగా పంపిణీ చేస్తుంటే అవినీతి పితామహుడైన జగ్గిరెడ్డి ఇసుకలో అవినీతి జరిగిందనడం సిగ్గు చేటన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో నదులలో ఇసుకను అక్రమంగా తరలించి కోట్లు గడించడమే కాకుండా అనుమతులకు విరుద్ధంగా నదులలో చెరువులను తలపించేలా ఇసుక తవ్వకాలు చేసి ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోవడానికి కారణమ య్యారని ఆరోపించారు. ప్రజలకు ఉచితంగా ఇసుకను సరఫరా చేయాలని ప్రభుత్వం కొత్త పాలసీ తీసుకు వచ్చిందని అందులో లోటుపాట్లు ఉంటే విమర్శనాత్మకంగా స్పందిస్తే సరిచేసుకుంటామని, అదుపుతప్పి మాట్లాడితే మాత్రం సహించేది లేదని హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో జొన్నాడలో అక్రమంగా నిల్వ చేసిన ఇసుక గుట్టల దగ్గర చంద్రబాబు నాయుడు సెల్ఫీ తీసుకున్నారని, అయితే ప్రజలకు ఉచితంగా ఇసుక సరఫరా చేస్తున్న ర్యాంపుల వద్దకు వెళ్లి మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి సెల్ఫీ తీసుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజలకు సమస్యలు ఉంటే నేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు గానీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు, ఎమ్మెల్యేలను నేరుగా కలుసుకుంటారని పరదాలు కట్టుకుని తిరిగే ప్రభుత్వం కాదని సత్యానందరావు చమత్కరించారు. ఇకనైనా తప్పుడు ఆరోపణలు, అసత్య ప్రచారాలు మాని చేసిన తప్పులను సరిదిద్దుకోవాలని సత్యానందరావు జగ్గారెడ్డికి సూచించారు. లేనిపక్షంలో తగు రీతిలో సమాధానం చెబుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు గుత్తుల పట్టాభి రామారావు, చిలువూరి సతీష్ రాజు, కరుటూరి నరసింహారావు, కేత శ్రీను, కాసా విజయసాగర్, ముత్యాల బాబ్జి, సిద్దిరెడ్డి శ్రీనివాస్, కంఠంశెట్టి శ్రీనివాస్, ధరణాల రామకృష్ణ, జక్కంపూడి వెంకటస్వామి, పల్లి ఏసు, మెర్ల గోపాలకృష్ణ, బూసి భాస్కర రావు, మేడపాటి కాసు పెద సుబ్బిరెడ్డి,బులి కొండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులోకి ఇసుక



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , జనవరి 06 , ( ప్రభాతవార్త ) :**

జిల్లాలో 9 డిసిల్టేషన్ పాయింట్లు వద్ద 6,47,252 మెట్రిక్ టన్నులు ఇసుక అందుబాటులో ఉందని, త్వరలో మరో 10 ఒపెన్ రిచెస్, ఆరు సెమీ మెకన్నైజ్డ్ రిచెస్ 77 లక్షల మెట్రిక్ టన్నులు ఇసుక అందుబాటులో తీసుకొని రావడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. సోమవారం రాత్రి జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, వినియోగదారుల అవసరాలకి, ప్రభుత్వ ప్రాధాన్యతా పనులు చేపట్టడం కోసం , ఇతర జిల్లాలకు డిమాండ్ కు అనుసరించి ఇసుక సరఫరా విధానం లో మార్గదర్శకాల మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.హొ ప్రస్తుతం జిల్లాలో 9 డిసిల్టేషన్ పాయింట్లు వద్ద 6,47,252 మెట్రిక్ టన్నుల ఇసుకను అందుబాటులో ఉంచామని, ఇందుకు 115 బోట్స్ మ్యాన్ సొసైటి లకు కాల పరిమితితో కూడిన అనుమతులు జారీ చేశామని తెలిపారు. ఆలోగా వారు ఇసుక సరఫరా చెయ్యాల్సి ఉంటుందన్నారు. ఖచ్చితంగా బోట్స్ మ్యాన్ సొసైటిలు మార్గదర్శకాలు పాటించేలా చూడాలనీ, రవాణా వ్యవస్థ నేపథ్యంలో ర్యాంపు ల వద్ద అనువైన వాతావరణం కల్పించడం సంబంధిత ఏజెన్సీ లే తీసుకోవాలని ఆదేశించారు.చట్టబద్ధమైన అనుమతులతో కూడిన 10 సెమీ మెకాన్నైజెడ్ ఒపెన్ రిచెస్ ద్వారా 57,82,950 మెట్రిక్ టన్నుల ఇసుకను అందుబాటులో ఉండేలా పబ్లిక్ హియరింగ్ చేపట్టాలని, అందుకు అనుగుణంగా టెండర్ ప్రక్రియ చేపట్టాలన్నారు. కొత్తగా గుర్తించిన కడియం - వేమగిరి , పెరవలి-తీపర్రు ఏఅండ్‌బి, నిడదవోలు - జీడిగుంట ఏఅండ్ బి , పందలపర్రు నమూనా ప్లాన్ తయారు చేసి టెండర్ ప్రక్రియ చేపట్టాలన్నారు. పడవల ద్వారా నడపడానికి ఫోర్ షోర్ ప్రాంతం దాటిహొ డి సిల్టేషన్ కోసం అవకాశం ఉన్న రీచ్ లను చైనేజ్ ను అనుసరించి ర్యాంపు పాయింట్స్ గోదావరీ హెడ్ వర్క్స్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గుర్తించిన వాటిపై తగిన అనుమతులు కు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు, అదనపు ఎస్పి ఎన్ బి ఎమ్ మురళీ కృష్ణ, ఆర్డీవోలు ఆర్ కృష్ణ నాయక్ , రాణి సుస్మిత , జిల్లా మైన్స్ అధికారి డి. ఫణి భూషణ్ రెడ్డి, ఈ ఈ (ఇరిగేషన్ రివర్ కన్సర్వేటరీ) ఆర్ కాశీ విశ్వేశ్వర రావు, జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్,హొ జిల్లా ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారి బి వి గిరి, ఇన్చార్జి డిపివో ఎమ్. నాగలత తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదాల నివారణకు అందరూ సహకరించాలి : సీఐ వైఆర్‌కె శ్రీనివాస్

**కిర్లంపూడి , జనవరి 06 , ( ప్రభాతవార్త ) :**

రోడ్డు ప్రమాదాల నివారణకు అందరూ సహకరించాలని కిర్లంపూడి చి,జగపతినగరం, రాజుపాలెం గ్రామాలకు చెందిన ఆటో డ్రైవర్లకు జగంపేట సీఐ వై ఆర్ కె శ్రీనివాస్ సూచించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, పెద్దాపురం డి.ఎస్.పి శ్రీహరి రాజు ఆదేశాల మేరకు జగ్గంపేట సర్కిల్ పరిధిలో ని అన్ని మండలాలలో ఆటో డ్రైవర్లతో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు ఈ సందర్భంగా సిఐ చెప్పారు. ప్రస్తుత పరిస్థితులలో ఆటో ప్రమాదాల కన్నా ద్విచక్ర వాహన ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ఆటో డ్రైవర్లు ప్రతి ఒక్కరూ డ్రైవింగ్, లైసెన్స్ ఇన్సూరెన్స్, యూనిఫామ్ విధిగా కలిగి ఉండాలన్నారు. ఆటో డ్రైవర్ కి ఇరువైపులా ప్యాసింజర్లను ఎక్కించుకోవడం నేరమన్నారు. అటువంటి తప్పు చేయవద్దన్నారు. ఎక్కడైనా ఏదైనా రోడ్డుప్రమాదం జరిగితే వెంటనే తనకు సమాచారం అందజేయాలని ఆటో డ్రైవర్లకు తన ఫోన్ నెంబర్ను అందజేశారు. ఆటోలో ప్రయాణించే మహిళలు, మైనర్ బాలికల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించి ప్రమాదరహిత నియోజకవర్గంగా జగ్గంపేట నియోజకవర్గాన్ని తీర్చిదిద్దాలన్నారు. రైతలు తమ పశు



వులను సాయంత్రం ఐదు లోపులో ఇంటికి చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. చీకట్లో రోడ్డుపై గేదెలు కనిపించకపోవడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ఈ విషయంలో రైతులు తమకు సహకరించాలని కోరారు. అదేవిధంగా వచ్చే ఉగాది కి ఆదర్శ ఆటో డ్రైవర్లను గుర్తించి పురస్కారాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ సంక్రాంతిని కుటుంబ సభ్యులతో సాంప్రదాయ బద్ధంగా జరుపుకోవాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని,ఇప్పటికే గతంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని గుర్తించి బైండోవర్ కేసు నమోదు చేశామన్నారు. ఆయన వెంట హెడ్ కానిస్టేబుల్ వెంకటరమణ కిర్లంపూడి స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# యేడిదకు మెగాస్టార్ అభినందనలు



**అమలాపురం , జనవరి 06 , ( ప్రభాతవార్త ) :**

రాష్ట్ర చిరంజీవి యువత ఉపాధ్యక్షులు యేడిద శ్రీనుకు హైదరాబాదులో మెగాస్టార్ చిరంజీవిని కలిశారు. ఈ సందర్భంగా గేమ్ చేంజర్ ప్రీ రిలీజ్ ఈవెంట్ విజయవంతం అవ్వడానికి కృషి చేసిన అందరికీ ఆయన అభినందనలు తెలిపారు. అలానే ఎన్నో దశాబ్దాలుగా మెగా ఫ్యామిలీ అభిమాన సంఘాలకు సేవలందిస్తూ,మరో పక్క జనసేన పార్టీ అమలాపురం మున్సిపల్ కౌన్సిలర్ గా మంచి పేరు సంపాదించిన యేడిద శ్రీను ని చిరంజీవి ప్రత్యేకంగా అభినందించారు.అలాగే ప్రజలకు మరిన్ని ఉన్నత సేవలు అందించాలని ఆకాంక్షించారు.

# పిఏసిఎస్ చైర్మెన్ గా వెంకటేశ్వరరావు

**సీతానగరం , జనవరి 06 , ( ప్రభాతవార్త ) :**

సీతానగరం ప్రాదమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా మట్ట వెంకటేశ్వర రావు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. మండలంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన సీతానగరం పిఏసిఎస్ కి ఎన్నిక కావడం చాలా ఆనందదాయకమని రైతులకు నిరంతరం పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అలాగే తనను ఎంపిక చేసిన రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ, బత్తుల వెంకట లక్ష్మీ లకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని వెంకటేశ్వరరావు తెలిపారు. మండల వ్యాప్తంగా పలువురు కూటమి



నాయకులు వెంకటేశ్వర రావు ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# మీకోసం అర్జీదారునికి సంతృప్తికరమైన సేవలు అందించాలి : జాయింట్ కలెక్టర్ టీ నిశాంతి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , జనవరి 06 , ( ప్రభాతవార్త ) :**

మీకోసం అర్జీలు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా విచారించి అర్జీదారుని సంతృప్తికర స్థాయిని మెరుగు పరిచి రీ ఓపెన్ ఆస్కారం లేకుండా జిల్లాను ముందంజలో నిలపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి జిల్లా స్థాయి అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం ఆమె 22 మండలాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రజా సమ స్యల పరిష్కార వేదిక పనితీరు, రెవెన్యూ సదస్సుల ఫిర్యాదుల పనితీరుపై సమీక్షించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి శాఖ బృంద స్ఫూర్తితో జిల్లా స్థాయి నుండి సచివాలయ స్థాయి వరకు అర్జీల విచారణ ఫోటోలు అప్లోడింగ్ ప్రతిరోజు తమ లాగిన్ కు వచ్చిన దరఖాస్తులు తమ శాఖ పరిధిలోనివా, కాదా విశ్లేషణ చేయాలని, తమ శాఖకు పరిధిలోనిదైతే క్షేత్రస్థాయి విచారణను గడువులోగా పూర్తి చేసి ఎండార్స్మెంట్స్ తో నాణ్యతతో క్లోజ్ చేయాలని ఆదేశించారు. మంత్రులు నుండి వచ్చే గ్రీవెన్స్ కు ప్రాధాన్యత నివ్వాలని అటువంటి సమస్యలను జిల్లా స్థాయి అధికారి స్వయంగా నాణ్యతతో క్లోజ్ చేయాల్సి ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. పి జి ఆర్ ఎస్ అర్జీలపై గత డిసెంబర్ నెలలో ఆడిట్ నిర్వహించడం జరిగిందని గడువు దాటిన అర్జీలు లేకుండా నోడల్ అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు, అన్ని



పారామీటర్లను విశ్లేషించి అర్జీదారుడు సంతృప్తి చెందేస్థాయిలో మాత్రమే పరిష్కార సరళి ఉండాలని సూచించారు. ఏపీ సేవా సర్వీసెస్ పిజిఆర్ఎస్ సర్వీసెస్ పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. దరఖాస్తుల నమోదులో అర్జీదారుల సెల్ నెంబర్లు పారామీటర్ల రిమార్కులు స్పష్టంగా నమోదు చేయాలన్నారు. జిల్లాస్థాయి అధికారులకు పీజీఆర్ఎస్ అమలు తీరులో సందేహాలు ఉన్నట్లయితే జిల్లా నోడల్ అధికారి వారిని సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు రెవెన్యూ సదస్సుల నిర్వహణలో తాసిల్దార్లు పూర్తిస్థాయిలో హాజరు కావాలని ఆదేశించారు. ఇప్పటివరకు నిర్వహించిన రెవెన్యూ సదస్సుల పనితీరు పట్ల ఆశించిన స్థాయిలో సంతృప్తి లేదని పనితీరు మెరుగుపరుచుకోవాలని ఆదేశించారు ఎంపీడీ వోలు ఈ కేవైసీ, మిస్సింగ్ ఎంప్లాయిస్, సిటిజన్ ఇన్ హౌస్ హెూల్డ్ ప్రక్రియలపై ప్రత్యేక ఫోకస్ పెట్టాల న్నారు. జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ప్రత్యేక చొరవతో విద్యార్థినీ విద్యార్థుల కొరకు కోనసీమ క్రీడోత్సవాలు ఆటలతో ఆరోగ్యం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఈనెల 7, 8, 9 తేదీలలో మండల స్థాయిలో ఈ పోటీలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ఎంపీ డీవోలు ఎంఈఓలు సంబంధిత ప్రధాన ఉపాధ్యాయులు ఈ క్రీడల నిర్వహణలో కీలక భూమిక పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి శివ శంకర్ ప్రసాద్ డ్రామా పీడీ మధుసూదన్ ఐసిడిఎస్‌పిడి ఝాన్సీరాణి, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ దుర్గారావు దొర కలెక్టరేట్ ఏవో కే కాశీ విశ్వేశ్వరరావు డిఎల్‌డివో మరియు జిల్లా పిజిఆర్ఎస్ నోడల్ అధికారి ఎస్ త్రినాధరావు, ఎస్ డి సి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.


**KAKINADA MUNICIPAL CORPORATION**

**WALK-ININTERVIEW**

Roc.No.6484/2024/F1 Dt.03-01 -2025.

For the posts of Medical Officer (Ayurveda) (Purely on Contract Basis) to work at B.V.M. Dispensary, Kakinada.

| S.No. | Post Name | Category | Qualifications |
| --- | --- | --- | --- |
| 1. | Medical Officer | OC(GEN) | 1. Ayush Registration.<br>2. Experience Certificate |

Interested and Eligible Candidates may attend the Walk-In Interview to be held at 3.00PM on Dt. 09-01-2025 at Health Officer Chamber, Municipal Corporation, Nehru Bala Bhavan, Gandhi Nagar, Kakinada along with filled in application form, attested copies of testimonials & Bio-data.

For further details contact in Public Health Section, Municipal Corporation, Nehru Bala Bhavan, Gandhi Nagar, Kakinada during the office working hours & days.


Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,“Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps



# పిల్లల్లో అంతరిక్ష రంగం పట్ల ఆసక్తి..

అంతరిక్షం.. చాలామంది పిల్లలు ఆసక్తి చూపే సబ్జెక్ట్ ఇది! అయితే ఆర్థిక స్థోమత లేక, సరైన గైడెన్స్ కరువై ఎంతో మంది విద్యార్థులు ఈ రంగాన్ని ఎంచుకోలేకపోతున్నారు. మరికొందరిలో ప్రాథమిక అవగాహన లేక స్టెమ్ అంటేనే భయపడుతున్నారు. అందుకే ఈ గ్యాప్‌ను పూరించడానికి కంకణం కట్టుకున్నారు ఐఏఎస్ అధికారిణి డాక్టర్ నిధి పటేల్. 2018 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ఆమె.. ప్రస్తుతం హిమాచల్ ప్రదేశ్ బిలాస్‌పూర్ జిల్లా అడిషనల్ డిప్యూటీ కమిషనర్ విధులు నిర్వహిస్తున్నారు. ఈ ఉద్దేశ్యంతోనే అక్కడి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే చిన్నారులను శాస్త్ర సాంకేతిక రంగాల్లో ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవతో ఓ "స్పేస్ ల్యాబ్‌కు శ్రీకారం చుట్టారామె. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్‌కి నాయకత్వం వహిస్తున్న ఆమె... ఈ వేదికగా అక్కడి బాలబాలికల్లో అంతరిక్ష రంగం పట్ల ఆసక్తి చూపు తున్నారు. మరి, ఈ కార్యక్రమం గురించి నిధి ఏం చెబుతున్నారో తెలుసుకుందాం. ..

స్కూల్లో చెప్పే పాఠాల కంటే ప్రయోగాత్మక శిక్షణలో బోధించినప్పుడే పిల్లలకు సబ్జెక్టు గురించి లోతుగా అర్థమవుతుంది. ఇక భవిష్యత్తులో శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించాలనుకునే చిన్నారులకూ తాము ఎంపిక సబ్జెక్టుపై పట్టు పెరగాలంటే ప్రాథమిక అవగాహన ఉండటం ముఖ్యం. అలా అంతరిక్ష పరిశోధనను కెరీర్‌గా ఎంచుకోవడానికి విద్యార్థులకు ఈ రంగంపై కనీస అవగాహన కల్పించడమే తన లక్ష్యంగా పెట్టుకున్నారు కలెక్టర్ నిధి పటేల్.

**ఆలోచన అప్పుడే పుట్టింది!** ప్రస్తుతం హిమాచల్ ప్రదేశ్‌లోని బిలాస్పూర్ జిల్లా అడిషనల్ డిప్యూటీ కమిషనర్ విధులు నిర్వర్తిస్తున్న నిధి.. ఈ ఆశయంతోనే అక్కడి ఘుమార్వీ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వోన్నత పాఠశాలలో ఓ 'స్పేస్ ల్యాబ్' ఏర్పాటు చేశారు. ఈ ఏడాది ఆరంభంలో నెలకొల్పిన ఈ ల్యాబ్కు మార్గదర్శకత్వం అందించారు. అంతేకాదు.. ఆ రాష్ట్రంలోనే తొలి స్పేస్ ల్యాబ్‌లో పేరుగాంచిన ఈ ప్రాజెక్ట్ వేదికగా వందల సంఖ్యలో యువత అంతరిక్ష రంగానికి సంబంధించిన ప్రాథమిక అవగాహన పెంచుతున్నట్లు చెబుతున్నారు. గతేడాది జులైలో చంద్రయాన్3 ప్రయోగం విజయవంతమైనప్పుడే స్పేస్ ల్యాబ్ ఆలోచన పుట్టింది. అయితే ఈ తరహా పొరుగు రాష్ట్రంలోనూ ప్రజలు ఆ తర్వాత తెలుసుకున్నా.. మరోవైపు ఇస్రో చేపడుతోన్న 'యువికా ప్రోగ్రామ్' ముఖ్యోద్దేశం కూడా యువతను అంతరిక్ష రంగంలో ప్రోత్సహించడమే! గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న చిన్నారులు బడికెళ్లి పాఠాలు నేర్చుకోవడమే బరువుగా, బోరింగ్గా ఫీలవుతుంటారు. అలాంటి వారికి అంతరిక్ష రంగానికి సంబంధించిన ప్రాథమిక అంశాలను ప్రయోగాత్మకంగా పరిచయం చేస్తే.. వారిలో చదువు, పాఠశాల పట్ల ఆసక్తిని పెంచింది. వాళ్ల ఉత్తర్ణత శాతం కూడా పెరుగుతుంది. అలాగే సైన్స్ను పాఠాల రూపంలో చెబితే ఎవరికైనా బోరింగ్ గానే ఉంటుంది.. అదే ప్రయోగాత్మక శిక్షణలో నేర్పిస్తే కాన్సెప్ట్‌ను చక్కగా అర్థం చేసుకో వచ్చు. చేయగలరు.. సబ్జెక్టును నేర్చుకోవాలన్న ఆసక్తి కూడా వారిలో పెరుగుతుంది. స్పేస్ ల్యాబ్ ముఖ్యోద్దేశం కూడా ఇదే! అంటున్నారు నిధి.

**మినీ అంతరిక్షం!** ఈ ఏడాది ప్రారంభంలో ఈ ల్యాబ్కు శ్రీకారం చుట్టారు నిధి. ప్రయోగశాలలో ఎలాగైతే ప్రతి విషయాన్నీ ప్రయోగాత్మక పద్ధతుల్లో నేర్చుకుంటారో... స్పేస్ ల్యాబ్లోకి ప్రవేశించిన విద్యార్థులూ అంతరిక్షంలో గడిపిన సంతృప్తిని పొందుతారంటు న్నారీ కలెక్టరమ్మ. ఈ స్పేస్ ల్యాబ్ చిన్న సైజు అంతరిక్షాన్ని పోలి ఉంటుంది. టెలిస్కోప్స్, డ్రోన్లు, త్రీడీ ప్రింటర్స్, చంద్రయాన్ 3, ప్రగ్యాన్ రోవర్, మంగళ్యాన్, పీఎస్ఎల్వీ లాంచ్ వెహికల్స్ వంటి ఇస్రో ఇప్పటిదాకా చేపట్టిన వివిధ ప్రయోగాలకు సంబంధించిన నమూనాలెన్నో ఈ ల్యాబ్లో పొందుపరిచాం. ఈ ల్యాబ్లోకి అడుగుపెట్టిన ప్రతి విద్యార్థి కాసేపు రోదసిలో గడిపినట్లుగా ఫీలవుతుంటాడు. అలాగే రోబోటిక్స్, ఉపగ్రహాల ద్వారా వాతావరణ పరిస్థితుల్ని విశ్లేషించడం, వ్యవసాయ భూముల పర్యవేక్షణ, అత్యంత అధునాతనమైన సాంకేతికత.. తదితర అంశాల పైనా ఇక్కడి నిపుణులు విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. ఇలా చిన్నారుల్లో అంతరిక్ష రంగం పట్ల ఆసక్తి పెంచేందుకు.. భవిష్యత్ శాస్త్రవేత్తలు, ఇంజినీర్లను తయారుచేసే లక్ష్యంతో మా స్పేస్ ల్యాబ్ పనిచేస్తోంది.. అంటున్నారు నిధి.

**వాళ్లకు 'ఇస్రోఖి టూర్!** ఈ ఏడాది కాలంలోనే ఇక్కడి వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 900 మంది విద్యార్థులు ఈ అంతరిక్ష ప్రయోగశాలను సందర్శించి స్ఫూర్తి పొందినట్లు చెబుతున్నారు. అంతేకాదు.. విద్యార్థులను ఏటా ఇస్రో సందర్శనార్థం తీసుకెళ్తున్నట్లూ చెబుతోన్న ఆమె.. ఈ ఏడాది జులైలో తొలి విడతలో భాగంగా పది మంది విద్యార్థులను అహ్మదాబాద్‌లోని స్పేస్ అప్లికేషన్ సెంటర్ (ఎస్ఏసీ)కి తీసుకెళ్లడం కోసం.. అక్కడి శాస్త్రవేత్తలు, నిపుణులను కలిసి చర్చించే అవకాశం ఉంది. వివిధ రంగాల్లో స్థిరపడినా సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతో ఐఏఎస్, ఐపీఎస్‌లుగా తమ కెరీర్‌ని మార్చుకుంటున్నారు ఎంతోమంది మహిళలు నిధి పటేల్ కూడా ఇదే కోవకు చెందుతారు. ఈమెది అహ్మదాబాద్. మొదట వృత్తిరీత్యా డాక్టర్ అయిన నిధి.. కలెక్టర్గా ప్రజా సేవ చేయాలనే లక్ష్యంతో 2017లో యూపీఎస్సీ పరీక్ష రాశారు. కోచింగ్ తీసుకోకుండానే తొలి ప్రయత్నంలోనే 34వ ర్యాంకు సాధించారు. తొమ్మిది నెలలు కష్టపడి చదివి ఆమె ఈ విజయం సాధించింది. 2018లో హిమాచల్ ప్రదేశ్‌లోని ఉనా జిల్లాలో సబ్ డివిజనల్‌గా తొలి పోస్టింగ్‌ను అందుకున్న ఆమె ప్రస్తుతం ఇక్కడి బిలాస్‌పూర్ జిల్లా అడిషనల్ డిప్యూటీ కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. కావాలనే స్పేస్ ల్యాబ్స్ నెలకొల్పి.. ఇక్కడి గ్రామీణ విద్యార్థులను శాస్త్రసాంకేతిక రంగాల్లో ప్రోత్సహిస్తున్నారు. అంతరిక్ష రంగమంటే



నాకూ ఆసక్తే. కానీ రోజుల్లో నేను స్కూల్లో చదువుకొనే ఇస్రోను సందర్శిస్తే అవకాశం నాకెప్పుడూ రాలేదు. అలాంటిది ఈ కాలపు పిల్లలకు దొరికిన వారు సద్వినియోగం చేసుకోవాలి. స్పేస్ సైన్స్ ఆసక్తి ఉన్న రంగమే కాదు.. ఉన్నత భవిష్యత్తు రంగం కూడా! ఇదే కాదు.. సంగీతం, డ్యాన్స్, పెయింటింగ్, నటన, సివిల్స్.. పిల్లలకు దేనిపై ఆసలు ఉంటే అందులో ప్రోత్సహించాల్సిన బాధ్యత అటు వారి తల్లిదండ్రులకు, ఇటు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకూ ఉంది.. అప్పుడే వాళ్లు కోరుకున్న రంగాల్లో అద్భుతాలు ఉంటాయి. దేశ అభివృద్ధి పథంలో నడిపించగలుగుతారు.. అంటూ తన మాటల తోనూ నేటి తల్లిదండ్రుల్లో స్ఫూర్తి నింపుతున్నారీ కలెక్టరమ్మ. ◻

## తిరుప్పావై

### 23వ పాశురము



మారి మలై ముళ్ళల్ మన్నిక్కిడ
న్దుఱంగుమ్
శీరియశింగమఱివిత్తుత్తీ విళిత్తు
వేరిమయిర్ పొంగవెప్పాడుమ్
పేరుదఱి,
మూరి నిమిర్న్దు ముళంగి పుఱప్పట్టు
పోదరుఉమాపోలే నీపూవై ప్పూవణ్ణా,
ఉన్
కోయిల్ నిన్ఱింగనే పొందరుళి,
కోప్పుడైయ
శీరియ శింగాసనత్తిరున్దు. యామ్‌వన్ద
కారియ మారాయ్ న్దరుళేలో
రెమ్బావామ్

శౌర్యముగల సింహం పర్వతగుహలో నిదురించు చున్నది. అది మేల్కొన్నది. అటు ఇటు చూచింది. పరిమళ ముగల వెంట్రుకలను నిగుడుగా దులుపుకుంది. బాగుగా సాగింది. గర్జించింది. వెలుపలికి రా. శ్రేష్టమైన మనోహర మైన సింహాసనముపై కూర్చో. మేము వచ్చిన పనిని తెలు సుకో. మాపై దయచూపు.

ఫలం: "అధికారప్రాప్తి"

## రంగ వల్లి



15 చుక్కలు
3. వరసలు
3 వచ్చే వరకు సరి చుక్కలు



ఎం., సాయిజయంతి రెడ్డి
సైపురం, నెల్లూరు



16 చుక్కలు
4. వరసలు
అటు ఇటు వదిలి 4 వరకు



- వసంత
సీతారాంబాగ్



22చుక్కలు,
6 వరుసలు, ఇటు
అటు వదిలి 6 వరకు



లక్ష్మి ప్రసన్న బి.ఎన్.రెడ్డినగర్, హైద్రాబాద్

### ముగ్గులకు ఆహ్వానం

మా చిరునామా : ఎడిటర్, 'చెలి' వార్త, నం.396,
లోయర్‌ట్యాంక్ బండ్, డిబిర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80.
e mail: cheli@ vaartha.com

## ఆ నొప్పికి గమ్మీలు



పీరియడు ముందు 5 నుంచి 11 రోజుల మధ్య కనిపించే ప్రీమెన స్ట్రువల్ సిండ్రోమ్‌వల్ల కోపం, ఒత్తిడి, ఆందోళన, మూడ్స్ వింగ్స్, ఫుడ్ కేవింగ్స్, నిద్రలేమి లక్షణాలు మనల్ని చుట్టుముడతాయి. కండరాల అలసట, ఛాతీ నొప్పి, తలనొప్పి, యాక్నే, కడుపు ఉబ్బరం... కడుపు బాధి స్తుంది. వీటి నుంచి గమ్మీస్తో ఉపశమనం పొందొచ్చు. వీటిల్లోని సివిటమిన్ బ్లీడింగ్ సజావుగా అవడానికి సాయపడుతుంది. దాంతో నొప్పి తక్కువగా ఉంటుంది. మెగ్నీషియం, సల్ఫేట్ నిద్రలేమిని దూరం చేస్తుంది. వీటిలోని బి6 విటమిన్ అధిక ఆకలిని నియంత్రిస్తుందట. అయితే వీటిని వైద్యుల సలహా తీసుకోవడం మంచిది. ◻

## బెల్లం మంచిదట..



తీపి తినా లను కుంటే బదులు బెల్లాన్ని ఉపయోగిస్తుంటారు చాలా మంది. రుచితో పాటు ఆరోగ్యాన్నీ అందించే బెల్లం మన శరీరానికి ఎన్నో రకాలుగా మేలు చేస్తుంది. నిపుణులు.

- ఇందులో కాల్షియం ఉంటుంది. ఇది ఎముకలను దృఢంగా ఉంచుతుంది. బెల్లంలో ఉండే ఇనుము, పాస్ఫరస్ రక్తహీనత ఎదురుకాకుండా చేస్తుంది. రక్తాన్ని శుద్ధి చేసే గుణం దీనికి ఉంది... గర్భిణులు బెల్లాన్ని తరచుగా ఆహారంలో తీసుకోవడం, అలర్జీల బారిన పడకుండా కాపాడుకోవచ్చు.
- చక్కెర బదులు బెల్లాన్ని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయులు అదుపులో ఉంటాయి.
- రోజుకో చిన్న బెల్లం ముక్క తినే మహిళల్లో నెలసరి సమస్యలు చాలా వరకు తగ్గుదల పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఇందులో యాంటీఆక్సిడెంట్లూ ఎక్కువే ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. దీన్ని తీసుకుంటే మలబద్ధకం సమస్య ఉండదు.
- బెల్లం తింటే మెదడు చురుగ్గా పని చేస్తుంది. కంటి చూపు మెరుగుపడు తుంది... ఇది డీటాక్సిఫికేషన్ ఏజెంట్‌గా పనిచేసి కాలేయాన్ని శుభ్రపరుస్తుంది. బరువూ నియంత్రణలో ఉంటుంది. నీరసంగా అనిపించినప్పుడు చిన్న బెల్లం ముక్క నోట్లో వేసుకుంటే తక్షణ శక్తి వస్తుంది. బెల్లంతో చిక్కీలు, స్వీట్లు, ఎనర్జీ బార్స్, ఉత్పత్తి తయారు చేసుకోవచ్చు. అలాగే పాలు, టీలలో చక్కెరకు బదులు బెల్లం వాడడం మంచిదంటున్నారు నిపుణులు.

◻

## ఈ అలవాట్లతో అందం దెబ్బతింటుంది !

సౌందర్య పరంగా ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా. ఇందుకు మనం పాటించే కొన్ని అలవాట్లే కారణ మంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాంరండి..

**తరచుగా తాకుతున్నారా?** రోజూ వివిధ పనులు చేసే మన చేతులతో తలుపులు, డోర్ నాబ్స్, పెన్నులు, టేబుల్స్.. ఇలా రకరకాల వస్తువులను తాకుతాం. ఫలితంగా వాటిపై ఉన్నదుమ్ము, దూళి, దుమ్ము మొదలైనవన్నీ చేతులకు అంటుకుంటాయి. మళ్లీ అవే చేతులతో ముఖాన్ని కూడా తాకుతాం. ఫలితంగా చేతికి ఉన్న మురికి, చర్మం.. చర్మ రంధ్రాలలోకి చేరి చర్మ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. కాబట్టి పదే పదే ముఖాన్ని చేత్తో తాకకుండా జాగ్రత్తపడాలి. అలాగే ముఖం కడుక్కునే ముందు చేతుల్ని శుభ్రం చేసుకోవడమూ ముఖ్యమే!

**మేకప్ తొలగించుకోక పోయినా..** ప్రస్తుతం ప్రతిఒక్కరూ వాటర్‌ప్రూఫ్ మేకప్ ఉత్పత్తులను వినియోగించడానికే ఆసక్తి చూపిస్తున్నారు. అయితే ఇవి చర్మం మీద ఒక పల్చని పొరను ఏర్పరచి మేకప్ ఎక్కువ సమయం నిలిచి ఉండేలా చేస్తుంది. కాబట్టి ఇలాంటి ఉత్పత్తులను ఉపయోగించినప్పుడు మేకప్ త్వరగా తొలగించుకోవాలి. లేదంటే చర్మం నిర్జీవంగా మారడం, మొటిమలు రావడం.. తదితర చర్మ సమస్యలు తలెత్తుతాయి. అలాగే రాత్రి పడుకునే ముందు కూడా మేకప్ తొలగించుకోవడం ముఖ్యం.

**ఫోన్ ద్వారా..** పెద్దదిగా ఉంటే ఫోన్ల వల్ల కూడా చర్మ ఆరోగ్యానికి ముప్పు వాటిల్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఫోన్ మాట్లాడేటప్పుడు చెవి దగ్గర్నుంచి బుగ్గల దాకా చర్మానికి ఫోన్ స్క్రీన్ తాకుతుంటుంది. ఫలితంగా ముఖానికి ఉన్న మేకప్ ఫోన్ స్క్రీన్‌కు అంటుకుం టుంది. దానిని శుభ్రం చేయకపోతే కొన్ని వేల సంఖ్యలో సూక్ష్మ క్రిములు దానిపై చేర తాయి. తిరిగి అదే ఫోన్ చర్మాన్ని తాకినప్పుడు అవన్నీ చర్మరంధ్రాల్లోకి చేరి.. మొటిమలు, మృతకణాలకు కారణమవుతాయి. కాబట్టి ఫోన్ స్క్రీన్‌ని శుభ్రం చేయడంతో పాటు మాట్లాడేటప్పుడు కూడా ఫోన్ చర్మానికి తాకకుండా జాగ్రత్తపడాలి.



**ఈ అలవాట్లు కూడా..** . మాసిపోయినట్లు, పిల్లో కవర్లపై నిద్రించడం వల్ల వాటిపై ఉన్న చర్మరంధ్రాల్లో చేరి హాని చేస్తుంది. కాబట్టి వాటిని ఎప్పటికప్పుడే



మార్చడం మంచిది. ముఖంపై ఉన్న మొటిమల్ని పదే పదే తాకడం వల్ల చర్మమంతా వ్యాపించే అవకాశాలుంటాయి. ఫలితంగా చర్మ ఆరోగ్యం మరింత దెబ్బ తింటుంది.!! పెద్దవిగా ఉన్న చర్మ రంధ్రాలను చిన్నవిగా ఫౌండేషన్ లేదా కన్సీలర్ ఎక్కువ మొత్తంలో అప్లై చేయడం మంచిది కాదు. ఎందుకంటే ఇవి చర్మ రంధ్రాలను మూసేసి మొటిమలు రావడానికి కారణం అవుతుంది. అధికంగా ఉన్న ఆహారపదార్థాలు ఎక్కువగా తీసుకున్నా చర్మ ఆరోగ్యం దెబ్బతింటుంది. ◻

## అమ్మ మాట ఆనంద బాట !



చిట్టితల్లి ఏం చేస్తోంది... ఆమ్ తింటావా? లాల పోసుకుంటావా? బంగారుకొండ ఎంత ముద్దుగా ఉన్నావో... నెలల బిడ్డతో అమ్మనే ఇలా మాట్లాడుతుంది. బిడ్డకు ఇవన్నీ అర్థం అవుతాయో లేదో తెలియదు కానీ అమ్మ మాత్రం తన ప్రేమనంతా మాటల్లోకి తెచ్చేస్తుంది. వాళ్ళుచేసే చిన్న చిన్న పనులకూ సంబరపడిపోతుంటుంది. మరి ఇంత స్వచ్ఛమైన ప్రేమ... వట్టిగా పోతుందా? ఇదే బిడ్డలో ఆనంద హార్మోన్ల శాతాన్ని పెంచుతుందట. తొలిఏడాదిలో తల్లి బిడ్డతో మాట్లాడే ఈ మాటలు, "వాళ్లను అనుకరిస్తూ చేసే సరదా పనులు.... పసిపిల్లల్లో ఆక్సిటోసిన్ హార్మోన్ల ఉత్పత్తిని పెంచడం యూనివర్సిటీ కాలేజ్ లండన్ పరిశోధనలో వెల్లడైంది. ఇదే భవిష్యత్తులో వారు దృఢమైన సామాజిక బంధాలను ఏర్పరచుకోవడంలోనూ, ఎమోషనల్ డెవలప్ మెంట్‌లో కూడా కీలకపాత్ర పోషించడం. మధ్యలో, తల్లికీ, , నమ్మకం పెంపొందడానికి ఈ చర్యలు సాయపడ తాయట. ఈ రిసెర్చ్ కోసం 39నెలల వయసుగల బిడ్డలున్న 62మంది అమ్మలను ఎంపిక చేశారు. బిడ్డలతో " వాళ్లు సహజంగా ఎలా మాట్లాడతారో, అలానే మాట్లాడతారో. సంబంధిత వీడియో రికార్డు. చేశారు. బిడ్డల ఆలోచనలు, భావోద్వేగాలు, ఇష్టాలను తల్లులు తమతో ఎంత బాగా వ్యక్తపరుస్తున్నారో చెప్పారు. పిల్లల్లో ఆక్సిటోసిన్ హార్మోను ఎక్కువగా పేర్కొన్నారు గడపడానికి, మాట్లాడడానికి ప్రయత్నించాలి అయితే, ప్రసవనం తర కుంగుబాటుతో బాధపడే తల్లులు తమ పిల్లలతో సంతోషంగా గడపలేకపోతున్నారట. ◻

## నూనె పీల్చని జొన్న మురుకులు



మురుకులు ఎంతో మంది ఎన్నోరకాలుగా చేస్తారు. బియ్యప్పిండి, మినప్పిండి, పెసర పిండి.. ఇలా చాలా వెరైటీలు ఉన్నాయి. వేటికవే బాగా ఉంటాయి. జొన్నపిండి ఇంకా మంచిది కదా అని.. నేనలా ప్రయత్నించి చూశాను. చక్కగా కుదిరాయి. చాలా సులువు కూడా. ఎలా చేయాలంటే. జొన్న పిండిలో నువ్వులు, వేరుశనగ పొడి, వాము, పచ్చిమిర్చి ముద్ద, ఉప్పు, రెండు చెంచాల వెన్న వేసి.. కొన్ని నీళ్లతో పిండి కలిపి.. కాగుతున్న నూనెలో మురుకులు ఒత్తుకోవాలి. ఇవి రుచిగానూ ఉంటాయి నూనె కూడా ఎక్కువ పీల్చవు. మూడు కప్పుల జొన్నపిండికి అర కప్పు నువ్వులు, ఒక కప్పు వేరుశనగ గుళ్లు, ఒక టేబుల్ స్పూన్ వాము, మూడు పచ్చిమిర్చి అవసరమోతాయి. వేరుశనగ గుళ్లము వేయించి పొట్టు తీసి, గ్రైండ్ చేయాలి. పిల్లలు చిప్స్ లాంటి స్నాక్స్ తింటే. వాటిలో ఉంటే ప్రిజర్వేటి వల్ల జబ్బులపాలవుతారు. ఇలాంటి చిరుతిళ్లు పెడితే ఆరోగ్యంగా, పుష్టిగా ఉంటారు. ముఖ్యంగా మధుమేహంతో బాధపడేవారికి ఇవేంతో ఉపశమనం కలిగిస్తుంది. మా పిల్లలూ, మనవరాళ్లే కాదు.. వాళ్ల స్నేహితులు కూడా నేను చేసే ఇలాంటి చిరుతిళ్లు ఇంకా కావాలంటూ ఇష్టంగా తింటుంటే. నేను కూడా సంతోషంగా మళ్లీ మళ్లీ చేస్తున్నాను. ఈ జొన్న మురుకులు మీరూ ఒకసారి చేసి చూడండి. ◻

# 'గేమ్ ఛేంజర్'లో రామ్ చరణ్ పాత్ర భేష్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్‌ఛేంజర్'. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన కియారా అద్వాణీ హీరోయిన్‌గా నటించారు. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ఈమూవీ జనవరి 10న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ అవుతోంది. ఇప్పటికే చిత్ర యూనిట్ ప్రమోషన్స్ కార్యక్రమాల్లో జోరు పెంచింది. క్రమంలో ప్రముఖ




నటుడు ఎస్ జే సూర్య మీడియాతోముచ్చటించారు. ఆయన చెప్పిన విశేషాలివే.. **'గేమ్ ఛేంజర్' అవకాశం ఎలా వచ్చింది? శంకర్ గారితో పని చేయడం ఎలా అనిపించింది?** శంకర్ నన్ను గేమ్ చేంజర్ కోసం పిలిచారు. గేమ్ చేంజర్ సెట్‌లో ఆయన చెప్పింది చెప్పినట్టుగా చేసు కుంటూ వెళ్లాను. నాపర్ఫామెన్స్ చూసి శంకర్ ఇంప్రెస్ అయ్యారు. ఈ సినిమాలో నటనను చూసే నాకు ఇండియన్ 2లో అవకాశం ఇచ్చారు. **రామ్ చరణ్ గారితో వర్క్ ఎక్స్‌పీరియెన్స్ ఎలా ఉంది?** రామ్ చరణ్ అద్భుతమైన నటులు. ఆయన గ్లోబల్ స్టార్‌గా ఎదిగారు. ఆ స్టార్‌లో ఓ గొప్ప నటులున్నారు. ఈ చిత్రంలో ఆయన డిఫరెంట్ షేడ్స్‌లో కనిపిస్తారు. ఐఏఎస్ ఆఫీసర్‌గా ఎంతో హుందాగా కనిపిస్తారు. అప్పన్న పాత్ర అయితే లైఫ్ టైం గుర్తుండిపోయేలా ఉంటుంది. ఆ అప్పన్న పాత్రలో రామ్ చరణ్ అద్భుతంగా నటించారు. **గేమ్ చేంజర్‌లో పని చేస్తున్నప్పుడు మీలో ఉన్న దర్శకుడు ఎప్పుడైనా బయటకు వచ్చారా?** ప్లేయర్‌గా ఆడుతున్నప్పుడు ఆట మీద దృష్టి పెట్టాలి. పక్క చూపులు చూడకూడదు. నటుడిగా ఉన్నప్పుడు కేవలం నటుడిగానే ఆలోచించాలి. అయినా శంకర్‌కి సలహాలు, సూచనలు ఇచ్చే స్థాయి నాకు లేదు. ఆయన చాలా విజనరీ డైరెక్టర్. **చాలా రోజుల తరువాత ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో పవన్ కళ్యాణ్‌ని కలిశారు కదా?.. ఆ ఎక్స్‌పీరియెన్స్ గురించి చెప్పండి?** మన డిప్యూటీసీఎం పవన్‌కళ్యాణ్ మా ఈవెంట్‌కు రావడం చాలా ఆనందంగా అనిపించింది. ఆయన నా గురించి మాట్లాడుతూ ఉంటే నాకు చెప్పలేని ఆనందం కలిగింది. నోట మాట రాలేదు. ఆయన్ను హత్తుకున్నప్పుడు నాకు తెలియని ఆనందం కలిగింది. **'గేమ్ చేంజర్' చిత్రం ఎలా ఉండ బోతోంది?** ఓ నిజాయితీగా ఐఏఎస్ ఆఫీసర్‌కి, అవినీత పరుడైన రాజకీయ నాయకుడికి మధ్య జరిగే వార్‌ను గేమ్ ఛేంజర్‌లో చూపిస్తారు. ఈ రెండు పాత్రల మధ్య సీన్లను ఎలా చిత్రీకరించారు. ఎంత బాగా కథనాన్ని శంకర్ రాశారు అన్నది మీరు థియేటర్లోనే చూడాల్సింది. **'గేమ్ చేంజర్' ప్రయాణంలో మీకు సవాలుగా అనిపించిన అంశం ఏంటి?** గేమ్ చేంజర్ సెట్‌కు వచ్చే ముందు నేను చాలా ప్రిపేర్ అయ్యేవాడిని. దర్శకుడికి ఏం కావాలి? సీన్ ఎలా ఉండాలి? డైలాగ్ ఎలా చెప్పాలి? అనే విషయంలో చాలా ప్రిపేర్ అయ్యేవాడిని. కానీ డబ్బింగ్ చెప్పే టప్పుడు చాలా కష్టంగా అనిపించింది.

# ఇండస్ట్రీలో టాలెంట్‌తో పాటు ప్రవర్తన అవసరం

మెగాస్టార్ చిరంజీవి

ఆప్త(అమెరికన్ ప్రొగ్రెసివ్ తెలుగు అసోసియషన్) బిజినెస్ కాన్ఫరెన్స్ మీటింగ్ హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ వేడుకకి మెగా స్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇంకా ఈ కార్యక్రమంలో సూపూ కోటాన్, సాగర్ లగ్గిశెట్టి, రమేష్ తూము, మధు వల్లి, చంద్ర నల్లం, శ్రీనివాస్ చందు, శ్రీనివాస్ చిమట, విగయ్ గుడిసేవ, బాబీ అడ్డా, చలమశెట్టి అనీల్(గోపి) తదితరులు పాల్గొన్నారు. ఈ




సందర్భంగా.. మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ, ఆప్త(అమెరికన్ ప్రొగ్రెసివ్ తెలుగు అసోసియేషన్) వారి ఆధ్వర్యంలో నడుస్తోన్న కేటలిస్ట్ ప్రోగ్రామ్ దేశవిదేశాల నుంచి ఎందరో హాజరయ్యారు. యంగ్ ఎంటర్ ప్రెన్యూరర్స్‌ని ఎంకరేజ్ చేయటానికి అందరూ ఇక్కడకు రావటం ఎంతో ఆనందంగా ఉంది. ఒకరికొకరు చేదోడువాదోడుగా ఉంటే వచ్చే రిజల్ట్ చాలా గొప్పగా ఉంటుంది. ఇలాంటి ఫలితం మన ప్రాంతం, మన రాష్ట్రం, మనదేశం, మనం ఉండే ఇతర దేశాలకు ఉపయోగపడుతుందనే విశాలమైన దృక్పథంతో ఈవెంట్‌ను నిర్వహించారు. ఇక్కడున్న వారందరినీ నా ఆప్తులుగా భావిస్తున్నాను. ఇక్కడున్న వారందరూ నా కుటుంబసభ్యులు. ప్రతీ ఒక్కరిలో నాపై వారికున్న అభిమానం, తెలుగు మీదున్న అభిమానం, దేశం మీదున్న అభిమానం కనిపిస్తోంది. నాకు గొప్ప స్వాగతాన్ని ఇచ్చిన వారికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను. అమెరికా నుంచి ఇంత మంది ఇక్కడకు వస్తారా? అని అందరూ అనుకుంటారు. కానీ అందరి అనుమానాలను పటాపంచలు చేస్తూ ఇంత మంది ఇక్కడకు రావటం అనేది గొప్ప విషయం. ఈ కమిటీలో ఉన్న అందరూ ఎంతో ఉత్సాహంగా ముందడుగు వేయటం ఎంతో మంది యంగ్‌స్టర్స్‌కి కొత్త శక్తిని ఇచ్చి వారు ఉన్నత శిఖరాలకు ఎదగటానికి ఉపయోగపడుతుంది. అమెరికాలో ఉన్న మనం బాగుండటం కాదు, మన తెలుగు వారందరూ బాగుండాలనే సదుద్దేశంతో ఆప్త వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగటం విశేషం. ఈవెంట్‌ను సక్సెస్ చేసిన సూపూ కోటాన్, సాగర్ లగ్గిశెట్టి, రమేష్ తూము, మధు వల్లి, చంద్ర నల్లం, శ్రీనివాస్‌చందు, శ్రీనివాస్ చిమట, విగయ్ సహా అందరికీ అభినందనలు. ఇలాంటి సభల్లో ఏం మాట్లాడాలనే దానిపై నాకు అవగాహన లేదు. అయితే ఎంటర్‌ప్రెన్యూమెంట్ అనేది చాలా మందిలో మనం కాలేజీలకు వెళ్లి చదవకుండానే మన మనసుల్లో అలాగే ఉండిపోయింది. నేను నో వేర్.. అనే స్థాయి నుంచి సమ్ వేర్ అనే స్థాయికి వచ్చానంటే నన్ను నేను మలుచుకున్న విధానం బట్టి, ప్రతికూల పరిస్థితులను దాటి అనుకూల పరిస్థితులను ఏర్పాటు చేసుకుని, ఎలా ఎదుగుతూ వచ్చాననేది చెబితే చాలు.. చాలా మందిని ఆలోచింప చేస్తుందనిపించింది. నేను ఓ సాధారణ మధ్య తరగతి కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తిని. చిన్నప్పటి నుంచి ఆటలంటే ఆసక్తితో బాల్ బాడ్మింటన్‌కు వెళ్లాను. అక్కడ బాల్ నా కంటికి తగిలి వాచిపోయింది. తర్వాత వాలీ బాల్ ఆట ఆడుదామని వెళితే అక్కడ కూడా బాల్ తగిలి వేళ్ళు వంగిపోయాయి. క్రికెట్‌కు వెళితే బాల్ బొటనవేలుకి తగిలి వాచిపోయింది. దీంతో గేమ్స్ అచ్చిరాదనిపిస్తున్న తరుణంలో ఎన్‌సీసీలో జాయిన్ అయ్యాను. బీకాం ఫైనల్ ఇయర్‌లో ఢిల్లీలోని రాష్ట్రపతి రోడ్డుపై సైన్యంతో కలిసి కవాతు చేశాను.

# రామ్ చరణ్, దిల్ రాజు ఆర్థిక సహాయం

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కథా నాయకుడిగా నటించిన తాజా సినిమా గేమ్ ఛేంజర్. ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేనాని, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ముఖ్య అతిథిగా శనివారం రాజమహేంద్ర వరంలో ప్రీరిలీజ్ వేడుక ఘనంగా జరిగింది. ఈవేడుకకు కాకినాడ జిల్లా గైగోలుపాడుకు చెందిన ఆరవ మణికంఠ (23), తోకాడ చరణ్ (22) అనే ఇద్దరు హాజరయ్యారు. వాళ్లిద్దరూ బైకు మీద ఇంటికి తిరిగి వెళుతున్న టైంలో వడిశలేరులో ప్రమాదవశాత్తు ఒక వ్యాన్ ఢీ కొట్టడంతో మరణించారు.అభిమానుల మృతిపై రామ్ చరణ్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆ ఘటన గురించి తెలిసిన వెంటనే అభిమానుల ఇంటికి సన్నిహితులను తన మనుషులను పంపించి ధైర్యం చెప్పించారు. కుటుంబాలకు చెరొక ఐదు లక్షల ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. రామ్ చరణ్ మాట్లాడుతూ, ఈవెంట్ దగ్గరకు వచ్చిన అభిమానులు సురక్షితంగా ఇంటికి వెళ్లాలని కోరుకుంటాం. మన ఏపీ డిప్యూటీ సీఎం, బాబాయ్ పవన్ కల్యాణ్ కోరుకునేది కూడా అదే. ఇటువంటి ఘటన జరగడం దురదృష్టకరం. ఈ ఘటన గురించి తెలిసిన వెంటనే నిర్మాత దిల్‌రాజు మీడియా సమక్షంలో వెంటనే స్పందించారు. ఆయన మాట్లాడుతూ గేమ్ ఛేంజర్ ప్రీ రిలీజ్ ఈవెంట్ చాలా ఘనంగా జరిగింది. ఆ విషయంపై మేం సంతోషంగా ఉన్న సమయంలో ఇలా ఇద్దరు అభిమానులు తిరుగు ప్రయాణంలో జరిగిన ప్రమాదంలో చనిపోవటం ఎంతో బాధాకరం. వారి కుటుంబాలకు నేను అండగా ఉంటాను. నా వంతుగా వారి కుటుంబాలకు చెరో రూ.5లక్షల ఆర్థికసాయాన్ని అందిస్తున్నాను. ఇలాంటి ఘటన జరిగినప్పుడు కుటుంబాల్లో ఎంత బాధ ఉంటుందో అర్థం చేసుకోగలను. వారికి నా ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నాను అన్నారు.





# బిఏ రాజు 65వ జయంతి

తెలుగు సినీ పరిశ్రమలో 40 ఏళ్ళ పాటు నంబర్ వన్ స్థానంలో సినీ జర్నలిస్టుగా, పిఆర్‌ఓగా, సినీ వార పత్రిక, వెబ్సైట్ అధినేతగా,నిర్మాతగా అందరికీ తలలో నాలుకగా వ్యవహరించిన బిఏ రాజు (జనవరి 7న) 65వ జయంతి సందర్భంగా ఒక స్పెషల్ స్టోరీ చూద్దాం.సూపర్ స్టార్ కృష్ణ వద్ద పబ్లిసిటీ వ్యవహారాలను చూసే పిఆర్‌ఓగా సినీ కేరీర్‌ని ఆరంభించిన బిఏరాజు ఆ తరువాత ఆయన ప్రోత్సహంతోనే సినీ పాత్రికేయుడిగా రాణించారు. ఆంధ్రజ్యోతి, జ్యోతి చిత్ర, ఉదయం, శివరంజని, వంటి దిన, వార పత్రికలలో వివిధ హోదాలలో పనిచేసి అనంతరం తన సతీమణి బి జయ సహచర్యంతో 1994లో సూపర్ హిట్ వార పత్రిక స్థాపించి, తెలుగు సినీ వార్తాపత్రికలలో సంచలనం సృష్టించారు. ఆయన మరణం వరకు ఒక్క సంచిక మిస్సవకుండా 27 సంవత్సరాలపాటు పత్రికను దిగ్విజయంగా నిర్వహించారు అంటే ఆయన అఖుంటిత దీక్ష ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు.



కేవలం సినీ జర్నలిస్టుగానే కాకుండా అగ్ర దర్శకులకు, హీరోలకు, హీరోయిన్లకు గైడ్ లైన్స్ ఇస్తూ వారి సినీ కెరీర్‌కి మార్గదర్శకుడిగా నిలిచారు రాజు. సుమారు 1500 చిత్రాలకు పైగా పబ్లిసిటీ ఇంఛార్జిగా పని చేసిన బిఏ రాజు ఆయా చిత్రాల విజయాలకు దోహదపడ్డారు. చిత్ర పరిశ్రమలో చిన్నా పెద్దా అనే తేడాలేకుండా ప్రతి ఒక్కరితో ఆత్మీయ అనుబంధాన్ని ఏర్పర్చుకుని అజాత శత్రువుగా పేరు తెచ్చుకున్నారు బి.ఏ.రాజు. తెలుగు సినీ రంగం హైదరాబాద్ బదిలీ కావడంతో 2001లో సూపర్ హిట్ అడ్మిస్ట్రేషన్ ఆఫీస్ కూడా హైదరాబాద్‌కు షిఫ్ట్ చేశారు. ఆ ఏడాదే అయన నిర్మాతగా, ఆయన భార్య బి జయ దర్శకురాలిగా ప్రేమలో పావని కళ్యాణ్ అనే చిత్రంతో ఆర్జే సినిమాస్ బ్యానర్ మీద నిర్మాణ రంగంలోకి ప్రవేశించారు.చంటిగాడు, ప్రేమికులు, గుండమ్మ మనవడు, సవాల్, లవ్లీ, వైశాఖం వంటి విజయవంతమైన చిత్రాలను తెలుగు ప్రేక్షకులకు అందించారు. రాజు ప్రారంభించిన ఇండస్ట్రీ హిట్ వెబ్ సైట్ ద్వారా, దాదాపు 7లక్షల మంది ఫాలోవర్స్ కలిగిన ఎంతో పాపులర్‌అయిన ఆయన ఎక్స్ అకౌంట్ ద్వారా పరిశ్రమకు సంబంధించిన వార్తా విశేషాలు ఎప్పటికప్పుడు ఆయన బృందం, బిఏరాజు టీం ద్వారా అందిస్తున్నారు. ఆర్ జే సినిమాస్ ద్వారా ఆయన తనయుడు శివకుమార్ బి కూడా నిర్మాతగా త్వరలో ప్రముఖ హీరోలతో చిత్రాలను ప్రకటించనున్నారు. చిత్ర పరిశ్రమ ప్రముఖులందరితో అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నప్పటికీ... ముఖ్యంగా ఎవర్ గ్రీన్ సూపర్ స్టార్ కృష్ణ, సూపర్ స్టార్ మహేష్ బాబులతో రాజుకి మంచి అనుబంధం ఉండేది.




# 'టాక్సిక్: ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోనప్స్' గ్లింప్స్

రాకింగ్ స్టార్ యష్.. కె.జి.యఫ్ ఫ్రాంచైజీ చిత్రాలతో గ్లోబల్ రేంజ్ స్టార్ డమ్‌ను సొంతం చేసుకున్న కథానాయకుడు. ఈ సినిమాతో అన్నీ రికార్డులను క్రాస్ చేసి సరికొత్త రికార్డులను క్రియేట్ చేశారు యష్. తాజాగా ఈయన కథానాయకుడిగా నటిస్తోన్న భారీ బడ్జెట్ పాన్ ఇండియా మూవీ 'టాక్సిక్: ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోనప్స్'. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. రా లుక్‌తో కనిపిస్తోన్న పోస్టర్‌లో తెలియని రహస్యమేదో దాగుందని అర్థమవుతుంది. యష్ పుట్టినరోజు సందర్భంగా ఓ సర్‌ప్రైజ్ ఉంటుందని మేకర్స్ పోస్టర్ ద్వారా ప్రకటిం చారు. యష్ తన సోషల్ మీడియాలో పోస్టర్‌ను పోస్ట్ చేసి, అతన్ని పరిచయం చేయబోతున్నాం అంటూ రాశారు. పోస్టర్‌ను గమనిస్తే టక్సెడో, ఫెడోరా డ్రెస్‌లో యష్ ఓ వింటేజ్ కారుని అనుకుని స్టైల్‌గా సిగరెట్ తాగుతున్నారు. 'అతని అంతులేని ఉనికి మీ అస్తిత్వానికి సంక్షోభం' అనే ట్యాగ్ లైన్ అతని నిగూఢమైన ప్రయాణాన్ని తెలియజేస్తోంది. పోస్టర్ ఇంటర్నేషనల్ లుక్‌లో కనిపిస్తోంది. యష్ రాబోతున్న సినిమా 'టాక్సిక్: ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోనప్స్'పై అంచనాలను పెంచుతోంది. చీకటి, నిగూఢంగా దాగిన అర్థం అనేవి కఠినమైన, చక్కటి కథనాన్ని తెలియజేస్తుంది. యష్ పుట్టినరోజు సందర్భంగా జనవరి 8 ఉదయం 10 గంటల 25 నిమిషాలకు సర్‌ప్రైజ్‌నిస్తామిన ఈ సందర్భంగా మేకర్స్ తెలియజేశారు. టాక్సిక్..ఫెయిరీ టేల్ గ్రోనప్స్నది డిఫరెంట్ జోనర్‌లో ఇంటెన్స్ కథతో రూపొందిన సినిమాగా తెలుస్తోంది. కథానాయకుడికి సంబంధించిన విషయాలను తెలియజేస్తామంటూ చెప్పిన అన్‌లీషింగ్ హిమ్ లైన్ చూస్తుంటే హీరో పాత్రలోని పవర్, సంక్లిషతను తెలియజేస్తోంది. అస్తిత్వ సంక్షోభం అనేది రొటీన్ కథలా కాకుండా సరిహద్దులను దాటే కథగా తెలుస్తోంది. రాకింగ్ స్టార్ యష్ పుట్టినరోజు దగ్గర పడుతుండటంతో 2025లో రాబోతున్న ఈ భారీ బడ్జెట్ మూవీ కోసం అభిమానులు సహా అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 'టాక్సిక్: ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోనప్స్' చిత్రాన్ని గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో కె.వి.ఎన్.ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ పతాకాలపై వెంకట్ కె.నారాయణ, యష్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని భారీ ఎంటర్‌టైనర్‌గా రూపొందిస్తున్నారు మేకర్స్.



# 'ఇలాంటి సినిమా మీరెప్పుడూ చూసుండరు' ట్రైలర్ రిలీజ్

రాజా కృష్ణప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న తాజా చిత్రం ఇలాంటి సినిమా మీరెప్పుడూ చూసుండరు. తెలుగులోనే కాదు ప్రపంచ సినిమా చరిత్రలోనే ఎవరు చేయని విధంగా ఒకే షాట్లో సినిమా మొత్తాన్ని తెరకెక్కించి అందరిని ఆశ్చర్యశకితులను చేశాడు ప్రొడ్యూసర్, రైటర్, డైరెక్టర్, హీరో. అంతే కాకుండా ఇంతవరకు ఎవరు చేయలేని రీతిలో ట్రయిలర్‌ను సైతం ఎంతో వినుత్నంగా, ఎంతో వైవిధ్యభరితంగా కట్ చేసి.. సినిమాపై ఆసక్తిని రేకెత్తిస్తున్నారు. ఎంతో గ్రాండ్‌గా జరిగిన ట్రయిలర్ రిలీజ్ ఈవెంట్‌కు సంబంధించి విశేషాలు తెలుసుకుందాం. ఈ సందర్భంగా హీరో సూపర్ రాజా మాట్లాడారు. ట్రయిలర్ లాంచ్ ఈవెంట్ కు వచ్చిన మీడియా మిత్రులకు, అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా తనకోసం మహబూబాబాద్, నెల్లూరు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సినిమాను తెరకెక్కించడమే కాదు ప్రమోషన్స్ కూడా చాలా వినూత్నంగా చేసినట్లు వెల్లడించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో మొత్తం 17 నగరాల్లో 924 ప్రమోషన్లు చేసినట్లు తెలిపారు. సినిమా గురించి కరపత్రాలను ప్రింట్ కొట్టించి, జనాలకు పంచారు. ఇలాంటి ప్రమోషన్లు ఎప్పుడూ చూసి ఉండరు అన్న రీతిలో ప్రమోషన్స్ చేసినట్లు హీరో సూపర్ రాజా తెలిపారు. సినిమా కోసం తన శ్రమను కష్టాన్ని తాపత్రాన్ని చూసి సామాన్య ప్రేక్షకులు నేడు అభిమానులుగా మారారని, తాను నటించిన సినిమా విడుదల కాక ముందుకే అభిమానుల్ని ఏర్పాటు చేసుకున్న ఘనత తనకే చెల్లిందని వివరించారు. ఇంత వినూత్నంగా ఉన్నా ట్రయిలర్ కోసం ప్రత్యేకమైన స్క్రిప్టు రాసి షూట్ చేసిన క్రెడిట్ కూడా తమకే సొంతమని చెప్పారు. ఇక సినిమా అంతా సింగిల్ షాట్లో షూట్ చేసినట్టు.. ఇలాంటి ప్రయోగం ఇంతవరకు ఎవరు చేయలేదని చెప్పారు. అయితే ఆక్టింగ్‌లో మెథడ్ ఆక్టింగ్ ఉంటుంది అని, అది తెలుగు లో చిరంజీవి, మోహన్ బాబు, తమిళ్‌లో రజినీకాంత్ మద్రాస్ ఫిలిం ఇన్స్టిట్యూట్‌లో నేర్చుకుని ఆక్ట్ చేసారు. ప్రపంచంలో చాలామంది నటులు ఆ మెథడ్‌నే ఫాలో అవుతారని, అయితే ఆ సిస్టం సింగల్ షాట్ సినిమాకి పని చేయదు, షాట్ బై షాట్ సినిమాకి పని చేస్తుందని, ఈ సినిమా కోసం సూపర్ రాజా ఒక కొత్త యాక్టింగ్ స్టైల్‌ని కనిపెట్టారని తెలిపారు. ఈ ప్రయోగాన్ని ఎంతో అద్భుతంగా తెరపై ప్రతిబింబించేలా చిత్రీకరించినట్లు సూపర్ రాజా వెల్లడించారు. ఈ సినిమాలో హీరో సూపర్ రాజాతో పాటు ముఖ్యమైన పాత్రలో కనిపించిన థియేటర్ ఆర్టిస్ట్ వంశీ గోనె మాట్లాడు తూ దాదాపు 100 నిమిషాల నిడివి ఉండే ఈ సింగల్ షార్ట్ ఎక్స్పరి మెంట్ మూవీలో తనకు పాత్ర చేసే అవకాశం రావడం అదృష్టమని, అందుకు కారణమైన సూపర్ రాజాకు కృతజ్ఞతలు తెలిపారు.



# 'కన్నప్ప'లో పార్వతీ మాతగా కాజల్ అగర్వాల్

డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' నుంచి వస్తున్న అప్డేట్లు అందరిలోనూ ఆసక్తిని పెంచేస్తున్నాయి. ఇక ప్రతీ సోమవారం ఒక అప్డేట్ ఇస్తూ 'కన్నప్ప'ని జనాల్లోకి మరింత తీసుకువెళ్తున్నారు. ఈ క్రమంలో పార్వతీ మాతగా నటించిన కాజల్ అగర్వాల్ లుక్‌ను రీసెంట్‌గా కన్నప్ప టీం రివీల్ చేసింది. ఇప్పటికే ఈ సినిమాలోని విభిన్న పాత్రలను పోషించిన దిగ్గజ నటీనటుల పోస్టర్‌లను రిలీజ్ చేస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ఈ చిత్రం నుంచి మోహన్ బాబు, మోహన్ లాల్, మధుబాల, శరత్ కుమార్, దేవరాజ్, హీరోయిన్ ప్రీతి ముకుందన్ పాత్రలకు సంబంధించిన లుక్‌నురివీల్ చేశారు. తాజాగా కాజల్ అగర్వాల్ కారెక్టర్‌ను రివీల్ చేశారు. పార్వతీ దేవీగా కాజల్ అగర్వాల్ కన్నప్ప చిత్రంలో ఆడియెన్స్‌ను మెప్పించనున్నారు. ముల్లోకాలు ఏలే తల్లి.. భక్తుల్ని ఆదుకునే త్రిశక్తి.. శ్రీకాళ హస్తిలో వెలసిని శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక అంటూ పార్వతీ మాతను విశ్లేషిస్తూ కాజల్ అగర్వాల్ లుక్‌ను రివీల్ చేశారు. ఈలుక్‌ను చూస్తుంటే కాజల్ కెరీర్ బెస్ట్ కారెక్టర్ కాబోతోందని అనిపిస్తోంది. దైవత్వం ఉట్టి పడేలా ఈ లుక్ కనిపిస్తోంది. కన్నప్ప చిత్రంలో డా.మోహన్ బాబు, మోహన్ లాల్, ప్రభాస్, బ్రహ్మానందం, బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ లాంటి భారీ తారాగణం నటిస్తుంది. ఎంతో అంకితభావంతో విష్ణు మంచు కన్నప్ప పాత్రను పోషిస్తున్నారు. మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని ముఖేష్ కుమార్ సింగ్ డైరెక్ట్‌చేస్తున్నారు. కన్నప్ప సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ ఇచ్చే విజువల్ వండర్‌గా ఏప్రిల్ 25, 2025న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.



# 'కానిస్టేబుల్' టీజర్ రిలీజ్

క్రైమ్, సస్పెన్స్ థ్రిల్లర్ కాన్సెప్ట్‌లకు ఆడియెన్స్ ఎప్పుడూ మొగ్గు చూపుతూనే ఉంటారు. అలాంటి ఓ ఇంటెన్స్ జానర్ మూవీతో వరుణ్ సందేశ్ రాబోతున్నారు. వరుణ్ సందేశ్ హీరోగా ఆర్యన్ సుభాన్ ఎస్‌కె దర్శకత్వంలో జాగృతి మూవీ మేకర్స్ పతాకంపై బలగం జగదీష్ నిర్మిస్తున్న చిత్రం కానిస్టేబుల్. ఈ చిత్రంతో మధులిక వారణాసి హీరోయిన్‌గా పరిచయం కానున్నారు. తాజాగా ఈ మూవీ టీజర్‌ను ప్రముఖ దర్శకుడు త్రినాథరావు నక్కిన రిలీజ్ చేశారు. ఈ టీజర్ చూస్తుంటే సీట్ ఎడ్జ్ థ్రిల్లింగ్ మూమెంట్స్ ఇచ్చేలా ఉంది. ఓ అమ్మాయి అతి దారుణంగా హత్యకు గురవ్వడం, ఆ హత్యను ఛేదించే పోలీస్ కానిస్టేబుల్ పాత్రలో వరుణ్ సందేశ్ కనిపించబోతున్నారని టీజర్ చూస్తే తెలుస్తోంది. ఇక ఈ టీజర్‌లోని విజువల్స్, ఆర్‌ఆర్ క్రైమ్, థ్రిల్లర్ జానర్‌కు తగ్గట్టుగా ఉన్నాయి. ఈ టీజర్‌తో ఒక్కసారిగా అంచనాలు పెంచేసింది చిత్రయూనిట్. నాలుగు భాషల్లో ఈ టీజర్ అందుబాటులో ఉంది. ఈ టీజర్‌ను రిలీజ్ చేసిన అనంతరం ప్రముఖ దర్శకుడు త్రినాథరావు నక్కిన మాట్లాడుతూ, కానిస్టేబుల్ టీజర్ ఉత్కంఠభరితంగా ఉంది. వరుణ్ సందేశ్ కానిస్టేబుల్‌గా ఓ డిఫరెంట్ కాన్సెప్ట్‌తో రాబోతున్నారని అర్థం అవుతోంది. ఈ సినిమా పెద్ద హిట్ అవ్వాలి. వరుణ్ సందేశ్‌కు మరింత మంచి పేరు రావాలి. దర్శక, నిర్మాతలు ఇలాంటి డిఫరెంట్ కంటెంట్‌తో సినిమాలు చేసి సక్సెస్‌కొట్టాలి. త్వరలోనే ఈ చిత్రం ఆడియెన్స్ ముందుకు వస్తుంది. తప్పకుండా చూసి సక్సెస్ చేయండి అని అన్నారు. వరుణ్ సందేశ్ మాట్లాడుతూ, మా టీజర్‌ను విడుదల చేసిన త్రినాథరావు నక్కినకి థాంక్స్. నేను ఆయనతో చేసిన ప్రియతమా నీవచట కుశలమా అనే చిత్రం నాకు చాలాఇష్టం. కానిస్టేబుల్ టీజర్ అందరికీ నచ్చుతుందని భావిస్తున్నాను. నాలుగుభాషల్లో ఈ మూవీ టీజర్ రాబోతోంది. అందరూ చూసి ఆదరించండి అని అన్నారు. దర్శకుడు ఆర్యన్ సుభాన్ మాట్లాడుతూ, మా మూవీ కానిస్టేబుల్ టీజర్‌ను రిలీజ్ చేసిన డైరెక్టర్ త్రినాథరావు నక్కినకి థాంక్స్. నన్ను నమ్మి నాకు అవకాశం ఇచ్చిన మా హీరో వరుణ్ సందేశ్, మా నిర్మాత బలగం జగదీష్‌కి థాంక్స్ అని అన్నారు. నిర్మాత బలగం జగదీష్ మాట్లాడుతూ, ఈ రోజు నాకు ఎంతో ముఖ్యమైన రోజు. మా అమ్మ చనిపోయిన రోజు ఇది. ఈ రోజునే మా సినిమా టీజర్‌ను రిలీజ్ చేయడం ఆనందంగా ఉంది. మా టీజర్‌ను రిలీజ్ చేసిన త్రినాథరావు నక్కినకి థాంక్స్. మా హీరో వరుణ్ సందేశ్‌కు ఈ చిత్రం కమ్ బ్యాక్ అవుతుందని నా గట్టి నమ్మకం. మా సినిమా టీజర్‌ను చూసి అందరూ ఆదరించండి అని అన్నారు. నటీనటులు: వరుణ్ సందేశ్, మధులిక వారణాసి, దువ్వాసి మోహన్, సూర్య, రవి వర్మ, మురళీధర్ గౌడ్, బలగం జగదీష్, ప్రభావతి, కల్పలత, నిత్య శ్రీ, శ్రీ భవ్య తదితరులు. సాంకేతిక బృందం: బ్యానర్: జాగృతి మూవీ మేకర్స్,నిర్మాత: బలగం జగదీష్, కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం: ఆర్యన్ సుభాన్ ఎస్‌కె. సహనిర్మాత: బి నికిత జగదీష్, కుపేంద్ర పవర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: మిట్టపల్లి జగ్గయ్య, సీహెచ్ రాజ్ కుమార్, కెమెరా: హాజరత్ షేక్ (వలి).





క్రియేటివిటీ అండ్ కల్చర్ కమిషన్ చైర్పర్సన్ తేజస్వి

## సామాజిక ఆలోచన విధానంలోను సృజనాత్మకత అత్యవసరం

### - క్రియేటివిటీ అండ్ కల్చర్ కమిషన్ చైర్పర్సన్ తేజస్వి పొడపాటి

**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** సామాజిక ఆలోచన విధానంలోను సృజనాత్మకత అత్యవసరమని ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రియేటివిటీ అండ్ కల్చర్ కమిషన్ చైర్పర్సన్ తేజస్వి పొడపాటి అన్నారు. వర్తమాన జీవన విధానంలో మార్పులకు అనుగుణంగా గతంలోని కళారూపాలకు, సాహిత్య ప్రక్రియలకు వర్తమానంలో దోహదపడే రీతిలో సృజన ఉండాలన్నారు. ఇవి భవిష్యత్తు తరాలకు ఆదర్శనీయంగా ఉండాలన్నారు. కర్ణాటకలో పర్యటిస్తున్న తేజస్వి పొడపాటి కన్నడ కల్చర్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ ధరణిదేవి మాలగట్టి ఇతర జాయింట్ డైరెక్టర్స్ ,అకాడమీ ఛైర్పర్సన్స్ తో సమావేశమయ్యారు.

## బిఆర్ఎస్‌కు రూ.41 కోట్లు విరాళం ఇచ్చిన గ్రీన్‌కో కంపెనీ

### దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** ఫార్ములా–ఈ రేస్ స్పాన్సర్ కంపెనీ గ్రీన్ కో అనే కంపెనీ 41 కోట్లు ఎలక్టోరల్ బాండ్ల రూపంలో బీఆర్ఎస్ పార్టీకి విరాళంగా ఇచ్చిందని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం సిఎల్‌పిలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ దోపిడి ని కప్పిపుచ్చుకోవడం కోసం రైతు భరోసాపైన కేటీఆర్ తప్పుడు ప్రచారం చేసున్నడని ఆయన ఆరోపించారు. కేటీఆర్ అనే కేడి, 420 అని ఆయన ముఖ్యమంత్రి పదవికి కనీస మర్యాద ఇవ్వకుండా మాట్లాడుతున్నాడని అన్నారు. కెటిఆర్‌కు రైతులపై ప్రేమలేదు, ఫార్ములాఇ రేసు విచారణను పక్క దోవ పట్టించేందుకు రైతు ధర్నాలకు బిఆర్ఎస్ పిలుపునిచ్చిందని ఆయన విమర్శించారు. రాష్ట్రాన్ని పదేళ్లు ఆర్థికంగా నాశనం చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతోనే రూ.12వేలు రైతు భరోసా కింద ఇస్తున్నామని తెలిపారు. రైతుబిడ్డ కావడంతోనే రైతులు రేవంత్‌రెడ్డికి అండగా నిలబడి ఆయనను ముఖ్యమంత్రి చేసుకున్నారని అన్నారు.

## అంబేద్కర్‌ను అవమానించిన కేంద్రమంత్రి అమిత్‌షా

### మాల సంఘాల జెఏసి ఛైర్మన్ చెన్నయ్య

### బిజెపి కార్యాలయాలను ముట్టడించిన నేతలు



**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాతను కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంటు సాక్షిగా అంబేడ్కర్‌ను అవహేళన చేశారని, మంత్రిగా పార్లమెంటు సభ్యునిగా కొన సాగే నైతిక అర్హత లేదని తక్షణమే మంత్రి మండలి నుంచి వైదొలగాలని మాల సంఘాల జెఏసి చైర్మన్ జి చెన్నయ్య డిమాండ్ చేశారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పార్లమెంట్‌లో బాబాసాహెబ్ డాక్టర్ అంబేడ్కర్‌ను అవమానించిన తీరుకు నిరసనగా మాల సంఘాల జెఏసి పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్త బిజెపి కార్యాలయాల ముట్టడిలో భాగంగా సోమవారం నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయాన్ని మాల సంఘాల జెఏసి చైర్మన్ జి చెన్నయ్య నాయకత్వంలో పెద్ద ఎత్తున మాల సంఘాల నాయకులు కార్యకర్తలు ర్యాలీగా వెళ్లి ముట్టడించేందుకు ప్రయత్నించారు. ఈ సందర్భంగా పోలీసులు వారిని అడ్డుకొని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా చెన్నయ్య మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ అమిత్‌షా క్షమాపణ చెప్పే వరకు బిజెపిపై అంబేడ్కర్ వాదుల పోరాటం కొనసాగుతుందన్నారు. బిజెపి అంబేద్కర్‌ను రాజ్యాంగాన్ని వ్యతిరేకిస్తుంటే కొందరు అంబేడ్కర్ వాదులమని చెప్పుకునేవారు లోలోన సంకలు గుద్దుకుంటున్నారని వారి గొంతులు మూగబోయాయి ఎందుకని ఆయన ప్రశ్నించారు.




ప్రసంగిస్తున్న కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వి.రమణ

## కల్లుగీత కార్మికుల హామీల అమలు కోసం 20న నిరసనలకు పిలుపు

### వృత్తి పెన్షన్ రూ.4 వేలు, ఎక్స్‌గ్రేషియా రూ.10 వేలకు పెంచాలి

### కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వి.రమణ

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 6, ప్రభాతవార్త:** ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని పెద్దఎత్తున ఆందోళనలు చేయాలని నిర్ణయించినట్లు కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వి.రమణ అన్నారు. ఇందులో భాగంగా ఈ ఈనెల 20 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాలు, నిరసనలు చేయాలని సోమవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సమితి రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఎం.వి.రమణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తిలో ప్రమాదాలు నివారించడానికి ప్రభుత్వం అందిస్తున్న కాటమయ్య రక్షణ కవచం పదివేల మందికి ఇచ్చారని మిగతా వృత్తి చేసే వారందరికీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రమాదం జరిగిన వారికి ఎక్స్‌గ్రేషియా నెల రోజుల లోపు ఇస్తామని చెప్పి సంవత్సరమైనప్పటికీ ఇవ్వలేదని వీటిని వెంటనే ఇవ్వాలన్నారు. నెక్లెస్‌రోడ్‌లోని నీరా కేఫ్‌ను టాడి కార్పొరేషన్ కు అప్పగించాలని, నందనంలోని నీరా ప్రాజెక్టు పనులు వెంటనే పూర్తి చేసి ప్రారంభించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఏజెన్సీ ఏరియాలోని సొసైటీలను పునరుద్ధరించి వారికి కూడా సంక్షేమ పథకాలు వర్తింప చేయాలన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇటీవల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు నిర్వహించి 22 డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామని వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. వృత్తిలో ప్రమాదం జరిగిన వారికి టాడి కార్పొరేషన్ నుండి ఇచ్చే ఆర్థిక సహాయం నిలిపివేశారని వాటిని కొనసాగించాలని అన్నా రు. వృత్తి పెన్షన్ 4 వేలకు, ఎక్స్‌గ్రేషియా 10 వేలకు పెంచుతామని, ద్విచక్ర వాహనాలు ఇస్తామన్న ఎన్నికల హామీని అమలు చేయాలన్నారు. లేనిపక్షంలో ఈనెల 20న రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేస్తామని అన్నారు.

# బిజెపి, కాంగ్రెస్‌లకు సైతం గ్రీన్‌కో ఎన్నికల బాండ్లు

### బిఆర్ఎస్‌కు ఇచ్చిన రూ.41 కోట్ల విరాళం క్విడ్‌ప్రోకో అంటూ సర్కారు ఆరోపణలు : మాజీమంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 6:** తెలంగాణలో ఫార్ములా ఈ-రేస్ కేసులో మరో ట్విస్ట్ నెలకొంది. ఈ కేసుకు సంబంధించి సంచలన విషయాలను తెలంగాణ సర్కార్ బయటపెట్టింది. ఇందులో క్విడ్ ప్రోకో జరిగినట్లుగా ప్రభుత్వం ఆరోపించింది. బీఆర్ఎస్‌కు రూ.41 కోట్లను ఎన్నికల బాండ్ల రూపంలో గ్రీన్ కో సంస్థ ముట్టచెప్పినట్టు వెల్లడించింది. గ్రీన్ కో కంపెనీ ద్వారా బీఆర్ఎస్ పార్టీకి కోట్ల రూపాయల లబ్ధి చేకూరినట్లు వెల్లడించింది. బీఆర్ఎస్ పార్టీకి ఎన్నికల బాండ్ల రూపంలో రూ.41 కోట్లను గ్రీన్ కో కంపెనీ చెల్లించిందని, గ్రీన్ కో, దాని అనుబంధ సంస్థలు బీఆర్ఎస్ పార్టీకి ఎన్నికల బాండ్ల రూపంలో చందాలు ఇచ్చినట్లు సమాచారం. రేసుకు సంబంధించిన చర్చలు మొదలయినప్పటి నుంచే ఎన్నికల బాండ్లను గ్రీన్ కో సంస్థ కొనుగోలు చేసినట్లు వెల్లడించింది. 2022, 8 ఏప్రిల్ నుంచి అక్టోబర్ 10 మధ్య బాండ్లను కొనుగోలు చేసినట్లు సమాచారం. కాగా, గ్రీన్‌కో సంస్థ ద్వారా బీఆర్ఎస్ పార్టీకి రూ. కోట్ల లబ్ధి చేకూరినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. గ్రీన్‌కో 2022లో ఎన్నికల బాండ్లు ఇచ్చిందని,. 2023లో ఫార్ములా ఈ రేసు జరిగిందని అన్నారు.. కాంగ్రెస్, బీజేపీకి కూడా గ్రీన్‌కో బాండ్లు ఇచ్చిందన్న విషయాన్ని కెటిఆర్ గుర్తు చేశారు.. ఫార్ములా ఈ రేసు కారణంగా గ్రీన్ కో నష్టపోయిందని, దీంతో మరుసటి ఏడాది రేస్ స్పాన్సర్‌షిఫ్ నుంచి తప్పుకుందని వివరించారు.
అది క్విడ్ ప్రోకో ఎలా అవుతుంది..? ఇది రేవంత్ రెడ్డి టీం చేస్తున్న దుష్ప్రచారమని పేర్కొన్నారు. పార్లమెంట్ ఆమోదించిన ఎన్నికల బాండ్లు అవినీతి ఎలా అవుతుందని కెటిఆర్ నిలదీశారు దేశ వ్యాప్తంగా అన్ని పార్టీకు వచ్చిన బాండ్లపై చర్చకు సిద్ధం అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# ఎస్ఎస్ఎ ఉద్యోగుల సమ్మె విరమణ

### ఉపముఖ్యమంత్రి భట్టితో అసోసియేషన్ నేతల చర్చలు.. సమ్మె విరమణ తాత్కాలికమే

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత 28 రోజులుగా సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు, సిబ్బంది సమ్మెను విరమించారు. సోమవారం ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్కతో సమగ్ర శిక్షా ఉద్యోగులతో అసోసియేషన్ నేతలు జరిపిన చర్చలు సఫలం కావడంతో సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్టు ఎస్ఎస్ఏ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి తెలిపారు. సోమవారం ప్లానింగ్ బోర్డ్ వైస్ ఛైర్మన్ చిన్నారెడ్డి, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, టీజీవో ప్రెసిడెంట్ ఏలూరి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నేతలతో వారి సమస్యలపై చర్చలు జరిపారు. వారి సమస్యల్లో పే స్కేల్ అమలు గురించి కేబినెట్ సబ్ కమిటీ అతి తొందరలోనే నిర్ణయం తీసుకుంటుందని భట్టీ ఉద్యోగులకు హామీ ఇచ్చారు. దాంతోపాటు మిగిలిన అంశాలు వెంటనే విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి, ఎస్ఎస్ఏ స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌కి పంపించి ఆమోదయోగ్యం అయ్యేలా చేస్తామని.. సమ్మె కాలంలో వేతనం ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వంపై నమ్మకం ఉంచి సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నామని.. తప్పకుండా త్వరలోనే మా న్యాయమైన డిమాండ్లన్నిటిని పరిష్కరిస్తారని ఉప ముఖ్య మంత్రి అన్నారని.. ప్రతి సమస్యను ప్రభుత్వం పరిష్కరిస్తుందని నమ్ముతూ సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్టు తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుండిగల్ యాదగిరి తెలిపారు. చర్చల్లో అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనిల్ చారి, ముఖ్య సలహాదారులు శ్రీధర్ రెడ్డి, పాషా, కోశాధికారి దుర్గం శ్రీనివాస్ తెలిపారు.

### ఎక్స్ వేదికగా విద్యాకమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి కౌంటర్

## విద్యను సర్వనాశనం చేసింది కెసిఆరే!

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో విద్యను సర్వనాశనం చేసింది మాజీ ముఖ్య మంత్రి కేసీఆరేనని తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ అన్నారు. బీఆర్ఎస్ నేత మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వ్యాఖ్యలపై ఆకునూరి మురళీ ఎక్స్ వేదికగా కౌంటర్ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడితో కాదని.. బీఆర్ఎస్‌కు విద్యను అప్పగించాలంటూ ఆ పార్టీ నాయకుడు, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేసిన వ్యాఖ్యలపై ఎక్స్ వేదికగా కౌంటర్ వేశారు. బీఆర్ఎస్‌కు విద్యను అప్పచెప్పాలా? విద్యను సర్వనాశనం చేసింది కేసీఆర్ కాదా? అని మండిపడ్డారు. కేసీఆర్ పాలన స్వర్ణయుగమా? మరి నీ పాత స్టేట్మెంట్లు చూడు ఒకసారి.. జోకర్ అవుతున్నావు ప్రవీణ్ నీవు.. అంటూ చురకలంటించారు. గింతగనం దిగజారుతావు అనుకోలేదని.. ఐపీఎస్ పరువు నిలబెట్టు అని హితవు పలికారు ఆకునూరి మురళీ. అధికారం కొరకు గిట్లాంటి అబద్ధపు చెత్త రాజకీయాలు చెయ్యాలా? ఎవడి దగ్గర నేర్చుకుంటున్నావు ఈ ఫాల్తూ రాజకీయాలు.. నవ్వుకుంటున్నారు ఎట్లాంటి ప్రవీణ్ ఎట్లా అయ్యిండని.. ఎక్స్ వేదికగా కౌంటర్ ఇస్తూ మండిపడ్డారు. ఈ మాటలు చెప్పినందుకు నా మీదకు అబద్దాలతో దింపు నీ పింకీ సోషల్ మీడియా పెయిడ్ బ్యాచ్‌ను అంటూ కూడా మురళి అదే ఎక్స్ పోస్టులో వ్యంగ్యాస్త్రాలు వేశారు.

# భారతీయ ప్రమాణాల బ్యూరోతో ఎన్ఐటి వరంగల్ ఎంఒయు

### వర్చువల్‌గా పాల్గొన్న కేంద్ర వినియోగదారుల శాఖ మంత్రి ప్రహ్లాద్‌జోషి

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** భారతీయ ప్రమాణాల రూపకల్పన, పరిశోధనలో సాంకేతిక విద్యార్థులను భాగం చేసేందుకు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్(బిఐఎస్)తో ఎన్ఐటీ వరంగల్ అవగాహన ఒప్పందం చేసుకుంది. సోమవారం బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ 78వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ఆన్‌లైన్ వేదికగా పాల్గొన్న కేంద్ర వినియోగదారుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి, వినియోగదారుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి నిధి ఖారే, బిఐఎస్ డిజి ప్రమోద్ కుమార్ తివారీ సమక్షంలో బిఐఎస్ హైదరాబాద్ శాఖ డైరెక్టర్ పివి శ్రీకాంత్, ఎన్ఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ విద్యాధర్ సుభూధి ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా బిఐఎస్ డైరెక్టర్ పివి శ్రీకాంత్ మాట్లాడతూ.. 78 ఏళ్లుగా భారతీయ ప్రమాణాల రూప కల్పనలో బిఐఎస్ విశేష సేవలం దిస్తుందని.. ఐఎస్ఐ మార్క్, బంగారు ఆభరణాలకు హాల్మార్క్, ఎలక్ట్రానిక్ ఉత్పత్తులకు రిజిస్ట్రేషన్ మార్కుల ద్వారా వినియోగ దారులకు భరో సా నిస్తోందన్నారు. ప్ర మాణాల గురించి విద్యా ర్థులకు విస్తృత అవగా హన కల్పించేందుకు, సాంకేతిక పరిశోధనల్లో భాగం చేసేందుకు దేశవ్యాప్తంగా ప్రఖ్యాత విశ్వవిద్యాలతో బిఐఎస్ ఒప్పందం చేసుకుం టుందన్నారు. ఈ ఒప్పందంలో భాగంగా ఎన్ఐటి విద్యార్థులకు ప్రమాణాల రూపకల్పనతో పాటు సాంకేతిక కమిటీల్లో సభ్యులుగా చేరేందుకూ అవకాశం కల్పిస్తామన్నారు. కళాశాల కేంద్రంగా పరిశోధనలు చేసేందుకూ సహకరించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రొఫెసర్లు శ్రీనివాసాచార్య, రతీష్ కుమార్, వేణు వినోద్, శిరీష్, శ్రీనివాసరావు, బీఐఎస్ జాయింట్ డైరెక్టర్ రాకేశ్ తన్నీరు, ఎస్‌పీఓ అభిసాయి ఇట్ట తదితరులు పాల్గొన్నారు.




# యేడాదిలోనే రూ.53వేల కోట్లు ఖర్చు చేశాం

### బిఆర్ఎస్ పదేళ్లలో వ్యయం చేసింది రూ. 85వేల కోట్లే! భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఇష్టాగోష్టి

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క యేడాది లోనే 53వేల కోట్లు ఖర్చుచేశామని బిఆర్ఎస్ మాత్రం పదేళ్ళలో రూ.85 వేల కోట్లు వ్యయం చేసిందని భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్‌రెడ్డిఅన్నారు. న్యూఢిల్లీలో ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ కాంగ్రెస్ నిబద్ధతకు ఇదే నిదర్శనమని బిఆర్ఎస్ ఏడాదికి ఖర్చు చేసింది సగటున రూ. 7 వేల కోట్లు దాటలేదని ఆయన అపహాస్యంచేశారు. బడా బాబులకు,రియల్ ఎస్టేట్ వ్యాపారులకు లబ్ది చేకూర్చేందుకే కొండలు గుట్టలకు రైతుబంధు పథకం కింద నగదును బ్యాంకు ఖాతాల్లో వేసి 20 వేల కోట్లు వృధా చేశార ఆవేదన చెందారు.హామీల అమలు చేయలేకపోవడానికి బిఆరెస్ చీకటి జీవోలే కారణమని ఆయన ఆపాదించారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీసేలా కెసిఆర్ 10 ఏళ్ల పాలన సాగిందని ఆయన ఆరోపించారు. తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ అబద్ధపు ప్రచారాలను గమనించాలని కోరారు. కేంద్రం సాగు చేసే రైతులకు ఎన్ని ఎక రాలు ఉన్న ఇచ్చేది 6 వేలు మాత్రమే అని ఆయన గుర్తుచేశారు.
రైతుల పై బీజేపీ నేతలకు ప్రేమ ఉంటే రాష్ట్రంలో అమలు అవుతున్న పథకాలను మోడీని ఒప్పించి దేశమంతా అమలు చేయిం చాలని ఆయన డిమాండ్ చేశారు.రాజకీయ నేతలు రాజకీయాలు చేసేందుకు చెప్పే ప్రచారాలను నమ్మకుండ ప్రజలు వాస్తవాలను గమనించాలని కోరారు.20 వేల కోట్లు రోడ్లకు, పాడవు బడ్డ భూములకు, బిల్డింగ్ లకు ఎందుకు ఇచ్చారో కేటీఆర్ చెప్పాలి అని నిలదీశారు. ప్రజలే కేటీఆర్ కు గుణపాఠం చెప్తారు.వరి వేస్తే ఉరి అని నిబంధనలు పెట్టిన బిఆర్ఎస్ కు రైతులపై మాట్లాడే అర్హతలేదు.రూ.55 కోట్లు అక్రమంగా విదేశీ కంపెనీకి పంపిస్తే, ఈడీ విచారణకు పిలిస్తే కేటీఆర్ డ్రామాలు ఆడుతున్నాడు.సోషల్ మీడియాలో చిల్లర ప్రచారాలు. రేవంత్ రెడ్డి నిజాం నవాబు లా వ్యవహరించడం లేదు, మా మంత్రులు నిలబడలేదని ఇష్టరీతిన ప్రచారం చేస్తున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రులను మీ ఇంటి కాడ అటెండర్లుగా చూశారు, మా సీఎం రేవంత్ ఆ సంస్కృతి కాదు.సోషల్ మీడియా ద్వారా సీఎం ను చిన్నబుచ్చే కుట్ర కేటీఆరే చేస్తున్నారు.తెలుగు రాష్ట్రాల్లోని యాంకర్లకు సీఎం లు ఎవరో తెలవని స్థితిలో ఉన్నారా?రాబోయే నాలుగు సంవత్సరాలలో ఇచ్చిన హామీలు అన్ని నెరవేరుస్తామని చామల కిరణ్ ధీమావ్యక్తం చేశారు.

### సంక్షేమ విద్యార్థుల స్కాలర్‌షిప్ దరఖాస్తు గడువు మార్చి 31 వరకు పెంపు

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, ఇబిసి, దివ్యాంగ విద్యార్థుల ఉపకార వేతనాలు, బోధన రుసుములకు సంబంధించి ఆన్‌లైన్ దరఖాస్తుల గడువు పొడిగిస్తూ సాంఘిక సంక్షేమ శాఖ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు దీనికి సంబంధించి సాంఘిక సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్కాలర్‌షిప్‌లు, బోధన రుసుముల నిమిత్తం మార్చి 31వ తేదీ వరకూ దరఖాస్తు చేసుకోచ్చని పేర్కొన్నారు. కాగా 2024–25 విద్యాసంవత్సరానికి సంబంధించి సెప్టెంబరు 1 నుండి డిసెంబరు 31వ తేదీ వరకూ ఈపాస్ వెబ్‌సైట్లో దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. ఈసారి దరఖాస్తులు తక్కువగా వచ్చినట్లు అధికారులు గుర్తించారు. ప్రస్తుత విద్యా సంవత్సరానికి 7,44,060 మంది రెన్యువల్ విద్యార్థులు ఉంటే, దరఖాస్తు చేసుకునేందుకు గడువు ముగిసిన నాటికి 4,08,171 మంది మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. కొత్తగా వివిధ కోర్సుల్లో చేరిన వారు రాష్ట్ర వ్యాప్తంగా 4,83,254 మంది విద్యార్థులు ఉండగా, వారిలోనూ కేవలం 1,39,044 మందే కొత్తగా దరఖాస్తు చేసుకున్నారు.దీంతో సాంఘిక సంక్షేమ శాఖ దరఖాస్తు గడువును మార్చి 31వరకూ పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది.

## కెటిఆర్‌వి వేల కోట్ల అవినీతి కుంభకోణాలు

### లాయర్లతో ఇడి విచారణకు వెళ్లినా.. కవితకు తప్పని జైలు

### మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** మున్సిపల్ మంత్రిగా కెటిఆర్ వేల కోట్ల అవినీతి కుంభకోణాలు చేయడమే కాకుండా ఫార్ములా ఈ రేస్ వ్యవహారంలో రూ. 600 కోట్ల కుంభకోణంలో ఆయనకు కీలకపాత్ర ఉందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం సిఎల్‌పి కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షంలో కేటీఆర్ ఇమడలేకపోతున్నాడని విమర్శించారు. కేటీఆర్ స్వయంప్రకాశిత నేతకాదు, కేటీఆర్ గోల్డెన్ స్పూన్ రాజకీయ నాయకుడు.. ఇతరులపైన ఆధారపడి కేటీఆర్ రాజకీయాలు చేస్తున్నారుని ఎద్దేవా చేశారు. ఎసిబి కేసును లొట్టపీసు కేసు అన్న కేటీఆర్‌కు విచారణలో పక్కన లాయర్ ఎందుకు? అని యెన్నం నిలదీశారు. ఫార్ములా-ఈ రేస్ వ్యవహారంలో అనేక ఉల్లంఘనలు ఉన్నాయని అన్నారు. ఫార్ములా అవినీతిపై విచారణ జరిపించాలని హారీశ్‌రావు అసెంబ్లీలో చేసిన డిమాండ్ ఆధారంగానే చర్యలు మొదలయ్యాయని గుర్తుచేశారు. ఇంటిపైన డ్రోన్ ఎగురవేసినందుకు అప్పట్లో రేవంత్‌రెడ్డిని 14రోజులు జైలు పంపించారని తెలిపారు. సిరిసిల్ల లో కేటీఆర్ అనుచరులు ఆక్రమించుకున్న భూములు వెనక్కి ఇస్తున్నారు. కవిత వెంట లాయర్లు విచారణకు ఢిల్లీ వెళ్లినా ఆమె తీహార్ జైలుకు వెళ్లక తప్పలేదని గుర్తుచేశారు.చట్టానికి లోబడి కేటీఆర్ విచారణకు హాజరుకావాలన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

## వర్గీకరణకు బిసిల మద్దతు కొండంత శక్తి

### ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

**హైదరాబాద్, జనవరి 6,ప్రభాతవార్త:** వర్గీకరణను బిసిల మద్దతు తెలపడం వల్ల తమకు కొండంత శక్తిని ఇస్తుందని ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా బిసి కళానేతలు, నిరుద్యోగ కళాకారులు నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకించే శక్తులపైనే మన పోరాటమని మందకృష్ణ మాదిగ స్పష్టం చేశారు. బీసీ సామాజిక వర్గం అండగా నిలవడం తమకు ఎంతో శక్తిని ఇస్తుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ పోరాటం ఎవరికి వ్యతిరేకంగా సాగలేదని కేవలం మాదిగలు మాదిగ ఉప కులాలకు న్యాయం జరగాలనేది తమ లక్ష్యమన్నారు. పోరాడి వర్గీకరణను సాధించుకున్నప్పటికీ అమలు చేయించుకోలేని స్థితిలో ఉండడం ఆవేదన కలిగిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో వర్గీకరణ దిశగా జరుగుతున్న పోరాటాన్ని కొందరు తప్పుడు ధోరణిలో ప్రచారం చేస్తున్నారని అయినప్పటికీ వర్గీకరణ ను సాధించుకునే వరకు తమ పోరాటం సాగుతుందని స్పష్టం చేశారు. తమ లక్ష్యాలను సాధించుకునేందుకు ఫిబ్రవరి 7న వెయ్యి గొంతుకలు లక్ష డబ్బులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు.

# ఆందోళన వద్దు.. మేమున్నాం

### ప్రజావాణి ఫిర్యాదుదారులతో హైడ్రా కమిషనర్ రంగనాథ్

### మూడు వారాల్లో సమస్య పరిష్కరిస్తామని హామీ

### తొలిరోజు ఉదయం 11 నుంచి రాత్రి వరకు సాగిన గ్రీవెన్స్.. మొత్తం 83 ఫిర్యాదుల స్వీకరణ

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** హైడ్రా కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ప్రతి సోమవారం తలపెట్టిన ప్రజా వాణిలో భాగంగా మొదటి రోజు మొత్తం 83ఫిర్యాదలు అందాయి. ఉదయం 11 గంటలకు మొదలైన గ్రీవెన్స్ రాత్రి వరకూ సాగింది. కమిషనర్ రంగనాథ్ నేరుగా ఫిర్యాదులు స్వీకరించారు. మొదటగా కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదుదారులకు టోకెన్లు అందజేసి విజిటింగ్ రూంలో కూర్చోబెట్టి వరుస క్రమంలో ఫిర్యాదుల స్వీకరణ చేపట్టారు. ఒకొక్క ఫిర్యాదు దారుడితో సుమారు 5నుంచి 10నిమిషాల వరకు కమిషనర్ మాట్లాడారు. సమస్య ఏమిటి..? ఏ ప్రాంతానికి చెందింది..? తెలుసుకుని అప్పటికప్పుడే స్థానిక అధికారులతో మాట్లాడి సమస్యను వివరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ఔటర్ రింగ్‌రోడ్డు పరిధి దాటి ఇతర జిల్లాల నుంచి కూడా ఫిర్యాదులు రాగా తమ పరిధిలో లేదని నచ్చజెప్పి వెనక్కి పంపించారు. ప్రతి ఫిర్యాదుపై అధికారులు క్షేత్రస్థాయిలో వెళ్ళి వారం రోజుల్లో ఆఫిర్యాదుకు సంబంధించిన పూర్తి నివేదిక కావాలంటూ ఆదేశాలు జారీ చేశారు.

**ప్రతి ఫిర్యాదుకు 3 వారాల గడువు..**

ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన ప్రతిఒక్కరికి 3వారాల గడవు ఇవ్వాలని ఆతర్వాత మీఫిర్యాదుపై స్పందన ఉంటుందంటూ కమిషనర్ రంగనాథ్ హామీ ఇచ్చారు. నేరుగా హైడ్రా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారని తెలిపారు. ఈసందర్భంగా సామాన్యుల నుంచి ప్రభుత్వ, పోలీసు ఉద్యోగులు, ఆర్మీ అధికారులు, రిటైర్డ్ ఉద్యోగులు, రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల ప్రతినిధులు ఇలా అన్ని వర్గాల నుంచి నేరుగా కమిషనర్‌కి ఫిర్యాదులు అందజేశారు.


**చెరువులు, పార్కులు, రహదారుల కబ్జాపైనే..**

ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదుల్లో ఎక్కువగా చెరువులు, పార్కులు,రహదారుల కబ్జాపైనే ఉన్నాయి. ప్రజా అవసరాలకు ఉద్దేశించిన స్థలాలను కొంతమంది స్థానికులు కాజేస్తున్నారంటూ అందుకు సంబంధించిన ఆధారిత పత్రాలతో ఫిర్యాదులు చేవారు. పలుప్రాంతాల్లో పాత లే ఔట్లను పక్కన పెట్టి.. ఫోర్జరీ లే ఔట్లతో పార్కులను, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలను కాజేసినట్లు ఫిర్యాదు చేశారు. తనకు ప్రభుత్వం కేటాయించిన ఇంటి స్థలంతో పాటు.. పార్కు స్థలాన్ని కూడా స్థానికంగా ఉన్న ఓ మహిళ కాజేసిందని.. స్థానిక అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించలేదని 1971లో ఇండో -పాక్ వార్‌లో నేరుగా పాల్గొన్న విశ్రాంత సైనికుడు పి. సీతారామరాజు ఫిర్యాదు చేశారు. జవహార్‌నగర్‌లో ప్రభుత్వ భూమిని నోటరీ చేసి అమ్మేస్తున్నారని.. మొత్తం 6 వేలఎకరాలకు గాను 2500 ఎకరాలు మాత్రమే మిగిలి ఉందని.. దీనిని కూడా ప్లాట్లు చేసి అక్రమ లే ఔట్‌తో అమ్మేస్తున్నారని తాజాగా 15 ఎకరాల స్థలాన్ని స్థానికంగా ఉన్న వ్యక్తి కాజయాలనిప్రయత్నిస్తున్నారని ముఖేష్‌కుమార్ అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. ఇరిగేషన్ నాలాకు ఆనుకుని ఉన్న ప్రభుత్వ స్థలాన్ని 60 గజాల ప్లాట్లు చేసి అమ్మేస్తున్నారని.. వరద నీరు వచ్చి చేరే లోతట్టు ప్రాంతంలో పేదవారు ఇల్లు కొనుక్కొని మోసపోతున్నారని.. వెంటనే ఆపాలంటూ ఉప్పల్ నియోజకవర్గం చిలకానగర్ కార్పొరేటర్ భర్త ప్రవీణ్ ముదిరాజ్ హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. మియాపూర్ పరిసర ప్రాంతాల్లోని బక్షికుంట, రేగుల కుంటలను సుందరీకరిస్తే ఆయా చెరువుల్లోకి మురుగు నీటిని వదిలేస్తున్నారని చందానగర్‌కు చెందిన ప్రజా సంఘాల నాయకులు ఫిర్యాదు చేశారు. అక్కడ ఉన్న గేటెడ్ కమ్యూనిటీకి చెందిన వారు ఎస్‌టీపీ(సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్) ద్వారా మురుగును శుభ్రం చేయకుండానేరుగా చెరువులోకి వదిలేయడంతో రూ. కోట్లు ఖర్చు చేసి కాపాడిన చెరువు మళ్లీ దుర్గంధంగా మారుతోందని స్థానికులు ఫిర్యాదు చేశారు.



ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్

# బ్రిస్బేన్ ఓపెన్ టోర్నీ విజేత సబలెంకా



టైటిల్‌తో సీజన్ ప్రారంభించిన టెన్నిస్ స్టార్

**ఢిల్లీ:** గత ఏడాదిని ప్రపంచ నంబర్ వన్ ర్యాంక్‌తో ముగించిన బెలారస్ టెన్నిస్ స్టార్ సబలెంకా కొత్త ఏడాదిని టైటిల్‌తో ఆరంభించింది. బ్రిస్బేన్‌లో ముగిసిన మహిళల టెన్నిస్ సంఘం (డబ్ల్యూ టీఏ) బ్రిస్బేన్ ఓపెన్-500 టోర్నీలో టాప్ సీడ్ సబలెంకా విజేతగా నిలిచింది. హోరాహోరీగా సాగిన సింగిల్స్ ఫైనల్లో సబలెంకా 4-6, 6-3, 6-2తో ప్రపంచ 107వ ర్యాంకర్, రష్యాకు చెందిన క్వాలిఫయర్ పోలీనా కుదెర్మెతోవాపై గెలిచింది. విజేతగా నిలిచిన సబలెంకాకు 1,92,475 డాలర్ల ( భారత్ కరెన్సీలో 1 కోటీ 65 లక్షల రూపాయలు) ప్రైజ్ మనీతోపాటు 500 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి. కుదెర్మెతోవాతో జరిగిన తుదిపోరులో సబలెంకా తొలి సెట్టు కోల్పోయినా, నెమ్మదిగా తేరుకొని ఆ తర్వాత వరుసగా రెండు సెట్లను సొంతం చేసుకుంది. 1 గంట 47 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సబలెంకా ఐదు ఏస్లు సంధించింది. తన సర్వీసును మూడుసార్లు కోల్పోయి, ప్రత్యర్థి సర్వీసును ఆరు సార్లు బ్రేక్ చేసింది. కుదెర్మెతోవా ఆరు ఏస్‌లు సంధించినా, తొమ్మిది డబుల్ ఫాల్ట్‌లు చేసి మూల్యం చెల్లించుకుంది. టోర్నీ మొత్తంలో కేవలం ఒక సెట్టును కోల్పోయిన సబలెంకా తాజా విజయంతో కెరీర్‌లో 18వ సింగిల్స్ టైటి ల్సును దక్కించుకుంది. సీజన్ తొలి గ్రాండ్ స్లామ్ టోర్నమెంట్ ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో సబలెంకా డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగనుంది.

## ఎటిపి టెన్నిస్ టోర్నీలో మెయిన్ డ్రాకు సుమిత్ అర్హత



**ఢిల్లీ:** న్యూజిలాండ్‌లోని ఏఎస్‌బీ క్లాసిక్ అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఏటీపీ) టోర్నీలో భారత టెన్నిస్ స్టార్ సుమిత్ నాగల్ మెయిన్ డ్రాకు అర్హత సాధించాడు. అక్లాండ్‌లో జరిగిన అర్హత రౌండ్ పోరులో నాగల్ 76 (5), 63తో ఫ్రాన్స్‌కు చెందిన అడ్రియన్ మనారినోపై అద్భుత విజయం సాధించాడు. ఏటీపీ ర్యాంకింగ్స్‌లో ప్రస్తుతం 98వ ర్యాంక్‌లో ఉన్న నాగల్ తనకంటే మెరుగైన ర్యాంక్ (66)లో ఉన్న అడ్రియన్‌ను మట్టి కరిపించాడు. ఇటీవల పలు జరిగిన పలు టోర్నీల్లో మొదటి రౌండ్లలోనే నిష్క్రమించిన నాగల్, సీజన్ తొలి గ్రాండ్‌స్లామ్ ఆస్ట్రేలియన్ ఓపెన్‌కు ముందు మెరుగైన ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు.



## ఐర్లాండ్‌తో వన్డే సిరీస్‌కు భారత జట్టు

### కెప్టెన్‌గా స్మృతి మంధాన

**ఢిల్లీ:** భారత్, ఐర్లాండ్ మధ్య రాజ్‌కోట్‌లో మహిళల మూడు వన్డే సిరీస్ జరగనుంది. ఈ మహిళల వన్డే మ్యాచ్‌లన్నీ రాజ్‌కోట్‌లోని నిరంజన్ షా స్టేడియంలో జరుగుతాయి. జనవరి 10 నుంచి రాజ్‌కోట్‌లో భారత్, ఐర్లాండ్ మధ్య సిరీస్ జరగనుంది. ఆ తర్వాత చివరి రెండు మ్యాచ్‌లు జనవరి 12, 15 తేదీల్లో జరగనున్నాయి. ఐర్లాండ్‌తో జరిగే వన్డేల సిరీస్‌కు భారత మహిళా జట్టు ఖరారైంది. స్మృతి మంధాన కెప్టెన్సీలోని ఈ సిరీస్‌కు దీప్తి శర్మ వైస్ కెప్టెన్‌గా ఎంపికైంది. టీమిండియా రెగ్యులర్ కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్, స్టార్ బౌలర్ రేణుకా సింగ్ ఠాకూర్‌లను ఈ సిరీస్‌కు దూరంగా ఉంచారు. భారత్ ఇటీవల స్వదేశంలో వెస్టిండీస్‌తో వన్డే, టీ20 సిరీస్‌లు ఆడి రెండింటిలోనూ విజయం సాధించింది. వీరి స్థానంలో సయాలీ సత్‌ఘరే కొత్త ముఖాన్ని చేర్చారు. ముంబైకి చెందిన ఈ ఆల్‌రౌండర్, గత ఏడాది ఇండియా ఎతో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లింది. సయాలీతో పాటు రాఘవి బిషప్ కూడా అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసే అవకాశం ఉంది. వెస్టిండీస్‌తో ఆడిన టీమిండియా ఆటగాళ్ల నుంచి హర్మన్‌ప్రీత్, రేణుక మాత్రమే తప్పుకున్నారు. గత నెలలో వెస్టిండీస్‌తో స్వదేశంలో జరిగిన సిరీస్‌లో హర్మన్‌ప్రీత్ మోకాలికి గాయమైంది. ఈ గాయం కారణంగా ఆమె తొలి రెండు టీ20 మ్యాచ్‌లు ఆడలేకపోయింది. ఆమె మూడో టీ20లో తిరిగి జట్టులోకి వచ్చింది. ఆ తర్వాత 3 మ్యాచ్‌ల సిరీస్‌లో జట్టుకు నాయకత్వం వహించింది. కాగా ఈ ఏడాది మహిళల ప్రపంచ కప్-2025కి భారత్ ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది. దీనికి ముందు స్వదేశంలో రెండు వన్డే సిరీస్‌లు ఆడాల్సి ఉంది. వీటిలో ఐర్లాండ్ మొదటిది. ఆ తర్వాత ఫిబ్రవరిలో జరిగే మహిళల ప్రీమియర్ లీగ్‌లో ఆటగాళ్లు బిజీ కానున్నారు. ఇక జూన్, జూలైలో టీ20, వన్డే సిరీస్‌ల కోసం ఇంగ్లండ్‌లో పర్యటించాల్సి ఉంది. తదుపరి సెప్టెంబర్‌లో ఆస్ట్రేలియాతో మూడు వన్డేల సిరీస్‌ని కలిగి ఉంది. దీని తర్వాత ప్రపంచ కప్‌నకు భారత్ ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది. అక్టోబర్‌లో ఈ టోర్నీ జరగాల్సి ఉంది. ఇక భారత మహిళల క్రికెట్ జట్టులో స్మృతి మంధాన (కెప్టెన్), దీప్తి శర్మ (వైస్ కెప్టెన్), ప్రతీకా రావల్, హర్లీన్ డియోల్, జెమిమా రోడ్రిగ్స్, ఉమా చెత్రీ (కీపర్), రిచా ఘోష్ (కీపర్), తేజల్ హస్బానిస్, రాఘవి బిష్త్, మిన్ను మణి, ప్రియా మిశ్రా, తనుజా కన్వర్, టిటాస్ సాధు , సైమా ఠాకోర్, సయాలీ సత్ఘరే ఉన్నారు.

# జీరోలైన స్టార్ ప్లేయర్స్

### సిడ్నీ ఘోర వైఫల్యంపై పోస్టుమార్టం

### టీమిండియా ఓటమికి బాధ్యులెవరు?

**ఢిల్లీ:** వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు కీలకమైన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా సిడ్నీలో ఆస్ట్రేలియా 3-1 తేడాతో విజయం సాధించింది. ఈ సిరీస్‌ను నిలబెట్టుకోవడంలో టీమిండియా ఘోరంగా విఫలమైంది. జట్టు పేలవ ప్రదర్శనకు బ్యాటింగ్ విభాగమే ప్రధాన కారణం. మొత్తం సిరీస్‌లో టీమిండియా పేసర్లు ఇచ్చిన ఫైట్‌ను బ్యాటింగ్ విభాగం ఇవ్వలేదు. తద్వారా ఈ ప్రతిష్టాత్మక సిరీస్‌ను వరుసగా



మూడోసారి గెలుచుకోవడంలో భారత జట్టు విఫలమైంది. ఈసారి సిడ్నీ టెస్టులో వైఫల్యంపై పోస్టుమార్టం జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో భారత్ ఓపెనర్లు ఆశించిన స్థాయిలో రాణించలేకపోయారు. జైస్వాల్, కేఎల్ రాహుల్ రెండు ఇన్నింగ్స్‌లోనూ శుభారంభం అందించలేకపోయారు. యశస్వి 10, 22 పరుగులు చేయగా, రాహుల్ 4, 13 పరుగులు మాత్రమే చేశారు. కాగా, ఈ సిరీస్‌లో రాహుల్ ఓపెనర్‌గా ఆకట్టుకోగా, అత్యధిక పరుగులు చేసిన ఆటగాడు యశస్వి. అతడు ఐదు టెస్టుల్లో 391 పరుగులు చేశాడు. స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ కూడా సిడ్నీలో అట్లర్ ఫ్లాప్ అయ్యాడు. ఈ మ్యాచులో 17, 6 పరుగులు మాత్రమే చేసి ఆస్ట్రేలియాకు ఆధిపత్యం చెలాయించే అవకాశం ఇచ్చాడు. పెర్త్‌లో జరిగిన తొలి టెస్టులో కోహ్లీ సెంచరీ చేసినా, ఆ తర్వాత నిలకడను కొనసాగించలేకపోయాడు. ఈ క్రమంలో సిరీస్లో 23.75 సగటుతో 190 పరుగులు మాత్రమే చేశాడు. ఈ యావరేజ్ కోహ్లీ ఆటతీరు క్షీణించడాన్ని చూపిస్తోంది. న్యూజిలాండ్‌తో స్వదేశంలో జరిగిన టెస్టు సిరీస్‌లో కూడా కోహ్లీ ఆకట్టుకోలేదు. ఇక కెప్టెన్ రోహిత్ శర్మ సిడ్నీలో రెగ్యులర్‌గా ఆడకపోవడం చర్చనీయాంశమైంది. అయితే ప్లేయింగ్ ఎలెవన్లో రోహిత్ స్థానంలో వచ్చిన శుభమన్ గిల్ అద్భుతంగా ఏమీ రాణించలేకపోయాడు. వన్ డౌన్ తర్వాత మొదటి ఇన్నింగ్స్‌లో 20 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 13 పరుగులు మాత్రమే చేశాడు. శుభమన్ విఫలమవడంతో భారత జట్టులో ఒత్తిడి మరింత పెరిగింది. మూడు టెస్టులు ఆడే అవకాశం లభించినా కానీ 93 పరుగులు మాత్రమే చేశాడు. ఇక అనుభవజ్ఞుడైన ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా సిడ్నీలో పూర్తిగా విఫలమయ్యాడు. బంతితో లేదా బ్యాట్‌తో ఎలాంటి ప్రత్యేక ముద్ర వేయలేకపోయాడు. ఒక్క వికెట్ కూడా తీయలేదు. తొలి ఇన్నింగ్స్‌లో 26 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 13 పరుగులు చేశాడు. మూడో రోజు జడేజా కేవలం 5 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్ కూడా నిష్ఫలంగా మారిపోయాడు. ఆయన మొత్తం 26 పరుగులు మాత్రమే చేశాడు. మూడో రోజు నాల్గో ఇన్నింగ్స్‌లో ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాను భారత్ బాగా కోల్పోయింది. అతడు ఫిట్‌గా లేనందున బౌలింగ్‌కు దూరంగా ఉంటంతో, ఆస్ట్రేలియా తన లక్ష్యాన్ని సులభంగా ఛేదించింది. రెండో రోజు లంచ్ విరామం తర్వాత బుమ్రా మైదానంలోకి రాలేదు. మరుసటి రోజు బ్యాటింగ్‌కు వచ్చిన ఖాతా తెరవలేదు. ఆస్ట్రేలియాతో జరిగిన తొలి ఇన్నింగ్స్‌లో రెండు వికెట్లు తీశాడు. బుమ్రా తన మొత్తం ఆస్ట్రేలియా పర్యటనలో ఈ సిరీస్‌లో 32 వికెట్లు పడగొట్టాడు. ఇది అత్యధికం. పెర్త్ టెస్టులో జట్టుకు నాయకత్వం వహించగా, భారత్ 295 పరుగుల తేడాతో విజయం సాధించింది. రోహిత్ గైర్హాజరీలో బుమ్రా సిడ్నీలో తాత్కాలిక కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఇప్పుడు వీటన్నింటినీ భారత్ క్రికెట్ బోర్డు పరిశీలనలోకి తీసుకుని టీమిండియాలో పలు కీలక మార్పులు చేసే దిశగా కసరత్తు చేస్తోంది.



## దేశవాళీ వన్డే టోర్నీ చివరి లీగ్‌లో..

## విజయంతో ముగించిన హైదరాబాద్


### 8 వికెట్ల తేడాతో అరుణాచల్ ఓటమి

**ఢిల్లీ:** విజయ్ హజారే ట్రోఫీ దేశవాళీ వన్డే క్రికెట్ టోర్నమెంట్‌ను హైదరాబాద్ జట్టు విజయంతో ముగించింది. అహ్మదాబాద్‌లో జరిగిన గ్రూప్ సిచివరి లీగ్ మ్యాచ్‌లో హైదరాబాద్ 8 వికెట్ల తేడాతో అరుణాచల్‌ప్రదేశ్ జట్టును ఓడించింది. టాస్‌గెలిచిన హైదరాబాద్ బౌలింగ్ ఎంచుకోగా తొలుత బ్యాటింగ్‌కు దిగిన అరుణాచల్‌ప్రదేశ్ 28.3 ఓవర్లలో 96 పరుగులకే కుప్పకూలింది. హైదరాబాద్ ఎడంచేతి వాటం స్పిన్నర్లు తనయ్ త్యాగరాజన్ 32 పరుగులిచ్చి 5 వికెట్లు, గంగం అనికేత్ 14 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టి అరుణాచల్‌ప్రదేశ్‌ను దెబ్బ కొట్టారు. మరో వికెట్ పేసర్ చామా మిలిందుకు లభించింది. అరుణాచల్ జట్టుతో సిద్ధార్థ్ బలోడి (29; 5 ఫోర్లు), ధ్రువ్ సోని (20; 3 ఫోర్లు), బిక్కీ కుమార్ (15; 3 ఫోర్లు) మినహా ఇతర బ్యాటర్లు విఫలమయ్యారు. 97 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన హైదరాబాద్ 12 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 100 పరుగులు చేసి గెలిచింది. తన్మయ్ అగర్వాల్ (19 బంతుల్లో 22; 3 ఫోర్లు, 1 సిక్స్), కనాలా నితేశ్ (16 బంతుల్లో 15; 2 ఫోర్లు) అవుటయ్యారు. పట్కొరి నితేశ్ (31 బంతుల్లో 29 నాటౌట్; 3 ఫోర్లు, 1 సిక్స్), హిమతేజ (12 బంతుల్లో 21 నాటౌట్; 1 ఫోర్, 2 సిక్సులు) అజేయంగా నిలిచారు. తనయ్ త్యాగరాజన్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది. కాగా ఎనిమిది జట్లున్న గ్రూప్ సిలో హైదరాబాద్ జట్టు 7 మ్యాచ్‌లు ఆడగా, 4 ఇంటిలో గెలిచి, 3 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. 16 పాయింట్లతో 4వ స్థానంలో నిలిచి నాకౌట్ దశకు అర్హత సాధించలేకపోయింది. నాగాలాండ్, పుదుచ్చేరి, కర్ణాటక, అరుణాచల్‌ప్రదేశ్ జట్లపై నెగ్గిన హైదరాబాద్, ముంబై, సౌరాష్ట్ర, పంజాబ్ జట్ల చేతుల్లో ఓడిపోయింది. ఓవరాల్‌గా ఈ టోర్నీలో హైదరాబాద్ తరపున బ్యాటింగ్ విభాగంలో అరవెల్లి అవనీశ్‌రావు 241 పరుగులు, 1 సెంచరీ, 2 అర్ధ సెంచరీలు, తన్మయ్ అగార్వాల్ 227 పరుగులు, 2 అర్ధ సెంచరీలు, వరుణ్‌గౌడ్ 203 పరుగులు, 1 సెంచరీ, 1 అర్ధ సెంచరీ చేసి ఆకట్టుకున్నారు. ఇక హైదరాబాద్ జట్టు బౌలింగ్ విషయానికి వస్తే చామా మిలింద్ 12 వికెట్లు, తనయ్ త్యాగరాజన్ 11 వికెట్లు పడగొట్టగా, అనికేత్, శరణు నిశాంత్, ముదస్సిర్ 7 వికెట్లు చొప్పున దక్కించుకున్నారు.

# వాణిజ్యం

## ఐటీ ఉద్యోగులకు టాప్ 2 కంపెనీల షాక్

**ముంబై, జనవరి 6:** దేశంలో రెండవ అతిపెద్ద ఐటి సేవల సంస్థ ఇన్ఫోసిస్ వార్షిక వేతనాల పెంపును ప్రస్తుత ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికానికి వాయిదా వేసింది. బెంగళూరుకు చెందిన ఈ కంపెనీ చివరి సారిగా 2023 నవంబరులో జీతాల పెంపును అమలు చేసింది. సాధారణంగా సంవత్సరం ప్రారంభంలో అమలు కావాల్సిన వేతన పెంపు ఆలస్యం కావడం ప్రపంచ డిమాండ్ వాతావరణంలో ప్రత్యేకించి ఐటి సేవల రంగంలో విస్తృత అనిశ్చితిని ప్రతిబింబిస్తోంది. బలహీనమైన విచక్షణ వ్యయం, క్లయింట్ బడ్జెట్ల ఆలస్యం, కొనసాగుతున్న స్థూల ఆర్థిక అనిశ్చితితో ఐటి కంపెనీలు ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. ఇలాంటి వాతావరణంలో పోటీ కంపెనీలపై హెచ్‌సిఎల్ టెక్, ఎల్‌టిఐ మైండ్‌ట్రీ, ఎల్అండ్‌టి టెక్ సర్వీసెస్ కూడా ఖర్చులను తగ్గించుకునేందుకు, లాభదాయకతను కొనసాగించడానికి రెండవ త్రైమాసికంలో జీతం ఇంక్రిమెంట్‌లను దాటవేశాయి. నాలుగవ త్రైమాసికంలో అక్టోబరు 17న దశల వారీగా వేతనాల పెంపుదలకు ప్లాన్ చేస్తున్నట్లు ఇన్ఫోసిస్ తెలిపింది. అందులో కొంత భాగం జనవరిలో



అమలులోకి వస్తుందని, మిగిలినది ఏప్రిల్‌లో అమలులోకి వస్తుందని రెండవ త్రైమాసిక ఫలితాల తర్వాత విలేకరుల సమావేశంలో చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ జయేష్ సంఘ్‌రాజ్కా తెలిపారు. రెండవ త్రైమాసికంలో ఇన్ఫోసిస్ నికర లాభం త్రైమాసికానికి 2.2శాతం పెరిగి రూ.6,506 కోట్లకు చేరుకుంది. తక్కువ ఆన్‌సైట్ ఖర్చులు, మెరుగైన వినియోగ రేట్లు, మెరుగైన కార్యాచరణ సామర్థ్యాల కారణంగా మార్జిన్‌లు 10 బేసిస్ పాయింట్ల మేర మెరుగయ్యాయి. సాధారణంగా ఐటి రంగంలో పనిచేసే ఉద్యోగులకు మంచి జీతాలు ఉంటాయి. అయితే ఇక్కడ కూడా ఉన్నతస్థాయి అధికారులకు, ప్రారంభ స్థాయి ఉద్యోగులకు మధ్య వేతనాల పెంపు విషయంలో భారీ వ్యత్యాసాలు ఉన్నాయి.

## ఇన్వెస్టర్ల సంపద రూ.12 లక్షల కోట్లు ఆవిరి

**ముంబై, జనవరి 6:** దలాల్ స్ట్రీట్‌లలో మరోసారి వైరస్ భయాలు మొదలయ్యాయి. దేశంలో హెచ్ఎంపీవి కేసులు వెలుగు చూసిన వేళ సూచీలు అమ్మకాలు ఎదుర్కొన్నాయి. ఆసియా మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు, విదేశీ మదుపర్ల అమ్మకాలు సూచీలను పడేశాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 1400 పాయింట్ల మేర పతనం అవ్వగా.. నిఫ్టీ 250కి చేరింది. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ నెలను దాదాపు రూ.12 లక్షల కోట్ల మేర క్షీణించి రూ.439 లక్షల కోట్లకు చేరింది. బెంగళూరులో ఇద్దరు చిన్నారుల్లో హెచ్ఎంపీవీని గుర్తుచేసుకున్న తరుణంలో సూచి పతనమయింది. అనంతరం భారీ నష్టాల్లోకి ఇదే 17081.62 పాయింట్ల కనిష్టాన్ని తాకిన సూచి,




చివరికి 1258.12పాయింట్ల నష్టపోయి 77,964.99 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీసైతం 388.70 పాయింట్లు నష్టపోయి 23,616.05 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ మరో 3 పైసలు క్షీణించి రూ.85.82గా ఉంది. టైటాన్, సన్‌ఫార్మా షేర్లు మినహా అన్ని కంపెనీల షేర్లు నష్టాల్లో ముగిసాయి. టాటా స్టీల్, ఎన్‌టిపిసి, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంక్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు విభాగం నష్టపోయాయి. బంగారం చెన్సు 2845 వద్ద కొనసాగుతోంది. చైనాలో వెలుగుచూసిన హ్యూమన్ మెటానిమో వైరస్ కేసులు భారత్‌లోనూ నమోదుకావడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. బెంగళూరులో 2, గుజరాత్‌లో ఒక కేసు నమోదైనట్లు వార్తలు రావడం కలకలం రేపింది. ఈ వార్తలు ప్రధానంగా సూచీలను పడేశాయి.ఆసియా మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు కూడా మన మార్కెట్లపై ప్రభావం చూపుతున్నాయి. ఆ రోజుల్లో అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు స్వీకరించనున్న చైనా సహా దేశాలపై టారిఫ్ భయం. దీంతో జపాన్ నిక్కీ, హాంకాంగ్, షాంఘై మార్కెట్లు నష్టాల్లో ముగిశాయి. హెచ్ఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్, ఐటీసీ, టాటా స్టీల్ పతనమయ్యాయి.

## సిమెంట్‌పై జిఎస్‌టిని 18శాతానికి తగ్గించాలి



**న్యూఢిల్లీ, జనవరి 6:** దేశంలో నిర్మాణ రంగంలో సామగ్రి వినియోగం పెంచేందుకు ప్రభుత్వం సిమెంట్ జీఎస్టీని 28 శాతం నుంచి 18 శాతం తగ్గించాలని జేకే లక్ష్మీ సిమెంట్ విడుదల చేసింది. వచ్చే నెలలో ప్రవేశపెట్టబోయే 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో దీనికి సంబంధించిన విధానపరమైన చర్యలు కంపెనీ ప్రెసిడెంట్, డైరెక్టర్ అరుణ్ శుక్లా చెప్పారు. దేశీయంగా నిర్మాణాలకు పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చేందుకు సిమెంట్ తయారీ పెంచాల్సిన అవసరం ఏర్పడింది. ఇది సగటున 78 శాతం వార్షిక రేటుతో పెరుగుతుందని ఆయన తెలిపారు. ఆదివారం జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన అరుణ్ శుక్లా, సిమెంట్‌పై జీఎస్టీని తగ్గించాలనే డిమాండ్ చాలా కాలంగా పెండింగ్‌లో ఉంది. భారత ఆర్థికవ్యవస్థ తోడ్పడే ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను నిర్మించేందుకు సిమెంట్ అవసరం. ప్రస్తుతం ఉన్న సిమెంట్ వినియోగాన్ని పెంచాలని, అందుకోసం అమలు చేయాల్సిన అత్యధిక జీఎస్టీ నుంచి 18 ఏళ్లకు పరిమితం చేయడం జరిగిందని అరుణ్ శుక్లా వివరించారు. సిమెంట్ కాంక్రీట్ రోడ్లు ఎక్కువ కాలం మన్నికగా ఉంటాయి. భవిష్యత్తులో ఇవి తారు రోడ్ల కంటే ఎక్కువ ఖర్చుతో కూడుకున్నవిగా మారనున్నాయని ఆయన అన్నారు. కాబట్టి పాలసీ విధానాల్లో మార్పులు చేసి సిమెంట్ వినియోగాన్ని పెంచే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

## స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ ఐపిఒ షురూ

**ముంబై, జనవరి 6:** స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ కంపెనీ ఐపీవో సోమవారం సాధారణ పెట్టుబడిదారుల కోసం తెరుచుకుంది. అయితే కేవలం కొన్ని గంటల్లోనే షేర్ల కొనుగోలుకు భారీగా దరఖాస్తులు రావటంతో తొలిరోజే పెట్టుబడిదారుల నుంచి భారీగా డిమాండ్ కనిపించింది. మొదటి రోజు మధ్యాహ్నం 12 గంటల వరకు బెట్టింగ్‌ల సంఖ్య కంటే 5 రెట్లు ఎక్కువ పొందింది. ఇదే క్రమంలో గ్రేమార్కెట్లో కంపెనీ షేర్ల పనితీరును పరిశీలిస్తే ఒక్కో షేరుపై రూ.140 ప్రీమియం ధర పలుకుతోంది. జనవరి 8 వరకు బెట్టింగ్ వేసే ఇన్వెస్టర్ల కోసం అందుబాటులో ఉండనుంది. తాజాగా కంపెనీ తన ఐపీవో కోసం షేర్ ప్రైస్ బ్యాండ్ ధరను ఒక్కో షేరుకు రూ.133 నుంచి రూ.140గా నిర్ణయించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం కంపెనీ తన ఐపీవో లాట్ పరిమాణాన్ని 107 షేర్లుగా నిర్ణయించింది. ఐపీవోలో పాల్గొనాలనుకుంటున్న ఇన్వెస్టర్లు ఒక లాట్ కొనుగోలు కోసం కనీసం రూ.14,980 పెట్టుబడిగా పెట్టాల్సి ఉంటుంది. కంపెనీ దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి తన మూలధన అవసరాల కోసం రూ.410.05 కోట్లను సమీకరించాలని నిర్ణయించింది. అయితే ఇందులో రూ.210 కోట్లను తాజా ఈక్విటీ ద్వారా రైజ్ చేయాలని నిర్ణయించగా.. మిగిలిన మొత్తాన్ని ఆఫర్ ఫర్ సేల్ రూపంలో షేర్లను విక్రయించటం ద్వారా రైజ్ చేయాలని చూస్తోంది.




## పర్సనల్ లోన్‌పై మారిన రూల్స్

**న్యూఢిల్లీ, జనవరి 6:** బ్యాంకింగ్ సేవలు డిజిటలైజేషన్ వేగంగా జరగటంతో ప్రజలకు ప్రస్తుతం లోన్స్ నుంచి పెట్టుబడుల వరకు అన్ని ఆర్థికపరమైన అంశాలు నిమిషాల్లో పూర్తి చేసుకుంటున్నారు. ఈ క్రమంలో చాలా మంది సులువుగా రుణ సౌకర్యాలను పొందుతున్న సంగతి తెలిసిందే. తాజాగా పర్సనల్ లోన్స్‌కి సంబంధించిన రూల్స్‌లో రిజర్వు బ్యాంక్ కీలక మార్పులను చేసింది. దీని వల్ల ఏకకాలంలో అనేక పర్సనల్ లోన్స్ పొందుతున్న వ్యక్తులకు ఇబ్బందులు పెరగవచ్చని తెలుస్తోంది. మార్చబడిన రూల్స్ ప్రకారం రుణం ఇచ్చే బ్యాంకులు లేదా ఆర్థిక సంస్థలు అటువంటి ఖాతాదారుల క్రెడిట్ బ్యూరో రికార్డులను 15 రోజుల్లోగా అప్‌డేట్ చేయాల్సి ఉంటుందని రిజర్వు బ్యాంక్ వెల్లడించింది. గతంలో ఫైనాన్షియల్ సంస్థలు వీటిని నెలకు ఒకసారి అప్ డేట్ చేసేవి. ప్రస్తుతం కొత్త నిబంధనలు రుణగ్రహీతల నష్టాన్ని బాగా అంచనా వేసేందుకు దోహదపడుతోందని ఆర్బీఐ వెల్లడించింది. పర్సనల్ లోన్స్ విషయంలో ఒకటి కంటే ఎక్కువ రుణాలను కలిగి ఉన్న వ్యక్తి సదరు ఈఎంఐలు వేరువేరు తేదీల్లో ఉంటాయి. ఈ క్రమంలో వాయిదా చెల్లించటంలో విఫలమైనప్పుడు దీనికి సంబంధించిన సమాచారాన్ని నెలకు ఒకసారి క్రెడిట్ రికార్డుల్లోకి ఎక్కించటం ద్వారా ఆర్థిక సంస్థలు సమాచారాన్ని పొందటానికి 40 రోజులు సమయం పడుతుంది. దీనివల్ల వ్యక్తులు ఈ సమయంలో మరో ఫైనాన్స్ సంస్థ నుంచి ఈ కాలంలో రుణం పొందే అవకాశం ఉన్నందున ఆర్థిక సంస్థలపై ప్రభావం ఉంటుందని రిజర్వు బ్యాంక్ భావిస్తోంది. అందుకే తరుచుగా పర్సనల్ లోన్స్ తీసుకునే వ్యక్తుల విషయంలో వివరాలను 15 రోజులకు ఒకసారి అప్‌డేట్ చేయటం వల్ల జాప్యాలు తగ్గి డిఫాల్టర్ల వివరాలను బ్యాంకులు లేదా ఫైనాన్స్ సంస్థలు వెంటనే పొందటానికి వీలు ఉంటుందని, తద్వారా సకాలంలో సరైన నిర్ణయాలు తీసుకోగలవని రిజర్వు బ్యాంక్ భావిస్తోంది. వాస్తవానికి రుణాలను అందించే ఆర్థిక సంస్థలకు ఇది పెద్ద ప్రయోజనంగా చెప్పుకోవచ్చు. ఎందుకంటే చాలా మంది రుణగ్రహీతలు పాత రుణాలను చెల్లించటం కోసం కొత్తగా మరో సంస్థ నుంచి రుణాన్ని పొందుతుంటారు. దీనిని ఎవర్ గ్రీనింగ్ అని పిలుస్తుంటారు. ఇలాంటి వ్యక్తులు రుణ చెల్లింపుల విషయంలో డిఫాల్ట్ అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.




## ఎంఎస్‌ఎంఇలకు తక్షణ రుణపరపతి

**న్యూఢిల్లీ, జనవరి 6:** ప్రభుత్వ బ్యాంక్ యాజమాన్యంలోని పంజాబ్ అండ్ సింధ్ తన డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా క్రెడిట్ సౌకర్యాలను పెంచాలని భావిస్తోంది. ఇందులో భాగంగా ఈ నెల నుంచి ఎంఎస్ఎం రంగానికి రూ.25 లక్షల వరకు తక్షణ రుణ వసతి ప్రారంభించాలని యోచిస్తోంది. బ్యాంక్ ఇప్పటికే డిజిటల్ హోమ్ లోన్, వెహికల్ లోన్ స్కీమ్‌లను ప్రవేశపెట్టింది. ఈ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న 15 నిమిషాల్లోనే సూత్రప్రాయ ఆమోదం ఇస్తోంది. దీన్ని ఎంఎస్ఎంఈ రంగానికి కూడా విస్తరించనుంది. రిటైల్ విజయవంతంగా తక్షణ రుణ సదుపాయాన్ని అందిస్తాం. దీని తర్వాత మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్ప్రైజెస్ (ఎంఎస్ఎంఈ)లకు రూ.25 లక్షల వరకు రుణ పరిమితితో అం




దించాలని కోరుకుంటున్నాం.ఈ ఆటోమేటెడ్ లోన్ విధానం ద్వారా ప్రాసెసింగ్, దశలో మాన్యువల్ జోక్యాన్ని తొలగిస్తుంది. వేగంగా, కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరుస్తుందని పంజాబ్ అండ్ సింధ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రవి మెహ్రా చెప్పారు. ఈ ప్రక్రియ అమలుకు అవసరమైన చర్యలు దాదాపు సిద్ధమయ్యాయి. ఈ నెలాఖరు నుంచి అందుబాటులోకి తీసుకొస్తామని రవి మెహ్రా అన్నారు. వచ్చే నెల నుంచి డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా కిసాన్ క్రెడిట్ కార్డు (కేసీసీ) అందించడం, రెన్యూవల్ ప్రక్రియను ప్రారంభించే ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ క్రెడిట్ కార్డు కింద ఒక రైతుకు పూచీకత్తు రూ.2 లక్షల వరకు ఆయన రుణాలివ్వనున్నట్లు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.